నమస్తే తెలంగాణ
హైదరాబాద్

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 16°

శుక్రవారం 5, జనవరి 2018 | ntnews.com nthyd.com | పేజీలు : 20

మహిళలకు మాత్రమే..

ఆబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌లో శుక్రవారం ప్రత్యేకంగా మహిళలకు మాత్రమే ప్రవేశం కల్పిస్తున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నరోత్తంరెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఎన్‌వీఎన్ చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ పోటీలు, పర్సనాలిటీ కాంటెస్ట్ నిర్వహిస్తామన్నారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీకి చెందిన స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హెచ్‌వోడీ డాక్టర్ అలేఖ్య పుంజాలకు సన్మానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా కరీంనగర్ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున పాల్గొంటారన్నారు.





మరిన్ని కాలనీలకు..
అర్బన్ భగీరథుడు

వైదేహీనగర్ (సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ)

1 మిలియన్ లీటర్ల సామర్థ్యం
రిజర్వాయర్ వ్యయం –1.44కోట్లు
నల్లా కనెక్షన్లు–7200.. జనాభా పరిధి–36,000
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (400ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ (450ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (100 నుంచి 400 ఎంఎం డయా) –18.19 కిలోమీటర్లు

లబ్ధి పొందే ప్రాంతాలు సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, వైదేహీనగర్, విజయపురి కాలనీ, ఎస్‌కేడీనగర్, మేడ్చల్, హెల్త్‌కాలనీ, హరిహరపురం, మారుతీనగర్, బ్యాంకు కాలనీ, నాగిరెడ్డికాలనీ, రాంరెడ్డికాలనీ, భవానీ ఎన్‌క్లేవ్, పాపిరెడ్డి కాలనీ.

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఏడు రిజర్వాయర్లు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

ఇంటింటికీ జలసిరులు కురిపించేందుకు 'అర్బన్ భగీరథుడు' మరోసారి వచ్చేస్తున్నాడు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, అల్వాల్, కాప్రా, ఉప్పల్, ఎల్బీనగర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు కలిపి పది మున్సిపల్ సర్కిళ్ల ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం రూ. 1900 కోట్ల హడ్కో నిధులతో తాగునీటి ప్రాజెక్టును చేపట్టింది. తొలి ఫలంగా గోపన్‌పల్లి, నల్లగండ్ల, కేపీహెచ్‌బీ ఫేజ్-4, హుడా మియాపూర్ ప్రాంతంలో తడారిన గొంతులకు జలధారలు అందించింది. రెండో విడతలో స్నేహపురి కాలనీ, కైలాసగిరి రిజర్వాయర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ తరుణంలోనే ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధిలో మరో ఏడు రిజర్వాయర్లను శుక్రవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. దీంతోపాటు మలక్‌పేట్‌లో నేషనల్ పార్కు, మూసారాంబాగ్‌లో ఇండోర్ స్టేడియాన్ని కూడా ప్రారంభిస్తారు.

-సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

1 నుంచి 15 వరకే..
రేషన్ సరుకుల పంపిణీ

సిటీబ్యూరో : నగర పరిధిలోని రేషన్ దుకాణాల్లో ప్రతినెలా 1 నుంచి 15వతేదీ వరకు మాత్రమే సరుకులు పంపిణీ చేయనున్నట్లు హైదరాబాద్ డీసీఎస్‌వో రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 16 నుంచి 20వ తేదీ వరకు డీలర్లు కచ్చితంగా డీడీలు చెల్లించాలని ఆదేశించామన్నారు.





భిక్షాటనపై నిషేధం
రెండు నెలల పాటు అమలు

సిటీబ్యూరో : నగర రోడ్లపై రెండు నెలల పాటు భిక్షాటనను నిషేధిస్తూ పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాస్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. యాచకుల వల్ల రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా వాహనదారుల దృష్టి మళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోప్రధాన రోడ్లపై యాచించడాన్ని ఈ నెల 7న ఉదయం 6 గంటల నుంచి మార్చి 8వ తేదీ వరకు నిషేధిస్తున్నామన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారు ఐసీపీ సెక్షన్ 188 కింద శిక్షార్హులని సీపీ స్పష్టం చేశారు.

426 కోట్లతో స్టీల్ బ్రిడ్జి
వీఎస్టీ నుంచి ఇందిరాపార్కు వరకు..

మెయిన్‌లో..

అదుపు తప్పి..బోల్తా కొట్టి
ఔటర్‌పై వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి 4

దళారుల మాటలు నమ్మి ఇబ్బందులు పడొద్దు



దోభీఘాట్ వాసులతో మాట్లాడుతున్న మేయర్ బొంతు రామ్మోహన్,డీఎంసీ సత్యనారాయణ తదితరులు

- ◆ దోభీఘాట్ బస్తీవాసుల కోసం 'డబుల్' ఇళ్లు కట్టించేందుకు సిద్ధం
- ◆ పంజాగుట్ట శ్మశానవాటికలో కాటికాపరులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం
- ◆ నగర మేయర్ బొంతు రామ్మోహన్

బంజారాహిల్స్, జనవరి 4(నమస్తే తెలంగాణ): దోభీఘాట్ బస్తీవాసులకు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దళారుల మాటలు నమ్మి ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడవద్దని నగర మేయర్ బొంతు రామ్మోహన్ సూచించారు. గురువారం పంజాగుట్ట శ్మశానవాటికలో అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయన దోభీఘాట్ బస్తీలో పర్యటించారు.స్మశానవాటిక గుండా ఉన్న రోడ్డును మూసేస్తే తమకు ఇబ్బందులు ఎదురవుతాయని, బంజారాహిల్స్ రోడ్ నెం 1 వైపు ఉన్న రోడ్డు ఇరుగ్గా ఉందని బస్తీవాసులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన మేయర్ బొంతు రామ్మోహన్ రోడ్ నెం 1వైపు ఉన్న 20 అడుగుల రోడ్డును విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్‌కు ఈ సమస్యను వివరించారు. పక్కనే ఉన్న ప్రైవేటు స్థలంలో 10 అడుగుల మేర స్థలాన్ని సేకరించాలని సూచించారు. దోభీఘాట్ బస్తీలోనుంచి వెంగళరావు పార్కువైపు పాదచారులు వెళ్లేందుకు రోడ్డును ఏర్పాటు చేయాలని ఈఈ చెన్నారెడ్డిని ఆదేశించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంజాగుట్ట శ్మశానవాటికను అడ్డుకోవద్దని బస్తీవాసులను కోరారు. స్మశానవాటిక మద్యలోంచి దారికి అనుమతి లేదని,ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. శ్మశానవాటికలో పట్టపగలే మద్యం సేవిస్తున్న వ్యక్తులను పోలీసులకు అప్పగించారు.

దళారుల మాటలు విని ఇబ్బందులు పడొద్దు..

ఎన్నో ఏళ్లుగా పేదరికంతో భాదపడుతూ ఇరుకు గదులు, గుడిసెల్లో జీవిస్తున్న వారికి అన్ని రకాలైన సౌకర్యాలతో డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దోభీఘాట్ బస్తీలో నివాసం ఉంటున్న పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, కొంతమంది దళారుల మాటలు విని పట్టాల కోసం పట్టు పట్టొద్దని సూచించారు. కొత్తగా పట్టాలు ఇచ్చేది లేదని, అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లను ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. కనీసం బాత్‌రూమ్‌లు కూడా లేని గుడిసెల్లో ఎన్నాళ్లు ఉంటారని, కుటుంబం మొత్తం సుఖంగా ఉండేలా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మిస్తామని నచ్చజెప్పారు.

కాటికాపరులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం..

పంజాగుట్ట శ్మశానవాటిక అభివృద్ధితో కాటికాపరుల ఉపాధికి ఎలాంటి ఇబ్బంది ఉండదని మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్‌తో కలిసి స్మశానవాటికలో పర్యటించిన సందర్భంగా కాటికాపరులతో మాట్లాడారు. అధునాతన సౌకర్యాలతో స్మశానవాటికను అభివృద్ధి చేస్తున్నందున కాటికాపరులు ఆందోళన చెందవద్దన్నారు. కాటికాపరులుగా పనిచేస్తున్న ఐదు కుటుంబాలకు నెలవారీ జీతం అందిస్తామని ,వారంతా ఇక్కడే పనిచేయవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదనపై ఆయా కుటుంబాలకు చెందిన పెద్దలు మాట్లాడుకుని నిర్ణయానికి రావాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 10(బి) డీఎంసీ సత్యనారాయణ, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాటికాపరులతో మాట్లాడుతున్న మేయర్ బొంతు రాంమోహన్,ఫీనిక్స్ సంస్థ చైర్మన్ సురేష్ చుక్కపల్లి

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర మెయింటెనెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా మధురానగర్, సారథీ స్టూడియోస్, శ్రీనివాస్‌కాలనీ వెస్ట్, వోరా టవర్స్, కృష్ణానగర్, రోడ్ నెం 2, రోడ్ నెం 5, రోడ్ నెం 9, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేర్ దవాఖాన ఏరియా,రోడ్ నెం 3 మజీదు ,మాజీ మంత్రి విజయరామారావు నివాసం, జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని గాయత్రీ హిల్స్, హైలమ్ కాలనీ, ఎంపీ ఎమ్మెల్యే కాలనీ,వెంకటగిరి వాటర్‌వర్క్స్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం, జూబ్లీహిల్స్ రోడ్ నెం 51, సైలెంట్ లేక్ వ్యాలీ, డీకే నగర్,హుడా ఎన్‌క్లేవ్, విఠల్‌రావ్ నగర్, బీఎన్ఆర్ హిల్స్, రోడ్ నెం 36, 41, రోడ్ నెం 32, రోడ్ నెం 22, 10,10(ఏ), చిరంజీవి నివాసం,రోడ్ నెం 25,రోడ్ నెం 15, పెద్దమ్మ గుడి, రోడ్ నెం 18, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్, నాదెండ్ల భాస్కర్‌రావు నివాసం తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు.



పేద కుటుంబాల్లోని యువతుల పెళ్లిళ్లకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం కింద షేక్‌పేట మండల పరిధిలో పలువురు లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. -(బంజారాహిల్స్,నమస్తే తెలంగాణ)

వీధి దీపాల స్టార్టర్లు దొంగిలించిన దుండగులు

బంజారాహిల్స్,జనవరి 4(నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీకి చెందిన విద్యుత్ దీపాల్లోని విడిభాగాలను గుర్తుతెలియని దుండగులు దొంగిలించిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇటీవల జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఎల్ఈడీ వీధిదీపాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పాత వీధి దీపాలను తొల గించి వాటి స్థానంలో ఎల్ఈడీలను అమర్చిన కాంట్రాక్టర్లు కృష్ణానగర్ బి-బ్లాక్‌లోని కమ్యూనిటీహాల్‌లో ఉంచారు. వీటిని జీహెచ్ఎంసీకి అప్పగించాల్సి ఉంది. కాగా రెండు రోజుల క్రితం గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి పాత వీధిదీపాలలోని స్టార్టర్లను విప్పుకుని సంచిలో వేసుకుని పరారయ్యారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న కాంట్రాక్టర్ మోయిజ్ అక్కడకు చేరుకోగా దుండగులు పారిపోయారు. ఈ వ్యవహారంపై ఆయన జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 500కు పైగా స్టార్టర్లు దొంగిలించారని వీటివిలువ సుమారు రూ.25వేల దాకా ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఇంటి దొంగలే పాత్ర పోషించి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో స్ట్రీట్‌లైట్ నుంచి స్టార్టర్‌ను విడదీ యడంతో పాటు దాన్ని వేరొకరికి అమ్మడం తదితర పనులను బయటివారు చేయలేరని పోలీసులు బావిస్తున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ఆకట్టుకున్న బుర్రకథ ప్రదర్శన



భారతీయ విద్యాభవన్ స్కూల్ బుర్రకథ ప్రదర్శిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్,జనవరి 4(నమస్తే తెలంగాణ): భారతీయ విద్యాభవన్ ,ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఔట్‌రీచ్ కల్చరల్ ప్రోగ్రాంలో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీవీవీపీ స్కూల్‌లో గురువారం 'బుర్రకథ, 'గంగిరెద్దుల విన్యాసాలు' విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన కళారూపాలను, మరుగున పడుతున్న జానపద కళారూపాలను నేటి తరానికి పరిచయం చేసేందుకు ఏర్పాటు చేస్తున్న ఇన్ఫోసిస్ ఔట్‌రీచ్ కల్చరల్ ఫౌండేషన్‌తో కలిసి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భారతీయ విద్యాభవన్ ప్రిన్స్‌పల్ సి.రమాదేవి తెలిపారు. ఎస్కే. బాబూజీ బుర్రకథ కళా బృందం ఆధ్వర్యంలో మహాభారతంలోని పద్మవ్యూహం ఘట్టాన్ని వీనుల విందుగా ప్రదర్శించారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో సందడి చేసే గంగిరెద్దుల విన్యాసాలను 'తెలంగాణ గంగిరెద్దు సంఘం' కళాకారులు ప్రదర్శించారు.



ఖైరతాబాద్‌లోని వార్డు ఆఫీసు నుంచి ఆర్అండ్‌బీ కార్యాలయం వరకు రూ.18.5లక్షల విలువైన బీటీ రోడ్డు పనులను కార్పొరేటర్ పి. విజయా రెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రసుతం ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి కావటంతో రోడ్డు పనులను మొదలు పెట్టారు. దీంతో అనేక సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఈ చరణ్, టీఆర్ఎస్ నేతలు సత్యనారాయణ, శ్రీనివాస్ యాదవ్, మహేశ్ పాల్గొన్నారు. -(ఖైరతాబాద్)

గురుకుల విద్యాసంస్థలను ఉపయోగించుకోవాలి



మాదిగ సేవా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

బంజారాహిల్స్,(నమస్తే తెలంగాణ): పేదరికంతో బాధ పడుతూ ఉన్నత విద్యకు నోచుకోని వారికి చేయూతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గురుకుల విద్యాసంస్థలను ప్రతి దళితుడూ వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గురుకులాల విద్యాసంస్థల సెక్రటరీ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ సూచించారు. జూబ్లీహిల్స్ డివిజన్ మాదిగ సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. దళితులు గురుకులాలను ఉపయోగించి ప్రయోజనం పొందాలని, పేదలు నివాసం ఉంటున్న ఫిలింనగర్ బస్తీలకు చెందిన విద్యార్థులకు అత్యధిక సంఖ్యలో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కాటూరి రమేష్,ప్రధాన కార్యదర్శి దయ్యాల దాసు, ఉపాధ్యక్షుడు భవానీ రమేష్, బెంజిమెన్, గద్దల ప్రభాకర్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

దుర్గం చెరువు, మల్కం చెరువును సందర్శించిన నగర మేయర్ బొంతు రామ్మోహన్



రాయదుర్గంలోని మల్కంచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న మేయర్

శేరిలింగంపల్లి/కొండాపూర్ : గ్రేటర్‌లో చెరువుల పరిరక్షణతో పాటు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. గురువారం నగరంలోని మాదాపూర్ దుర్గం చెరువు, రాయదుర్గం మల్కం చెరువులను సందర్శించి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ల ఆదేశాల అనుసారం గ్రేటర్‌లోని చెరువులను పరిరక్షించడంతో పాటు సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సామాజిక భాధ్యత (సీఎస్‌ఆర్)ల కింద ప్రత్యేంగా చెరువులను సుందరీకరిస్తున్నట్లు తెలిపారు. దుర్గం చెరువు రహేజా ఐటీ పార్కు, మల్కం చెరువును అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సంస్థలు సీఎస్‌ఆర్ కింద నిధులు వెచ్చించి సుందరీకరణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హరిచందన, స్థానిక కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, హమీద్ పటేల్, శేరిలింగంపల్లి సర్కిల్ -20 ఉపకమిషనర్ మమత, ఇరిగేషన్ ఎస్‌ఈ శేఖర్‌రెడ్డి, డీఈ దయానంద్, జీహెచ్‌ఎంసీ ఈఈ సుదర్శన్, ఇరిగేషన్ ఏఈ నాగరాజు పాల్గొన్నారు.

ఫీనిక్స్ ఫౌండేషన్ సంస్థ కృషికి అన్ని విధాలుగా సహకరిస్తాం

బంజారాహిల్స్,(నమస్తే తెలంగాణ): పంజాగుట్ట శ్మశానవాటికను మోడల్ శ్మశానవాటికగా మార్చేందుకు ఫీనిక్స్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషికి అన్ని రకాలైన సహాయ సహకారాలు అందిస్తామని నగర మేయర్ బొంతు రాంమోహన్ అన్నారు. శ్మశానవాటికలో అభివృద్ధి పనుల ప్రక్రియలో ఎదురైన అడ్డంకులను పరిష్కరించేందుకు గురువారం మేయర్ బొంతు రాంమోహన్,ఫీనిక్స్ సంస్థ ఫౌండర్ చైర్మన్ చుక్కపల్లి సురేష్‌తో కలిసి పర్యటించారు. శ్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ నిర్మించాల్సి ఉంటుందని, బయటినుంచి రాకపోకలకు వీలు లేకుండా గేట్లు ఏర్పాటు చేయాలని సురేష్ కోరారు. దీనికి స్పందించిన మేయర్ దోభీఘాట్ వాసులతో మాట్లాడి గేటు పెట్టేలా ఒప్పించారు. విద్యుత్ దహనవాటిక యంత్రాలను పరిశీలించేందుకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని సురేష్ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్మశానవాటిక మద్యలో పల చోట్ల మద్యం తాగుతున్న యువకులను మేయర్ బొంతు రాంమోహన్ పోలీసులకు పట్టించారు. ఇకనుంచి ఎవరైన శ్మశానవాటికలో వస్తే కఠినచర్యలు తీసుకంటామని హెచ్చరించారు. వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి,ఈఈ చెన్నారెడ్డి పాల్గొన్నారు



గురువారం జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలో అమీర్‌పేట్ టు అమెరికా చిత్రం ఆడియోను విడుదలచేస్తున్న మేయర్ బొంతు రామ్మోహన్. డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన యువకులు రూపొందించిన ఈ చిత్రం వివిధ వర్గాలను విశేషంగా ఆకర్షిస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తంచేశారు.



గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా ఆయన్ని అభినందిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎంపీ బాల్కసుమన్



నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో: తాజ్ కృష్ణాలో ఖ్వాయిష్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ సృష్టి వ్యాకరణం ఈ ప్రదర్శనను గురువారం ఉదయం ప్రారంభించింది. నగరానికి చెందిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్ నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో డిజైనర్ వేర్, బ్రైడల్‌వేర్, జువెలరీ, ఇంటీరియర్ డెకరేటివ్ ఆర్టికల్స్, కిడ్స్‌వేర్, ఆభరణాలు, ఫుట్‌వేర్, హ్యాండ్ పెయింటెడ్ ఆర్టిఫ్యాక్ట్స్, కలంకారీ చేనేత చీరలు, స్ర్కాప్స్, ఆభరణాలు, సెమీ ప్రెషియస్ జువెలరీని ప్రసిద్ధిగాంచిన సంస్థలు విక్రయిస్తున్నాయి. ఈ ప్రదర్శన ఈ నెల 6వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

సంక్రాంతి స్పెషల్ సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగ వచ్చేస్తోంది. చీరలు కొం దామనుకునే మగువల మసనుదోసే అందమైన వస్త్రాలు, ఆకట్టుకునే బొమ్మలు సిల్క్ అండ్ కాటన్ ఎక్స్ పోలో కొలువుదీరాయి. హిమాయత్‌నగర్‌లోని టీటీడీ కళ్యాణమండలంలో ఏర్పాటైన సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో నగరవాసులను ఆకట్టుకుంటోంది. ఈనెల 2వ తేదీన ప్రారంభమైన ఈ ఎక్స్‌పో 13వ తేదీ వరకు ఉదయం 10 : 30గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ, చందేరి, కలంకారి, వెంకటగిరి, రాజస్తాన్, హ్యాండ్ బ్లాక్‌ప్రింట్ చీరలు, లెనిన్, కుప్పాడం ఖాదీ షర్ట్స్, ఇక్కత్, భాగల్‌పూర్‌సిల్క్, పోచంపల్లి, బెంగాలి కాటన్, కాశ్మీరీ సిల్క్, లక్నో చికా న్, బనారస్, కాంతావర్క్ చీరలు, డిజైనర్ సూట్లు, బ్లౌజెస్, టాప్స్, జైపూర్ బెడ్‌షీట్లు, జైపూర్ లాక్ బ్యాంగిల్స్, జైపూర్ స్టోన్ జ్యువెల్లరీ, కొండపల్లి బొమ్మలను ఈ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంచామన్నారు.

తడి ,పొడి చెత్త పై నినాదాల పోటీకి నేడు ఆఖరు గడువు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: గ్రేటర్ పరిధిలో తడి, పొడి చెత్తను విడదీసేందుకు చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న నినాదాల పోటీలకు నినాదాలు పంపేందుకు శుక్రవారం సాయంత్రంతో గడువు ముగుస్తోంది. విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, పాత్రికేయులు, మార్కెట్ కమిటీలు, షాప్‌కీపర్లు, నగర ప్రజాప్రతినిధులు నినాదాలు పంపవచ్చు. sbm.ghmc<\@>gmail.com మెయిల్ ఐడీకికానీ, జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలోని సీపీఆర్‌ఓ కార్యాలయంలోకానీ తమ నినాదాలను సీల్డ్‌కవర్‌లో అందించవచ్చు.

గాంధీలో కోటి రూపాయల వ్యయంతో బెడ్ లిఫ్ట్

గాంధీ దవాఖాన: అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్న గాంధీ దవాఖానకు మరో మహర్ధశను చేరుకునే అవకాశం లభించింది. మౌళిక వసతుల ఏర్పాటు, మెరుగైన వైద్యం అందించాలనే పాలనాయంత్రాంగం యొక్క ఫలితాలు సాధ్యమవుతున్నాయి. అందుకు గాను అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను నేరుగా ఐసీయూకు తరలించే బెడ్ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసేందుకు పాలనాయంత్రాంగం ప్రణాళికలు రూ పొందిస్తుంది. అందుకు అవసరమయ్యే కోటి రూపాయల ఖర్చును సైతం ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. అయితే ఈ బెడ్ లిఫ్ట్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలనే యోచనలో ఆస్పత్రి పాలనాయంత్రాంగం కృషి చేస్తుంది. అందుకు సంబంధించిన వివరాలను టీఎస్‌ఎమ్మెస్‌ఐడీసీ అధికారులకు అందిస్తున్నారు. అయితే గతంలో ఏర్పాటు చేసి ప్రారంభించిన 65 పడకల ఐసీయూ కేంద్రానికి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న రోగులను తరలించాలంటే కేవలం వార్డు బాయ్‌ల ద్వారా ర్యాంపు చుట్టు తిప్పుతూ ఐసీయూకు చేరుకునే వారు ఒక్కొక్క సారి ఆలస్యం జరిగి మరింత ప్రమాదకరంగా పరిస్థితి తయారైయ్యేది. ఇక నుండి ఆ పరిస్థితి లేకుండా నేరుగా ఐసీయూ వార్డుకే రోగి వెళ్లేలా ఈ బెడ్‌లిఫ్ట్ ఉపయోగపడుతుందని దవాఖాన సూపరింటెండెంట్ తెలిపారు. గతంలో మూడవ అంతస్తులో ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్ర చికిత్సలకు అణువుగా ఉంటుందని గుర్తించిన పాలనాయంత్రాంగం ప్రస్తుతం అక్కడ వద్దనే నిర్ణయానికి వచ్చారు. అందుకు కావాల్సిన ఏడవ అంతస్తులోని డయాలసిస్ వార్డులను ఎంపిక చేసింది. ఇక్కడ నిర్వహించిన డయాలసిస్‌లు కొత్తగా ఏర్పాటు చేసిన బ్లాక్‌లలో ఏర్పాటు కావడంతో ఇక్కడి విభాగాలు ఖాళీ అయ్యాయి. ఇక ఇక్కడ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు వార్డులు అణువని గుర్తించాయి. అయితే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్ర చికిత్సలకు అవసరమైన ఆపరేషన్ థియేటర్లు, వార్డులు గత కొద్దిరోజులుగా ఖాళీగా ఉండటంతో అక్కడ దుమ్ము దూళీ చేరి ఉన్నాయి. ఇక వెంటనే వార్డులను, ఆపరేషన్ థియేటర్లను సిబ్బందితో శుభ్రం చేయించి బ్యాక్టీరియా అంతరించిపోయేందుకు ఫిమీగేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ ఫిమిగేషన్ ప్ర క్రియ ముగిసిన నంతరం మరో సారి వార్డుల, ఆపరేషన్ థియేటర్ల సాంపుల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించనున్నారు. అందులో ఎలాంటి బ్యాక్టీరియా లేదని రిపోర్టు వస్తే ఇక శస్త్ర చికిత్సలను ప్రారంభించేందుకు పాలనాయంత్రాంగం సిద్ధమవుతున్నట్లు సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు.

ఆన్‌లైన్ విధానంపై ఇంజినీర్లకు శిక్షణ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: పనుల ప్రతిపాదన నుంచి బిల్లుల చెల్లింపు వరకుగల వివిధ ప్రక్రియలను ఆన్‌లైన్‌లో నిర్వహించే సరికొత్త విధానంపై గురువారం జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఇంజినీర్లకు శిక్షణనిచ్చారు. టాస్క్ ఎలక్ట్రానిక్ అసెస్‌మెంట్ అండ్ మానిటరింగ్(టీమ్)పేరుతో చేపట్టిన ఈ సరికొత్త విధానంలో భాగంగా ఇంజినీరింగు పనులపై సరికొత్త సాఫ్ట్‌వేర్, మొబైల్ అప్లికేషన్‌లను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ రూపొందించింది. వీటి ఉపయోగంపై శిక్షణనిచ్చారు. కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అదనపు కమిషనర్ భారతి హోలీకేరీ, చీఫ్ ఇంజినీర్లు జియావుద్దీన్, సురేష్‌కుమార్, శ్రీధర్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.



తెలుగుయూనివర్సిటీ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న సృజన జాతీయ నృత్యోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం ప్రదర్శించిన నృత్యాంశాలు ఆహూతులను అలరించాయి. కళాకారులను సృజన సాంస్కృతిక సంస్థ చైర్ పర్సన్ అంజన చౌదరి ఘనంగా సత్కరించారు

రక్తమోడిన 'ఔటర్'

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ఏడుగురికి తీవ్రగాయాలు

ఘట్‌కేసర్, కీసరలలో ఘటన

ఘట్‌కేసర్‌లో అదుపుతప్పి కారు బోల్తా

డ్రైవర్ మృతి.. మరో నలుగురికి తీవ్ర గాయాలు

అంతా నల్గొండవాసులు.. ఘట్‌కేసర్ వద్ద ఘటన





ధ్వంసం అయిన కారు (ఇన్‌సెట్‌లో) డ్రైవర్ జమాలుద్దీన్ మృతదేహం

ఘట్‌కేసర్ : ఘట్‌కేసర్ పరిధిలోని ఔటర్‌రింగ్‌రోడ్డుపై వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండలోని టీఎంఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య భార్య లక్ష్మమ్మ, కూతురు యశస్విని, మనుమరాలు సాన్వి, మనుమడు వేణుగోపాలచారిలతో కలిసి గురువారం కారులో నల్గొండ నుంచి ఉప్పల్‌కు బయ లుదేరారు. కారును డ్రైవర్ జమాలుద్దీన్ (40) నడిపిస్తున్నాడు. మధ్యలో హయత్‌నగర్‌లో భిక్షమయ్య కారు దిగాడు. అక్కడి నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు మీదుగా ఉప్పల్ వెళ్లడానికి ఘట్‌కేసర్ మండలం లింగాపూర్ గ్రామ పరిధిలోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న రెయిలింగ్‌కు ఢీకొని... రోడ్డు కిందికి పడిపోయింది. డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. మిగగతా లక్ష్మమ్మ, యశస్విని, చిన్నారులు వేణుగోపాలచారి, సాన్వి లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన వారిని నగరంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. మృతుడు జమాలుద్దిన్ పాఠశాలలో ఎలక్ట్రిషీయన్‌గా పనిచేస్తున్నాడు. వీరంతా నల్గొండకు చెందినవారుగా పోలీసులు తెలిపారు. కారును అతివేగంగా నడపటంతోనే అదుపుతప్పి రోడ్డు రెయిలింగ్‌ను ఢీకొట్టిడంతో ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాద్గార్‌పల్లి వద్ద కంటైనర్....

ఇద్దరు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



బోల్తా పడిన లారీ.. (ఇన్‌సెట్‌లో) పండిత్ మృతదేహం

కీసర : ఔటర్ రింగ్‌రోడ్డుపై భారీ కంటైనర్ అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన రాజేశ్‌మిశ్రా (45), పండిత్ (35), లారీ డ్రైవర్ చంద్రకార్ పటేల్, అఖిలేష్, ఢిల్లీశ్వర్ సరోజ్‌లు భారీ కంటైనర్ (నెం.MH06 8Q 4707)లో సిమెంట్ దిమ్మెలను తీసుకొని నాగాపూర్ నుంచి చెన్నైకు బయలుదేరారు. గురువారం మధ్యాహ్నం కీసర మండలం యాద్గార్‌పల్లి ఔటర్‌రింగ్‌రోడ్డు నుంచి ఘట్‌కేసర్ మీదుగా వెళ్తున్నారు. ఒక్కసారిగా ముందు టైర్ పంక్షర్‌కావడంతో లారీ అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ఘటనలో లారీలో ఉన్న రాజేశ్‌మిశ్రా, పండిత్‌లపై సిమెంట్ దిమ్మెలు పడిపోవడంతో రాజేశ్‌మిశ్రా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐ సురేందర్‌గౌడ్, ఎస్సై రవికుమార్‌లు గాయాలకు గురైన పండిత్, లారీ డ్రైవర్ చంద్రకార్ పటేల్, అఖిలేష్, ఢిల్లీశ్వర్ సరోజ్‌లను 108లో గాంధీ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో పండిత్ మృతిచెందాడు. మిగతా ముగ్గురిని దవాఖానలో చేర్పించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో 9 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సీపీ సందీప్ శాండిల్య గురువారం మరో 9 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేసి వారికి పోస్టింగ్‌లు ఇచ్చారు. బుధవారం ఏడు మందిని బదిలీ చేయగా.. గురువారం మరో 9 మందికి స్థాన చలనం చేసి పోస్టింగ్‌లను ఇచ్చారు. బదిలీ అయిన వారిలో కొన్ని పీఎస్‌లలో దీర్ఘకాలికంగా ఉన్న వారిని సీపీ బదిలీ చేశారు. అదే విధంగా బుధవారం బదిలీ చేసిన ఇద్దరు అధికారుల ఉత్తర్వులను రద్దు చేసి వారికి కొత్త పోస్టింగ్‌లను కల్పించారు. బదిలీ అయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి...

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
వి.ఉమేందర్	ఎస్‌హెచ్‌ఓ రాజేంద్రనగర్	పి.డి. సెల్
జి.సురేష్	పీసీఆర్, సైబరాబాద్	ఎస్‌హెచ్‌ఓ రాజేంద్రనగర్
పి.భిక్షపతిరావు	ఎస్‌హెచ్‌ఓ, బాలానగర్	సైబర్ క్రమ్స్
బి.కిషన్‌కుమార్	పీసీఆర్, సైబరాబాద్	ఎస్‌హెచ్‌ఓ బాలానగర్
ఎమ్.సోమనాథం	పీసీఆర్, సైబరాబాద్	సైబర్ క్రైం పీఎస్
ఎన్.వెంకటేశ్వర్లు	డీఐ రాయదుర్గం, గచ్చిబౌలి	సైబర్ క్రైం పీఎస్
వజ్జ రవికుమార్	కార్ హెడ్ క్వార్టర్స్	గచ్చిబౌలి ట్రాఫిక్-11
ఎన్.భూపతి	పీసీఆర్, సైబరాబాద్	సైబర్ క్రైం పీఎస్
జె.వేణుగోపాల్	బాలానగర్ ట్రాఫిక్-11	తిరిగి అదే స్థానం

43 మంది రవాణాశాఖ కానిస్టేబుళ్లకు పోస్టింగ్స్

ఉత్వర్వులు జారీచేసిన జేటీసీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : నూతనంగా ఎంపికైన రవాణాశాఖ కానిస్టేబుళ్లను కార్యాలయాలకు కేటాయించారు. ఈ మేరకు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ జె. పాండురంగనాయక్ గురువారం ఉత్తర్వు లు జారీ చేశారు. హైదరాబాద్‌కు కేటాయించిన 43 మంది కానిస్టేబుళ్లను హైదరాబాద్ జేటీసీ పరిధిలో ఉన్న సెంట్ర ల్‌జోన్, ఈస్ట్, వెస్ట్, నార్త్, నాగోల్ డ్రైవింగ్ ట్రాక్‌లకు కేటాయించారు. ఇందులో అత్య ధిక మందిని సెంట్రల్‌జోన్‌కు కేటాయించ గా.. మిగతా వారిని ఇతర జోన్లకు కేటాయించారు.

జేబు దొంగలు అరెస్టు

రూ.1.75లక్షలు స్వాధీనం.. వివరాలు వెల్లడించిన డీసీపీ సుమతి

మారేడ్‌పల్లి : జేబు దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడితో పాటు మరో నిందితుడిని మహంకాళి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.75లక్షలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ బి. సుమతి వివరాలను వెల్లడించారు. గ్యాస్ మండి సాంబమూర్తినగర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ ఖదీర్ (30), మోండా మార్కెట్ ఆదయ్యనగర్‌కు చెందిన మహ్మద్ సాదిక్ (29)లు స్నేహితులు. బస్టాండ్‌లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల్లా నటిస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారు. అబ్దుల్ ఖదీర్ పాత నేరస్తుడు. ఇటీవల బేగంపేట మెట్రో రైల్వే స్టేషన్ వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా.. 2017 డిసెంబర్ 28న మహంకాళి పోలీసు స్టేషన్ పరిధిలోని 40వ నెంబర్ బస్టాండ్ వద్ద అబ్దుల్ ఖదీర్, సాదిక్‌లు బస్సు ఎక్కి పుట్‌బోర్డుపై ఉన్న కృష్ణారావు అనే ప్రయాణికుడి వద్ద ఉన్న రూ.2లక్షలను కాజేశారు. బస్సు దిగిన తరువాత కృష్ణారావు చూసుకోగా డబ్బులు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా నిందితుడు ఖదీర్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అలాగే మరో నిందితుడిని కూడా అరెస్టు చేశారు. సమావేశంలో మహంకాళి ఏసీపీ ఎ.వినోద్‌కుమార్, డీఐ ఎన్. రవి, ఎస్ఐ సందీప్‌రెడ్డి ఉన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న నార్త్ జోన్ డీసీపీ సుమతి

రద్దీ ప్రాంతాల్లో దొంగతనాలు

10 మంది ముఠా సభ్యుల్లో ఒకరు అరెస్టు

నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం

గతంలో ఇద్దరు అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు

వివరాలు వెల్లడించిన డీసీపీ శశిధర్‌రాజు

సుల్తాన్‌బజార్ : రద్దీగా ఉన్న ఆర్టీసీ బస్సులు, రైల్వే స్టేషన్లలో దొంగతనాలకు పాల్పడుతున్న 10 మంది ముఠా లో ఒకరిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. అత ని నుంచి నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన ఇద్దరు సభ్యులను పోలీసులు గతంలోనే అరెస్టు చేశారు. గురువారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు మండలం డీసీపీ శిధర్ రాజు అదనపు డీసీపీ గోవింద్‌రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. కర్నూలు జిల్లా ఆత్మకూర్ మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన బత్తుల భాస్కర్(25), గుంజ గిడ్డన్న (29), ఆగిరమ్మ (22), రాణియమ్మ (60), అదే మండలానికి చెందిన రమణమ్మ (22), దుంగల కోటయ్య (39), లక్ష్మి (30), నాగలక్ష్మి , గోగుల మల్లి (35), దండగల కోటయ్యలు ముఠాగా ఏర్పడి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర రద్దీ ప్రాంతాల్లో గుంపులుగా విడిపోయి అదునుచూసి నగదు, బంగారు ఆభరణాలు దోచుకుని తమ సొంత గ్రామాలకు వెళ్లిపోతున్నారు. వీరిలో గుంజ గిడ్డన్న, దండగల కోటయ్యలను గతంలో పోలీసులు అరెస్ట్ చేసి రమాండ్‌కు తరలించారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు కాచిగూడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో సంచరిస్తున్న బత్తుల భాస్కర్‌ను గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ. 25 వేల నగ దు, సుమారు మూడున్నర లక్షల విలువ చేసే 11.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన సభ్యులను కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రావు, డీఐ వంశీకృష్ణారావు, డీఎస్ఐ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ శశిధర్‌రాజు

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు


కాచిగూడ : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని.. నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలుచేసి మోసం చేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం .. గోల్నాక ప్రాంతంలో నివాసం ఉండే శివ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిసంటూ ప్రచారం చేసుకున్నాడు. దీన్ని నమ్మిన కొందమంది అతనికి భారీగా డబ్బులు ఇచ్చారు. గడ్డం హరీష్ వద్ద రూ.25 వేలు, రాకేష్ వద్ద రూ.60 వేలు, సందీప్ వద్ద రూ.1.20లక్షలు , అక్షయ్ వద్ద రూ.40 వేలు, అఖిలేష్ వద్ద రూ.60 వేలను ఉద్యోగాలు ఇప్పిస్తానని శివ తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించడంలేదు. శివ ఇంటికి వెళ్లగా అక్కడ ఉండడంలేదని తెలిసింది. దీంతో మోసపోయానని గ్రహించి బాధితుడు హరీష్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ కూలెంట్ వాటర్ తయారు కేంద్రంపై

పోలీసుల దాడి

నిర్వాహకుడు అరెస్టు .. నకిలీ కూలెంట్ వాటర్ డబ్బాలు స్వాధీనం

మేడిపల్లి: వాహనాలకు ఉపయోగించే నకిలీ కూలెంట్ వాటర్‌ను తయారు చేస్తున్న కేంద్రంపై మల్కాజిగిరి జోన్ డీసీపీ స్పెషల్ టీమ్ దాడి చేశారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని, నకిలీ కూలెంట్ వాటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ముసారాంబాగ్‌కు చెందిన నాలబంద్ వినోద్‌కుమార్ చెంగిచర్లలో వీకే సొల్యూషన్ పేరుతో కూలెంట్ వాటర్ తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. వాహనాల్లోని రేడియేటర్లలో ఉపయోగించే నకిలీ కూలెంట్ వాటర్‌ను తయారు చేసి విక్రయిస్తున్నాడు సమాచారం అందుకున్న మల్కాజిగిరి జోన్ డీసీపీ స్పెషల్ టీమ్ గురువారం ఆ కేంద్రంపై దాడి చేశారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని, విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నకిలీ కూ లెంట్ వాటర్ లీటర్ డబ్బాలు 52, అర లీటర్‌వి 36లను స్వాధీనం చేసు కున్నారు. నిందితుడితోపాటు, స్వాధీనం చేసుకు న్నవాటిని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దరాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.



నకిలీ కూలెంట్ వాటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య = {Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య = {Ø, {1}, {2}, {1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్నిసమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**
   ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు
   బి. కొన్ని వాస్తవ సంఖ్యలు
   సి. ఇండియాలోని అందమైన యువకులు
   డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**
   ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ
2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**
   ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}
   బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}
   సి. R= {x/x εN, x+2=2}
   డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {2}

సి. R= $\{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. **K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?**
   సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4
2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =
   ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. **V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?**

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. **B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =**
   ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. **C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =**
   ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. **F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =**
   ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. **తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- అంటే A, B ల మధ్య అన్యోన్య సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}
   B⊂A అవుతుంది.
2. B = {2, 4, 6}, B = {2, 4, 6}
   B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
   A⊂A (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}
   B⊃A, B≠A
   B, Aకు క్రమోప సమితి.
   A, Bకు ఉన్నత సమితి. A⊃B
2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}
   B⊂A, B=A
   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య = 2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

NEET MODEL PAPER



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

I	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O_2 & CO_2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns


Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac


52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★చౌటుప్పల్ హైవే NH9కి 1/2 కి.మీ. దూరంలో ఎర్రచందనం వెంచర్‌లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ విత్ లీగల్ అగ్రిమెంట్. Ph: 8801576948 NT-195320

★కొల్లూరు భాస్కర వారి న్యూవిల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ ఔటర్ రింగ్ రోడ్‌కి 1.5 Km 100' రోడ్ ఫేసింగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ LP No. 34 డెవలప్‌మెంట్స్, 15 Mnts డ్రైవ్ ఫ్రమ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9849588299. NT-194281

★యాదాద్రి: మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎర్రచందనం చెట్లు ఉన్న 55 ఎకరాల DTCP అప్రూవ్డ్ లే అవుట్‌లో మీ ప్లాట్ బుక్ చేసుకొని వారికి ఆర్థిక భరోసా ఇవ్వండి సంప్ర: 9849851044 NT-195106

★బీబీ నగర్ @2.7లక్షలతో 20లక్షల ఆదాయం వచ్చే శ్రీగంధం & మలబార్ చెట్లతో Farm Plots కలవు. Ph: 9133332053 NT-1782

★Suchitra Circle, GHMC Approval Layout Corner Plots Avl, Bank Loan Avl, Near RTO Office & Dandamudi Enclave. Ph: 9490330068 NT-935

★కంపెనీ డైరెక్ట్ సేల్ బీబీనగర్ టౌన్‌కి HMDA అప్రూవల్‌తో 100 సిటీ బస్‌రోడ్ ఫేసింగ్ RRR ప్రక్కన AIMS, NIMS, CCMB, METRO రైల్వే స్టేషన్‌కి దగ్గర్లో Open ప్లాట్లు కలవు. EMI సౌ॥. Ph: 8985546549 NT-195325

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥. 4,80,000/- కే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. లోన్స్ 8340806578 NT-195438

★షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt.Ltd. ఫోన్: 8185936389 NT-7071

★రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమాయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్టాండ్)కు 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు). స్పాట్ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, డైరెక్ట్ కంపెనీ ఆఫర్, Maathrubhoomi Housing Pvt Ltd. Ph: 8374445619 NT-7072

★SSR డెవలపర్స్ వారి యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ అన్ని డె॥ తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. స్పా॥రి॥. Ph: 9948033142, 8885731233. NT-194280

★శంషాబాద్‌కు దగ్గర 200 చ॥ గ॥ ప్లాటు 3,00,000 మాత్రమే "EMI, 30 X 7000" RTC BUS రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S.ఎస్టేట్. Ph: 9949695027 NT-7064

★Gated Commercial/ Residential DTCP Approved plots for sale @ Pharmacity Kadthal, RR District, For just Rs 4 Lack onwords. Ph: 8885577639/9032005658 NT-197076

★అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్‌కు అతి సమీపంలో 150, 200 గజాల HMDA అప్రూవ్డ్ Plots కలవు. Ph: 9885 877 877 NT-195088

★J.B. Serene City HMDA Ibrahimpatnam Gurunanak College 540 Acres L.P.No. 0045/17 on Sagar Highway facing 70% Bank Loan. Ph: 9949049185 NT-197007

★హయత్‌నగర్, రామోజీ ఫిల్మ్‌సిటీ. ORRకి దగ్గర కేవలం రూ॥. 4500/- లకే చ॥ గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Dev.తో ఇండ్ల మధ్య ప్లాట్లు. Ph: 9010238222/ 9849364477 NT-197014

★ఆదిబట్ల, శ్రీశైలం హైవే, హైవే ఫేసింగ్ లేఅవుట్ ఆమనగల్ నందు HMDA DTCP Approved Plots LP.No.315 Pharma City RRR దగ్గరలో EMI సౌ॥. Ph: 9440515793. NT-197013

రియల్ ఎస్టేట్

★JVS ప్యారడైజ్ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కడ్తాల్ వద్ద, పోలీస్ స్టేషన్ దగ్గర, H/W ఫేసింగ్, అన్ని డెవలప్‌మెంట్స్‌తో అమ్మబడును. Ph: 7032314786. NT-180178

FARM LAND FOR SALE

★చిన్న పెట్టుబడితో ఫార్మ్‌ల్యాండ్ కొనండి. మలబార్ నీమ్‌చెట్లు + భూమి రేటు పెరుగుదల ద్వారా అధిక ఆదాయం పొందండి. ECIL -కీసర, యాదాద్రి రూట్, RRR చేరువలో గ॥ 1499/- మాత్రమే. Ph: 9533599599 NT-4659

FARM PLOTS FOR SALE

★WGL హైవే, బీబీనగర్ Rly స్టేషన్‌కు 1km & NIMSకు 2km, గ॥ 3499/-, క్లబ్ హౌజ్, స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్ట్స్, ఫ్రూట్ & టేక్ ప్లాంటేషన్ గ॥ కమ్యూ॥ వెంచర్. Ph: 8121222210. NT-194109

FLAT FOR SALE

★HI-Tech city, GHMC Approved, Ready to occupy 3BHK flats for sale in Kakatiya Hills, near Jubilee hills. Contact: 9848612224, 9966688227 NT-1806

★Pragati nagar HMDA approved 1BHK, 2BHK Flats for sale in Prasanti Golden hills close to JNTU Kukatpally Ph: 9494918881/ 9966688227 NT-1812

HOUSE FOR SALE/LEASE

★Deluxe Ind House/Lease. Badangpet clear title, car parking, N.face: 148 sq.yds, Green & peace area: Krishna water, R. Occupy, Low Price, Loan, G+1 permssion. Ph: 9241730949. NT-195110

HOUSE FOR SALE



దేశంలోనే ప్రముఖ హెల్త్ కంపెనీగా పేరొందిన క్రెడిహెల్త్ అవసరమైన వైద్య సహకారాన్ని అందిస్తుంది. 360కిపైగా ఆసుపత్రులు, 30 వేల మంది వైద్యులతో ఇప్పటి వరకు దేశంలోని 10 ప్రముఖ నగరాల్లో క్రెడి హెల్త్ లక్షా ఎనభైబై వేల మందికి పైగా సేవలందించింది. ఈ సేవల్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే క్రమంలో భాగంగా క్రెడిహెల్త్ యాప్‌ని స్థానిక భాషల్లో పరిచయం చేసింది. మొబైల్ యాప్‌లో అన్ని ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రాంతీయ భాషల్లోనే యాప్ వినియోగించుకునేలా సిద్ధం చేసింది.



రోపాసో టీవీ..

సామాజిక మాధ్యమాల్లో వీడియో కంటెంట్‌కి మంచి ఆదరణ లభిస్తున్నది. అలాంటి ఒకానొక మొబైల్ యాప్ రోపాసో టీవీ. ఈ అప్లికేషన్ హోమ్ మీడియో, ఫొటోలతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నది. ప్రస్తుతం రోపాసో తెలుగుతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉండడం గమనార్హం. మెజార్టీ ఆండ్రాయిడ్, ఐవోఎస్ వినియోగదారులు ప్రాంతీయ భాషల్లోనే ఈ యాప్‌ని వినియోగిస్తున్నారు.



సనత్‌నగర్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతా

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- అభివృద్ధి పనులకు ప్రారంభం

బన్సీలాల్‌పేట్, జనవరి 4 : సనత్‌నగర్‌ను ఆదర్శవంతంగా, మోడల్ నియోజకవర్గంగా రూపొందిస్తున్నామని, అనేక ఏండ్లుగా ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమ, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారావునగర్‌లోని సాయిబాబా దేవాలయం సమీపంలో రూ. 1.6 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, వెంకటాపురం కాలనీలో రూ. 3.2 లక్షలతో తాగునీటి పైప్‌లైన్, పంచశీల కాలనీలో రూ. 9 లక్షలతో బీటీ రోడ్డు, అభినవ నగర్ కాలనీలో రూ.4.2లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలతతో కలసి మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, తక్షణమే వాటిని పరిష్కరిస్తున్నామని అన్నారు. పద్మారావునగర్‌లో కాలనీలు, అపార్ట్‌మెంట్‌లు అధికంగా ఉన్నాయని, అందరినీ కలుపుకుని ఒక పెద్ద సంఘంగా ఏర్పాటు చేశామని, త్వరలో వారందరితో సమావేశం ఏర్పాటు చేసి, అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులతో కలసి వారివద్ద నుంచి ఫిర్యాదులను తీసుకుని వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. జీవైఆర్ బస్తీ, శ్రీల ఒక బస్తీ, బండమైసమ్మ బస్తీలలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయని, చాచానెహ్రూనగర్‌లో బస్తీ కమిటీలని నియమించామని, సంక్రాంతి తరువాత అక్కడ నిర్మాణ పనులు మొదలుపెడతామని అన్నారు. అలాగే పద్మారావునగర్‌లోని హమాలిబస్తీలో కూడా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి సర్కారు సిద్ధంగా ఉన్నప్పటికి కొందరు స్వార్థపరుల కారణంగా పేదప్రజలు నష్టపోతున్నారని అన్నారు. అక్కడ కూడా ఎట్టి పరిస్థితిలోను ఇండ్లను నిర్మించితీరుతామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య, బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ శైలజ, ఈఈ సురేశ్, వైద్యాధికారి వెంకటరమణ, జలమండలి, విద్యుత్, ఉద్యానవన, వీధి దీపాల విభాగాల అధికారులు, టీఆర్‌ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, ఎ.కృష్ణమూర్తి, కమల్ కుమార్, ఫహీమ్, అబ్బాస్, కుశాల్, శ్రీనివాస్, వెంకట్, దేవేందర్, వార్డు కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, రాజేందర్, జ్ఞాని, రాజు పాల్గొన్నారు. బోయిగూడ రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న శిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలలో పాల్గొన్న మంత్రిని ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి నర్సింగ్‌రావు యాదవ్ శాలువాతో సన్మానించారు.


పద్మారావునగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్ యాదవ్



అమీర్‌పేట్ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ పాలక మండలి సభ్యులు కార్పొరేటర్ శేషుకుమారి ఆధ్వర్యంలో గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి తలసానిని శాలువాతో సత్కరించడంతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో పాలక మండలి సభ్యులు గురవయ్యాచారి, పి.కుమార్, నర్సింహాగౌడ్, చిన్నాయాదవ్, లింగమయ్య, శ్రీలక్ష్మి తదితరులతో పాటు సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు గులాబ్‌సింగ్ ఉన్నారు.

-అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



నిరుపేదల వైద్యానికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన దినేష్‌సింగ్ రాజ్‌పురోహిత్‌కు రూ. 2 లక్షల రూపాయలు, అలాగే గ్యాస్‌మండికి చెందిన కె.ఆర్.వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఇటీవల అనారోగ్యం కారణంగా జరిగిన వైద్యం, శస్త్రచికిత్సలకు భారీగా ఖర్చుఅయింది. వారు అమీర్‌పేట్ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, టీఆర్‌ఎస్ నాయకులు గులాబ్‌సింగ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఆర్థికసాయం మంజూరైంది. ఈ చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా గురువారం బాధితులు అందుకున్నారు.

-అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ

1500 మందికి కౌన్సెలింగ్

బేగంపేట్, జనవరి 4 : నూతన సంవత్సర వేడుకల్లో అధికంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి బేగంపేట్‌లోని కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ కొనసాగుతుందని ట్రాఫిక్ అదనపు డీసీపీ అమర్‌కాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1500 మందికి కౌన్సెలింగ్ ఇచ్చామని శుక్రవారం చివరి రోజు 250 మందికి కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. 31వ తేదీ రాత్రి పట్టుబడ్డ యాంకర్, నటుడు ప్రదీప్ గురువారం వరకు కూడా కౌన్సెలింగ్‌కు హాజరు కాలేదని తెలిపారు. మద్యం తాగా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారు కౌన్సెలింగ్‌కు హాజరు కాకపోతే వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

9న ముగ్గుల పోటీలు

అమీర్‌పేట్: సంక్రాంతిని పురస్కరించుకుని 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో ఈ నెల 9న ముగ్గుల పోటీలు జరుగనున్నాయి. సనత్‌నగర్ హనుమాన్ దేవాలయ ప్రాంగణం, సనత్‌నగర్ హిందూ పబ్లిక్ స్కూల్‌లో జరిగే ఈ పోటీల్లో పాల్గొనే మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ పోటీల్లో మొదటి బహుమతికి రూ.5000, ద్వితీయ బహుమతికి రూ. 3,000, తృతీయ బహుమతికి రూ.2000లను బహుమతిగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నంబరుకు ఫోన్‌చేసి 98 48169758, 9704332226 తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

వసతి కాంప్లెక్స్ వాచ్‌మెన్‌పై దాడి

అమీర్‌పేట్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ) : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వసతి కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి వాచ్‌మెన్‌పై దాడి జరిగింది. బస్తీలో నివాసముంటున్న ఆటోడ్రైవర్ నరేష్‌కు అక్కడ వాచ్‌మెన్లకు వివాదం తలెత్తింది. దీంతో వాచ్‌మెన్ కిషన్ వచ్చి అందరికి సర్దిచెప్పి పంపుతుండగానే నరేష్ వాచ్‌మెన్ కిషన్ ముఖంపై దాడికి దిగాడు. పోలీసులు వచ్చి కిషన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కిషన్‌పై ఐపీసీ 325 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

మన గుడి.. మన స్వచ్ఛ ఆలయం

- సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో మొక్కలు నాటిన మహిళలు

అమీర్‌పేట్, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : మన తెలంగాణ.. మన గుడి.. మన స్వచ్ఛ ఆలయం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ సత్సంగ్, గీతా పారాయణ సత్సంగ్ మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో మామిడి, కొబ్బరి, అరటి, ఉసిరి మొక్కలు నాటారు. దేవాలయంలో ఇప్పటికే కొబ్బరి, మామిడి, అరటి, ఉసిరి చెట్లున్నాయని, వీటిని మరింత పెద్దసంఖ్యలో పెంచేందుకే తాజాగా దాదాపు 25కు పైగా మొక్కలు నాటామని దేవాలయ ఈవో అన్నపూర్ణ చెప్పారు. మోడల్‌కాలనీకి చెందిన జేఎస్‌టీ శాయి అరటి, మామిడి మొక్కలను దేవాలయం కోసం ఉచితంగా అందజేశారని చెబుతూ... ఈ మొక్కల బాధ్యతలను చేపట్టేందుకు సత్సంగ్ మహిళలు ముందుకు వచ్చారని చెప్పారు. ప్రతి నెల మొదటి గురువారం ఆలయంలో స్వచ్ఛ ఆలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో భాగంగా తిరిగి మరిన్ని కొత్త మొక్కలు నాటుతామని.. కొద్ది నెలల వ్యవధిలో దేవాలయంలోని ఖాళీగా ఉన్న స్థలాలన్నీ మొక్కల ఏర్పాటుతో చక్కటి వనంలా తీర్చిదిద్దుతామని చెప్పారు.

సత్సంగ్ సభ్యులకు బాధ్యతలు...

పెద్దసంఖ్యలో ఉన్న సత్సంగ్ సభ్యులు ఈ మొక్కల బాధ్యతలను చేపట్టేందుకు ముందుకు వచ్చారని ఈవో అన్నపూర్ణ చెబుతున్నారు. వీరికి ఈ మొక్కల పెంపకం బాధ్యతలను అప్పగిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అవసరమైన ఎర్రమట్టి, నీరు, ఎరువులను దేవాలయమే సమకూరుస్తుందని.. అందుబాటులో ఉండే వనరులను ఉపయోగించుకుని సత్సంగ్ సభ్యులు ఈ మొక్కల పెంపకం బాధ్యతలను ప్రతి రోజూ పర్యవేక్షిస్తారని చెప్పారు. బాధ్యతల నిర్వహణలో దేవాలయ ఆవరణలో మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు ఆలయ ఉద్యోగి ఒకరిని ప్రత్యేకంగా నియమించినట్టు తెలిపారు. ప్రతి నెల మొదటి గురువారం స్వచ్ఛ ఆలయం కార్యక్రమంలో భాగంగా తాను వచ్చి మొక్కలను పర్యవేక్షిస్తానని చెప్పారు. ఇదే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం కూడా జరుగుతుందని చెప్పారు.


మొక్కలు నాటుతున్న ఆలయ అర్చకులు, సిబ్బంది

ఆనందంగా ఉంది...



మన స్వచ్ఛ ఆలయం కార్యక్రమంలో భాగంగా మొక్కల పరిరక్షణ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది. సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తే ఇక్కడ దేవాలయానికి అవసరమైన పూలు, మామిడి తోరణాలకు అవసరమైన మామిడాకులు, పూజల అలంకరణకు అవసరమైన అరటి ఆకులు వంటి వాటితో పాటు ఉసిరి చెట్లు, తులసి వంటి మొక్కలను పెద్దఎత్తున ఏర్పాటు చేయడం వల్ల దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు పచ్చదనం కూడా పెంపొందుతుంది. ఇంత చక్కటి కార్యక్రమంలో భాగస్వాములం కావడం అదృష్టంగా భావిస్తున్నాం. మరింత మంది ఈ నాటిన మొక్కలు చేపట్టే బాధ్యతలు తీసుకుంటే మన స్వచ్ఛ దేవాలయం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది.

-కోటేశ్వర్‌రావు దంపతులు, సనత్‌నగర్

మంత్రి తలసాని చేయూత మరవలేనిది

అమీర్‌పేట్, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : చారిత్రక బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ పాలక మండలిలో సభ్యుడిగా అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తానని పాలక మండలి సభ్యుడు సింగారి శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. తన సభ్యత్వం కోసం పాలక మండలిలో సిఫారసు చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాలక మండలి సభ్యులుగా దేవాలయానికి తమకు చేతనైనంతలో వసతుల మెరుగుకు తోడ్పాటునందిస్తామని చెప్పారు. దేవాలయంలో ప్రసాదం తయారీతో పాటు అన్నదానానికి ఏర్పాట్లు చేసే కిచెన్‌ను సకల వసతులతో కూడిన మాడ్యులర్ కిచెన్‌గా తీర్చదిద్దుతామని, ఇందుకోసం ఆర్యవైశ్య సంఘం అమీర్‌పేట్ విభాగంతో కలిసి తాను ఈ మాడ్యులర్ కిచెన్ నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. పాలక మండలి పదవీకాలం ముగిసే లోపు ఈ పనులను పూర్తి చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామని చెప్పారు.


దుస్తులు పంపిణీ చేసిన పాలక మండలి సభ్యులు సింగారి శ్రీనివాస్ గుప్తా

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం, పాలక మండలి సభ్యులు సింగారి శ్రీనివాస్ గుప్తా సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దేవాలయ ఉద్యోగులు 23 మందికి దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగారి శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అమీర్‌పేట్ విభాగానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అందిస్తున్న చేయూత మరువలేనిదని, ఆయన సహకారంతో ఎల్లమ్మ దేవాలయంలో మాడ్యులర్ కిచెన్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలందిస్తామని, తనపై నమ్మకంతో ఇచ్చిన పాలక మండలి సభ్యత్వానికి పూర్తి న్యాయం చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ రీజనల్ చైర్మన్ కటకం భాస్కర్, దేవాలయ పాలక మండలి సభ్యులు బొడ్డు శ్రీనివాస్‌గౌడ్, ఉమానాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కురుమబస్తీలో 28 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వ్యా యామశాల నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ అరుణ శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. వర్క్ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, టీఆర్‌ఎస్ నాయకులు సతీశ్, ఆంజనేయులు, సదా, మల్లికార్జున్, శ్రీధర్, చందు, చారి, విజయ్ పాల్గొన్నారు.

-బేగంపేట్

మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీమ్ ఎంపిక

శామీర్‌పేట: మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీమ్‌ను ఎంపిక చేసినట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆర్.ప్రభుకుమార్, కార్యదర్శి బీఈ.స్టాన్లీజాన్స్ గురువారం తెలిపారు. ఈనెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించనున్న 4వ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో టీమ్ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. అండర్ –14 బాలుర విభాగంలో 800 మీటర్ల రన్నింగ్ రమేష్ సింహ, బాలికల విభాగంలో సిరి వెన్నెల, 600 మీటర్లు అండర్–12 బాలుర విభాగంలో సంకీత్‌గౌడ్, బాలికల విభాగంలో ప్రియాతివారీ, అండర్–10 బాలుర విభాగంలో సిద్ధార్థ, షాట్‌పుట్ అండర్ –14 బాలుర విభాగంలో భవానీశంకర్, బాలికల విభాగంలో చంద్రకళ, అండర్–12 విభాగంలో కె.మేఘ్న, లాంగ్ జంప్ అండర్ –12 బాలుర విభాగం సంకీత్‌గౌడ్, సాయి స్మృతి, అండర్–14 బాలుర విభాగం మనిహర్షిత్, బాలికల విభాగంలో మనస్వీ, హై జంప్ అండర్–14 బాలుర విభాగంలో అభిషేక్‌సింగ్, బాలికల విభాగంలో లక్ష్మి, అండర్–12 విభాగంలో చంద్రశేఖర్, 300, 80 మీటర్ల రన్నింగ్‌లో నాగరాజు, 200,400 మీటర్ల రన్నింగ్ పలక్‌గులేరియ, 80 మీటర్ల రన్నింగ్ నిహారిక, 100 మీటర్లు రాహుల్‌నాయక్, 100, 200 మీటర్లు చాతనకట్టి, 200 మీటర్లు తేజశ్విని, 60 మీటర్లు రితుపాల్‌లను ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి



నారాయణపూర్‌లో గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి.

శామీర్‌పేట: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం జిల్లా పశుసంవర్థక శాఖ–సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా పశువులకు వేయించాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 19 మంది ఎస్సీ రైతులకు ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. 255 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడంతో పాటు 156 పశువులకు, 56 గొర్రెలు, 36 మేకలకు వైద్యం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మూడుచింతల్‌పల్లి పశువైద్యులు తిరుపతి, సత్యసాయి సేవా సమితి డాక్టర్ కృష్ణ, పున్నయ్య, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్ :మేడ్చల్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పరమేశ్వర్‌రెడ్డి పూర్తి స్థాయి పదవీ బాధ్యతలు స్వీకరించారు.కొన్ని రోజులుగా పశు సంవర్ధక శాఖ జిల్లా ఇన్‌చార్జి ఏడీగా ఉన్న పరమేశ్వర్‌రెడ్డి గురువారం పూర్తి స్థాయి బాధ్యతలను తీసుకోవడంపై పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



మహిళా పారిశ్రామిక వేత్తలు తయారు చేయించిన జ్యూట్ బ్యాగులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

పేట్‌బషీరాబాద్: మహిళల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బాచుపల్లి మండలం ప్రగతినగర్‌లోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఇండియా (ఎలీప్‌లో)ను ఆమె మెదక్ మున్సిపల్ పాలకవర్గంతో కలిసి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు ప్లాస్టిక్‌తో కాకుండా కాగితం, జనపనార, మట్టితో తయారు చేసిన పులు తయారీలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ ఎలీప్‌లో కేవలం మహిళల అభివృద్ధి కోసం నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 45 వేలకు పైగా మహిళలకు ఉపాధి మార్గాలను చూపి స్వతాహగా పరిశ్రమలు నెలకొల్పే స్థాయికి చేర్పించడం మహిళా లోకానికే గర్వకారణమన్నారు.ఇలాంటి నైపుణ్యతలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించేలా నిర్వాహకులు అవగాహస సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసకెళ్లి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మహిళల పారిశ్రామికవాడ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్, ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి, సర్వీస్ సొసైటీ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మి, కార్యదర్శి కవితారాజేశ్, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

15లోపు భూ రికార్డుల ప్రక్షాళ న పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎంవీరెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఈనెల 15వ తేదీ లోపు భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఎంవీరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని తీరుపై సరైన విధంగా అజామాయిషి లేదని ఆర్డీఓలు,తహసీల్దార్లపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణ,అక్రమ లేఔవుట్లు,అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలు వాటి రవాణాపై స్పందించని ఆర్ఐ,వీఆర్వోలపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.డబుల్‌బెడ్‌రూ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో 'డబుల్ ఇండ్ల' లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా జరుగుతుందన్న నమ్మకాన్ని దరఖాస్తుదారులకు కల్పించాలని కలెక్టర్ సూచించారు.భూ రికార్డుల ప్రక్షాళనలో ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా నిబంధనలు తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.భూదాన్ భూములు,వక్ఫ్ బోర్డు స్థలాలు,ఆలయ భూములపై సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహించడంతో పాటు కోర్టుల్లో ఉన్న రెవెన్యూ భూముల కేసుల పరిష్కారానికి జ్యూడీషియల్ అధికారులను ఉపయోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.దీంతో పాటు ఆక్రమణలో ఉన్న 'సీలింగ్ సరప్లస్ ల్యాండ్స్'క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్‌ల నిలుపుదలకు రెవెన్యూ అధికారుల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జేసీ ధర్మారెడ్డి,రెవెన్యూ అధికారులు పలువురు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో రెవెన్యూ అంశాలపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీరెడ్డి

10లోపు ఓటరు జాబితా సవరణ అభ్యంతరాలు పరిష్కరించాలి

జిల్లాలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఉప్పల్,మల్కాజ్‌గిరి,కుత్బుల్లాపూర్,మల్కాజ్‌గిరి,కూకట్‌పల్లి మండలాల పరిధిలోని ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఓటర్ల నుంచి ఏవైన అభ్యంరాలు, క్లెయిమ్‌లను ఈనెల 10వ తేదీలోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఈఆర్వోలను ఆదేశించారు.ఈ మేరకు గురువారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి కుత్బుల్లాపూర్‌లో 15వేలు,మల్కాజ్‌గిరిలో 8వేలు,ఉప్పల్‌లో 3,300,కూకట్‌పల్లి మండలంలో 3 వేల దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని కలెక్టర్ అన్నారు.అలాగే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అనుకోకుండా తొలగించిన ఓటర్ల నుంచి ఫారం–6 ద్వారా దరఖాస్తులు స్వీకరించి తిరిగి వారి పేర్లను మళ్లీ ఓటర్ల జాబితాలో చేర్చే విధంగా చర్యలు చేట్టాలని అన్నారు.ఓటర్ల జాబితా నుంచి ఇష్టానుసారంగా ఓటర్ల పేర్లను తొలగించినట్లయితే అందుకు ఈఆర్వోలు పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియపై 3 రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 2కే,3కే,5కే రన్‌లను నిర్వహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు.నూతనంగా నమోదైన ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ధర్మారెడ్డి,ఆర్డీలోఓలు హనుమంతరెడ్డి,మధుసూదన్,తహసీల్దార్లు పలువురు పాల్గొన్నారు.






పేట్‌బషీరాబాద్: రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు రాష్ట్ర ఐటీ అండ్ పురపాలక శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు, భారీ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు సమక్షంలో గురువారం తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. రాజుకు మంత్రులు పూలబొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రుల సమక్షంలో రాజు కేకును కట్ చేశారు. ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్ రాజుకు ఫోన్‌లో సందేశం ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ బాల్కసుమన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినట్లు రాజు తెలియజేశారు.

జంతు, వృక్షజాతి పరిరక్షణకే డీఎన్ఏ బార్‌కోడింగ్

లాకోన్స్ డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: దేశంలో ఉన్న జంతు, వృక్షజాతుల పరిరక్షణ, భవిష్యత్తులో వాటి జాతులు అంతరించిపోకుండా ఉండేందుకు 'డీఎన్ఏ బార్‌కోడ్' ఎంతో ఉపయోగపడుతుందని లాకోన్స్(సీఎస్ఐఆర్)డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్ అన్నారు. కొత్త రకాల ప్రాణులను కనుక్కొని వాటి మనుగడకు అవసరమైన పరిశోధనల్లో భాగంగా రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఫ్రెష్ వాటర్ బయోలజీ రీజినల్ సెంటర్‌లో 'డీఎన్ఏ-బార్‌కోడింగ్'పై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, కోల్‌కత్తా డైరెక్టర్ డా.కైలాష్ చంద్ర, ఎఫ్‌బీఆర్‌సీ ఇన్‌చార్జితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కార్తీకేయన్ మాట్లాడుతూ.. జంతు, వృక్షజాతుల జన్యువును తెలుసుకుని భవిష్యత్తులో వాటి మనుగడ చెదరకుండా ఉండేందుకు డీఎన్ఏ-బార్‌కోడింగ్ అత్యవసరమన్నారు. ఇందుకోసం జంతుశాస్త్ర, జీవశాస్త్ర, వృక్షశాస్త్ర నిపుణులు పరిశోధనలు మొదలు పెట్టినట్లు ఆయన వివరించారు. డా.కైలాష్ చంద్ర మాట్లాడుతూ దేశంలో మొత్తం 1.06లక్షల జంతువులు, 40వేల జాతుల వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. వీటి పరిరక్షణ కోసం ఐదేళ్ల క్రితం దేశంలో డీఎన్ఏ-బార్‌కోడింగ్‌పై పరిశోధనలు ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో మొత్తం 16 పరిశోధనా కేంద్రాలు ఉన్నాయని, దశల వారీగా ఒక్కో కేంద్రంలో పరిశోధనలకు సంబంధించిన శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే గురువారం నగరంలోని కేంద్రంలో ఈ సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల్‌కత్తాకు చెందిన జడ్ఎస్ఐ శాస్త్రవేత్త డా.ము కేష్ ఠాకూర్, నగరంలోని ఎఫ్‌బీఆర్‌సీకి చెందిన శాస్త్రవేత్త డా.ఎం.కరుతపండి, కోల్‌కత్తాలోని జూలాజికల్ సీనియర్ అసిస్టెంట్‌డా.ఎం.కమలాకన్నన్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న లాకోన్స్ డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్

6న 'ఎథిక్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా'పై సింపోజియం

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ), ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6న 'ఎథిక్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా'పై సింపోజియం నిర్వహించనున్నట్లు డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ కె. స్టీవెన్సన్ తెలిపారు. డిపార్ట్‌మెంట్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభంకానున్న ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార కమిషనర్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ కీలకోపన్యాసం చేస్తారని చెప్పారు.

వచ్చే నెల ఓయూలో తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సదస్సును వచ్చే నెల రెండో వారంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. వెంకటరాజం తెలిపారు. 'యాన్సెంట్ తెలంగాణ హిస్టరీ', 'మిడీవల్ తెలంగాణ హిస్టరీ', 'మోడర్న్ తెలంగాణ హిస్టరీ'అనే అంశాలపై సమాంతర సెషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై అధ్యాపకులు, రీసర్చ్ స్కాలర్స్, పీజీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించవచ్చునని చెప్పారు. అభ్యర్థులు తమ పరిశోధనా పత్రాలను ఓయూ హిస్టరీ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు, డిపార్ట్‌మెంట్ ఆఫీస్ స్టాఫ్ డాక్టర్ కె. వీరేశంకు అందించాలని అన్నారు. సదస్సు నిర్వహించే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సందేహాలకు 9393300825, 9849415593 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్యాచ్ క్లాంప్ టెక్నిక్‌తో వ్యాధుల నిర్ధారణ

నోబెల్ అవార్డు గ్రహీత, ప్రొఫెసర్ ఎర్విన్ నేహర్

కొండాపూర్ : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వర్సిటీ, ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏ)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'హైదరాబాద్ లెక్చర్ సిరీస్' కార్యక్రమానికి గురువారం నోబెల్ అవార్డు గ్రహీత, జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయోఫిజికల్ కెమిస్ట్రీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎర్విన్ నేహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బయోమెడిసిన్ అండ్ ఫార్మకోలజీ విభాగంలో అయాన్స్ ఆవిష్కరణలో ఆయన చేసిన పరిశోధనల గురించి వివరించారు. కణాలలో దాగి ఉన్న అయాన్లను గురించి తెలుసుకునేందుకు ఉపయోగించే ప్యాచ్ క్లాంప్ టెక్నిక్ అభివృద్ధిని గురించి వివరించారు. ప్యాచ్ క్లాంప్ టెక్నిక్‌తో మాదకద్రవ్యాల కారణంగా ఏర్పడే మూర్ఛ, డిప్రెషన్, స్ట్రోక్, బైపోలార్ డిజార్డర్, హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులను నిర్ధారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ పి. అప్పారావు, కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మృత్యుంజయ, ప్రొఫెసర్ రెడ్డన్న, ప్రొఫెసర్ నేహర్, డాక్టర్ ఎవా మారీయా నేహర్, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎర్విన్ నేహర్

రవాణాశాఖలో హెల్త్‌క్యాంప్


మ్యాక్స్‌క్యూర్ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును జేటీసీ పాండురంగనాయక్ ప్రారంభించారు. వైద్యపరీక్షల్లో భాగంగా ఈసీజీ, ఆర్‌బీఎస్, బీపీ, షుగర్ తదితర టెస్టులు నిర్వహించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్‌టీవో రమేష్, ఏఓలు పురుషోత్తంరెడ్డి, సదానందం, అంజాం, రాంకుమార్, పద్మావతి, టీఎన్జీవో రవాణాశాఖ సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి శామ్యూల్‌పాల్ పాల్గొన్నారు

మీటర్ రీడర్లకు నగదు లావాదేవీలపై శిక్షణ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఔట్ సోర్సింగ్ మీటర్ రీడర్లకు నగదు రహిత లావాదేవీలు, స్వైపింగ్ యంత్రాల వినియోగంపై జలమండలి అధికారులు గురువారం అవగాహన కల్పించారు. డివిజన్ 1, 2, 4, 12, 13లకు చెందిన మీటర్ల రీడర్లకు ఖైరతాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో వినియోగదారుల ఇంటి వద్దే నగదు రహిత లావాదేవీలు చేపట్టడం, స్వైపింగ్ యంత్రాలు ఏ విధంగా వినియోగించాలనే అంశంపై శిక్షణ ఇచ్చినట్లు రెవెన్యూ డైరెక్టర్ బి. విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

7న స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కల్చరల్ ఫెస్ట్

చిక్కడపల్లి : హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 7న సాయంత్రం 5 గంటలకు రవీంద్రభారతిలో కళా రూ పాల ప్రదర్శన 'స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ -2018ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిందాబాద్ సంస్థ అధ్యక్షుడు పాశం యాదగిరి తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాశం యాదగిరి మాట్లాడుతూ.. స్పిరిట్ ఆఫ్ తెలంగాణ కల్చరల్ ఫెస్ట్- 2018లో హైదరాబాద్ వివిధ సంస్కృతుల కళారూపాలు బగ్గకత, బగ్గ నృత్యం, కవ్వాలి, బోనాలు, బతుకమ్మ, పీర్ల ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసాలు, తదితర 16 రకాల కళారూపాలు ప్రదర్శించపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ప్రముఖ కవి శ్రీ దేవీప్రియ, తెలంగాణ టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ హాజరవుతారని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యక్షులు వి.విజయ్‌కుమార్, జీకే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

జీఎస్టీ సందేహాలపై సర్టిఫికెట్ కోర్సు

తెలుగుయూనివర్సిటీ : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన జీఎస్టీ విధానంపై సందేహాలను నివృత్తి చేస్తూ చిన్న, మధ్య తరహా వ్యాపారులకు అవగాహనతో సర్టిఫికెట్ కోర్సును రెడ్‌హిల్స్‌లో గల ఫ్యాప్సీలో జనవరి 5నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్సీ సంచాలకురాలు ఎన్‌వీఎస్ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనాలనుకునే వారు ఫోన్ : 8008804529లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

భారత దళిత సాహిత్య అకాడమీ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సుల్తాన్‌బజార్ : భారత దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను తెలిపారు. ఈ మేరకు గురువారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర దళిత రచయితల ప్రథమ సదస్సును ఫిబ్రవరి 4న వరంగల్ జిల్లా పాతిమానగర్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన 50 మందికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. అర్హులైన వారు.. పూర్తి వివరాలు, సేవా కార్యక్రమాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు ఫోన్: 9246717122, 9848269307 లలో సంప్రదించాలని ఆయన కోరారు.

సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్‌కు విస్తృత ఏర్పాట్లు

నిర్వహణ కోసం 23 విభాగాలతో సమన్వయ కమిటీలు

విధుల్లో నిమగ్నమైన జిల్లా అధికారులు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మహానగర కేంద్రంగా నిర్వహించే సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్‌కు హైదరాబాద్ జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్ల పర్యవేక్షణకు, నిర్వహణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఈ నెల 7 నుంచి 12 వరకు సెయింట్ ప్యాట్రిక్ స్కూల్‌లో నిర్వహించే ఎగ్జిబిషన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎగ్జిబిషన్‌కు ప్రతి రాష్ట్రం నుంచి 50 మంది చొప్పున.. మొత్తం ఆరు రాష్ట్రాల నుంచి 300 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రతినిధులు హాజర వుతున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ యోగితారాణా జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య ఆరోగ్య, విద్యుత్‌శాఖ, పోలీసుశాఖలకు ఎగ్జిబిషన్‌కు సంబంధించి విధులను కేటాయించారు. ఇందులో భాగంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించే పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాత్కాలిక టాయిలెట్లతోపాటు జెండా ఏర్పాట్లకు సంబంధించి నవి జీహెచ్ఎంసీ, సైన్స్ ఫెయిర్‌కు హాజరైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు తాగునీటి వసతులు వా టర్ బోర్డు, అనారోగ్య ఇబ్బందులు ఎదురైతే వైద్య ఆర్యో శాఖ, భద్రత వ్యవహారం పోలీసు వ్యవస్థ, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా ఆహారం, కల్చరల్, స్టేజీ, స్టాల్స్, వాలంటరీ ఏర్పాట్లను జిల్లా డిప్యూటీ విద్యాశాఖాధికారులకు అప్పగించారు. ఎగ్జిబిషన్ ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖాధికారి సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సైన్స్ ఏర్పాట్లతో పాటు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించేందుకు 23 మంది ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు విధుల్లో నిమగ్నమైనారు.

కమిటీల వివరాలు ...

కమిటీ పేరు	అధికారి పేర్లు
రిజిస్ట్రేషన్	ఎస్.చిరంజీవి
అడ్వైజర్	బీవీ గుప్తా, కేశవ్‌రావు, రవీందర్ రాజు
రిసెప్షన్, స్టేట్ కేర్‌టేకర్	బాలు నాయక్
వసతి	బి.వేంకటేశ్వర్లు, కస్తూరి కుమారి
రవాణా	ఎం.సామ్యేల్ రాజు
గదుల ఇన్‌చార్జి	ధర్మేందర్ రావు, సురేందర్
హెల్ప్‌డెస్క్	ఎం.సురేష్ కుమార్
ఆడియో, వీడియో ఫొటోగ్రాఫీ	ఓంప్రకాశ్
డాక్యుమెంటేషన్	హెచ్.రవీంద్రనాథ్
ప్రెస్‌మీడియా	వి.వేణుగోపాల్ చారీ
ఆహ్వానిత	టి.రవికుమార్
మెడికల్	టి.రాధాకృష్ణ
ప్రారంభం-ఉపన్యాసం	బి.స్వరాజ్ కుమార్
ఫుడ్	టి.రవికుమార్
ఫైనాన్స్	జగన్నాథ్, పి.వేణుగోపాల్
వాటర్ శానిటేషన్	ఎం.విజయ్‌కుమార్
కల్చరల్, స్టేజీ	బి.స్వరాజ్ కుమార్
జ్యూరీ, వీపీపీ	బి.స్వరాజ్ కుమార్
వాలంటరీ	ఎస్.స్యామేల్ రాజ్
డిసిప్లేనరీ	ఐ.నేహ్రూబాబు
సెక్యూరిటీ	పి.అజేందర్‌రెడ్డి
స్టాల్ సూపర్‌వైజర్	వై.యాదయ్య
ఎలక్ట్రిసిటీ	జీ.బి.సురేష్ కుమార్

సీఎల్,ఐసీలలో ప్రవేశాలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : గ్రంథపాలకులుగా రాణించాలనుకునే ఆశావాహుల కోసం సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్స్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు డా. రామ్‌చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడలో గతల తమ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్‌లో 5 మాసాల కోర్సును నిర్వహించనున్నామన్నారు. ఇంటర్ పూర్తిచేసిన వారు ఈ కోర్స్‌లో చేరవచ్చని, ఆసక్తి గల వారు ఈనెల 17లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం 95425 39185ను సంప్రదించాలన్నారు.

మేం కార్పొరేటర్ అనుచరులం..

మాకే బిర్యానీ లేదంటారా..

హోటల్ యజమానిపై దాడి... నలుగురు యువకులు అరెస్టు



గాయపడిన రెస్టారెంట్ యజమాని అలీరాజా ఖాజ్మీ



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ పృధ్వీధర్‌రావు

మన్సూరాబాద్: మేం కార్పొరేటర్ అనుచరులం.. మాకే బిర్యానీ లేదంటావా అంటూ రెస్టారెంట్ యజమానిపై నలుగురు యువకులు దాడికి పాల్పడి... ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో నలుగురు యువకులను ఎల్బీనగర్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏసీపీ పృధ్వీధర్‌రావు కథనం ప్రకారం.. ఎల్బీనగర్, అల్కాపురి చౌరస్తాలోని లక్కీ రెస్టారెంట్‌కు బుధవారం రాత్రి 11: 45 గంటల సమయంలో వెంకటేష్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, జి. సంతో ష్, ముంత రాములు వెళ్లారు. బిర్యానీ ఆర్డర్ ఇవ్వగా.. లేదని హోటల్ యజమాని అలీరాజ ఖాజ్మీ తెలిపాడు. మేము లోకల్ కార్పొరేటర్ (ఆర్కేపురం బీజేపీ కార్పొరేటర్) అనుచరులం... మాకే బిర్యానీ లేదని సమాధానం చెబుతావా అంటూ హోటల్‌లోని కప్పు, సాసర్లతో పాటు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. వారిని అడ్డుకోబోయిన హోటల్ యజమానిపై దాడి చేశారు. ఈ ఘటనలో అలీరాజా ఖాజ్మీ తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దాడికి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బిర్యానీ అడిగితే మాపైనే దాడి చేశారు...

బిర్యానీ కోసం వెళ్లితే.. ఇవ్వకుండా తమపైనే దాడికి పాల్పడిన హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ హోటల్‌పై దాడి ఘటనలో ఉన్న వెంకటేష్‌యాదవ్ ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ సందర్భంగా ఏసీపీ పృధ్వీధర్‌రావు మాట్లాడుతూ రెస్టారెంట్‌లోని సీసీకెమెరాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతామని తెలిపారు.

మాకే మద్యం ఉద్దెర ఇవ్వరా..

వైసీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడి దాదాగిరి

మద్యం ఖాతా ఇవ్వనన్నందుకు చెప్పుతో దాడి

బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు



మద్యం దుకాణంలో యువకుడి గల్లా పట్టుకుని దాడి చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్ : నగరశివారు కుత్బుల్లాపూర్‌లో వైసీపీ నేతల దాదాగిరికి అడ్డూ..అదుపు లేకుండా పోతున్నది. మద్యంను ఉద్దెర ఇవ్వమన్నందుకు క్యాషియర్‌పై బీరుబాటిల్‌తో బెదిరించడమే కాకుండా చెప్పుతో దాడి చేశాడు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనాథ్ కథనం ప్రకారం... కుత్బుల్లాపూర్ సర్కిల్ సుచిత్రలోని లిక్కర్ మార్ట్ వద్దకు కొంపల్లికి చెందిన వైసీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి(45), మరో వ్యక్తి బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో వచ్చారు. కారు హారన్ కొట్టగా షాపు నుంచి శ్రీకాంత్ అనే యువకుడు వచ్చాడు. మద్యం బాటిల్‌ను ఉద్దెర ఇవ్వాలని, మీ యజమాని తనకు తెలుసునని చెప్పడంతో శ్రీకాంత్ కౌంటర్‌లో ఉన్న క్యాషియర్ సంతోష్‌కు చెప్పాడు. దుకాణ యజమాని ఫోన్ చేస్తే ఇస్తామని, లేదంటే ఉద్దెర ఇవ్వమని చెప్పారు. వెంటనే వారు కారు దిగి క్రెడిట్ కార్డుతో ఒక 100 పైపర్ బాటిల్ తీసుకున్నారు. అంతటితో ఆగకుండా సంతోష్ పట్ల దుర్భాషలాడి... నేను చెబితే మద్యం ఇవ్వరా..? అని ప్రశ్నిస్తూ బీరు బాటిల్‌తో బెదిరించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి చెప్పుతో సంతోష్‌పై దాడి చేశాడు. బయటకు వెళ్లిన వారు మళ్లీ లోపలికి వచ్చి సీసీ కెమెరాలున్నాయిగా ఏం చేస్తారో చేసుకోండని బెదిరించారు. ఈ విషయంపై సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గుట్కా కేంద్రంపై దాడి

15 లక్షల విలువైన గుట్కా, ఖైనీ ప్యాకెట్లు స్వాధీనం



మల్లాపూర్ : గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకొని కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ చక్రీపురంలో నివాసముండే ఆనంద్(45), జవహర్‌నగర్ బాలాజీనగర్‌లో నివాసముండే రవికుమార్(40)లు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఖైనీ, జర్ధా, పాన్ మసాలను కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి తీసుకువచ్చి చక్రీపురంలోని గోదాంలో నిల్వ ఉంచారు. వీరు కొంత మంది అనుచరులను పెట్టుకొని నగరంలోని పలు దుకారాణాలకు సరఫరా చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఓటీ పోలీసులు గురువారం కుషాయిగూడ పోలీసులతో కలిసి గుట్కా స్థావరంపై దాడి చేశారు. రూ.15 లక్షల విలువ చేసే గుట్కా, జర్ధా, ఖైనీ, తంబాకు, రూ.36 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఐటీలో ఉద్యోగం,మెడికల్ సీట్లు

ఇప్పిస్తానని మోసం

నిందితురాలి ఇంటి ముందు బాధితుల ఆందోళన

నేరేడ్‌మెట్ : ఐటీలో ఉద్యోగం, మెడికల్ సీట్లు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి సుమారు రూ. 20లక్షల వరకు దండుకొని పరారైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం మ ధురానగర్‌లోని నిర్వాహకురాలి నివాసం వద్ద బాధితులు, వారి కుటుం బ సభ్యులు ఆందోళన చేశారు. బాధితులు సాయిక్రిష్ణ, జంపయ్య, అభిషేక్, అనురూప్, శ్రీనివాస్, వారి కటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్లూరి అపర్ణ (50) 2016లో మధురానగర్‌లోని తన నివాసంలో మై స్కూల్ ఆఫ్ ఇటలీ అనే స్కూల్‌ను ఏర్పాటు చేసింది. జెర్మనీ బాషపై శిక్షణ ఇచ్చి ఆ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని స్కూల్‌లో సుమారు 10 మంది నిరుద్యోగులను చేర్చుకుంది. ఒక్కొక్క నుంచి రూ 2.5 లక్షల చొప్పున డబ్బులు వసూలు చేసింది. శిక్షణ అనంతరం అపర్ణ వీసాలు ఏర్పాటు చేస్తానని ఇటలీకి వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం అపర్ణ ఇంటికి వచ్చినట్లు సమాచారం అందుకున్న బాధితులు అక్కడికి వెళ్లి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న నేరేడ్‌మెట్ పోలీసులు ఇంటికి తాళం వేసి ఉండటంతో తనిఖీకి కోర్టు అనుమతి తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

కారు అద్దాలు పగులగొట్టి

రూ. 20 లక్షల డీడీలు, ధృవపత్రాల బ్యాగు చోరీ

మూసీ పరీవాహక ప్రాంతంలో బ్యాగు లభ్యం

రాజేంద్రనగర్ : ఫంక్షన్‌హాల్ ముందు పార్కింగ్ చేసిన కారు అద్దాలు పగులగొట్టి సుమారు రూ. 20 లక్షల విలువైన డీడీలు, ఇతర ధృవపత్రాలు కలిగిన బ్యాగును దోచుకెళ్లారు. రాజేంద్రనగర్ క్రైం ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లి సామ భూపాల్‌రెడ్డి గార్డెన్‌లో బుధవారం రాత్రి రవాణశాఖ రంగారెడ్డిజిల్లా సూపరింటెండెంట్ పదవీ విరమణ కార్యక్రమానికి అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాథ్ హాజరయ్యారు. తన ఇండికా కారును ఫంక్షన్‌హాల్ బయట రోడ్డుపై పార్కింగ్ చేశాడు. కాగా.. తిరి గి రాత్రి 9.30గంటల సమయంలో కారువద్దకు రాగా డోరు అద్దం పగిలిపోయి కనిపించింది. వెనుక సీటులో ఉంచిన బ్యాగు కనిపించలేదు. ఈ బ్యాగులో రూ.20 లక్షలు విలువ చేసే వాహనాలకు సంబంధించిన డీడీలు, రిపోర్ట్స్, ఇతర ధృవపత్రాలు ఉన్నాయి. వెంటనే అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేస్తుండగా.. గురువారం ఓ వ్యక్తి మూసీనదిలో ఓ బ్యాగు పడిఉందని పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి వెళ్లి బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. బ్యాగులోని అన్ని పత్రాలు, డీడీలు అలాగే ఉన్నాయి.

నేడు పరేడ్ మైదానం వద్ద ట్రాఫిక్ మళ్లింపు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో శుక్రవారం జరుగుతున్న ది స్టేట్ అండ్ నేషనల్ ప్రేయర్ డే కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనాల మళ్లిం పులను చేపట్టారు. ఈ మళ్ళింపులను మధ్యాహ్నం 2.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పరేడ్ మైదానం మా ర్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచిస్తున్నారు. అలాగే పోలీసులు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలను నిలపాలని సీపీ వీవీ శ్రీనివాస్‌రావు తెలిపారు.

రద్దయిన పాత కరెన్సీ మార్చేందుకు యత్నం

ముగ్గురు వ్యక్తులు అరెస్టు

రూ. కోటి పాత కరెన్సీ స్వాధీనం

వివరాలు వెల్లడించిన డీసీపీ సుమతి



రద్దు అయిన పాత కరెన్సీని మీడియాకు చూపిస్తున్న డీసీపీ సుమతి

మారేడ్‌పల్లి : రద్దు అయిన పాత రూ.500, 1000 ల నోట్లను మార్చేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను కార్ఖానా పోలీసులు అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రద్దు అయిన పాత కోటి రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం నార్త్ జోన్ డీసీపీ బి. సుమతి మహంకాళి ఏసీపీ వినోద్ కుమార్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ దివ్యసాయి రెసిడెన్సీలో నివాసం ఉంటున్న కళ్లెం రాజేష్ (45), న్యూనల్లకుంట తిలక్‌నగర్ ప్రాంతానికి చెందిన పాలంకుంట అనంతరెడ్డి (37)లు బిజినెస్ చేస్తుంటారు. అలాగే సిద్దిపేట భరత్‌నగర్‌కు చెందిన ఆశంగారి నాగరాజు (30) డ్రైవర్. స్టాక్ మార్కె ట్ బ్రోక ర్‌గా పని చేస్తున్న రాజేష్ వద్ద రద్దు అయిన పాత కరెన్సీ కోటి రూపాయలు ఉన్నాయి. వీటిని మార్పిడి చేయాలని అనంతరెడ్డికి చెప్పగా తీసుకు రమ్మ న్నాడు. ఈ క్రమంలో రాజేష్ నాగరాజుతో కలిసి పాత కోటి రూపాయలను తీసుకుని గురువారం కార్ఖానా మెయిన్ రోడ్డు పీఅండ్‌టీకాలనీ ఎస్‌బీఐ బ్యాంక్ వద్దకు వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు వారి బ్యాగ్‌లను తనిఖీ చేయగా రద్దు అయిన పాత కరెన్సీ బయటపడ్డాయి. దీంతో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి కోటి రూపాయల పాత కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే బైక్ , మూడు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో కార్ఖాన డీఐ ఎం.రవి, ఎస్‌ఐ సుదీర్ ఉన్నారు.

బల్దియా బడ్జెట్ సవరణ

రూ. 6083 కోట్లకు కుదింపు

విడిగా రోడ్లు, మూసీ, గృహనిర్మాణం పద్దు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన జీహెచ్ఎంసీ బడ్జెట్‌ను సవరించనున్నారు. ఇందులో భాగంగా రోడ్ల అభివృద్ధి, మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్లతోపాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ కేటాయింపులను బల్దియా బడ్జెట్ నుంచి తొలగించనున్నారు. దీంతో ప్రస్తుత ప్రతిపాదిత బడ్జెట్ రూ. 13150కోట్లనుంచి రూ. 6083కోట్లకు తగ్గుతుంది. వచ్చే స్థాయీసంఘం సమావేశంలో ఈ మేరకు సవరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది కోసం రూ. 13150కోట్లతో బల్దియా వార్షిక బడ్జెట్ అంచనాలు రూపొందించిన విషయం విదితమే. ఇందులో యథావిధిగా వివిధ పద్దులతోపాటు ప్రభుత్వం ఏర్పాటుచేసిన రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్, మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్, డబుల్ బెడ్‌రూమ్ గృహ నిర్మాణ పథకం అంచనాలను కూడా ఇందులో కలిపారు. మూసీ, రోడ్ల అభివృద్ధికి రూ. 750కోట్లు, గృహనిర్మాణానికి రూ. 6317కోట్లు కలిపి రూ. 7067కోట్లు అదనంగా అంచనాలు రూపొందించారు.వాస్తవ బడ్జెట్ స్వరూపం రూ.6083కోట్లు కాగా, వీటిని కలపడంతో అది ఏకంగా రూ. 13150కోట్లకు పెరిగింది. ఇదివరకే స్థాయీసంఘం రూ. 13150కోట్ల బడ్జెట్ ముసాయిదాను ఆమోదించగా, సర్వసభ్య సమావేశంలో ఆమోదించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి, మూసీ అభివృద్ధి, గృహనిర్మాణం తదితరవాటికి విడిగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని నిశ్చయించింది. ఈ క్రమంలోనే బల్దియా బడ్జెట్ నుంచి వాటిని మినహాయించాలని సూచించింది. దీంతో అధికారులు స్థాయీసంఘం ఆమోదించిన రూ. 13150బడ్జెట్ అంచనాలను సవరిస్తూ రూ. 6083కోట్లతో అంచనాలు రూపొందించి వచ్చే స్థాయీసంఘంలో ప్రతిపాదిస్తున్నారు.



త్యాగరాయగానసభ: త్యాగరాయగానసభలో రాగరాగిణి సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య డాక్టర్ ఎన్.గోపీకి సాహితీ పురస్కారాన్ని ప్రముఖ సంపాదకులు పొత్తూరి వెంకటేశ్వరరావు గురువారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.


6న క్రైస్తవుల ఉచిత వివాహ పరిచయ వేదిక

హిమాయత్‌నగర్ : క్రైస్తవుల కోసం శనివారం సికింద్రాబాద్‌లోని వైఎంసీఏ ఎగ్జిబిషన్ హాల్‌లో ఉ..9 గంటల నుంచి ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఇండియన్ క్రిస్టియన్ మాట్రిమోనీ సీఈవో అబ్రహం తెలిపారు. 7 వేల పై చిలుకు వధూవరుల ఫొటోలు, వివరాలు ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8885479555 నెంబర్ సంప్రదించాలని కోరారు.

ఈసీఐఎల్‌ను సందర్శించిన ఎన్నికల అధికారి

చర్లపల్లి: ఈసీఐఎల్‌ను కేంద్ర ఎన్నికల అధికారి సునిల్ ఆరోరా సందర్శించారు. బుధవారం పరిశ్రమకు చెరుకున్న ఎన్నికల అధికారి సునిల్ అరోరా, రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీఈఓ అనూప్ సింగ్ ఓటింగ్ మిషన్లను, గత సెప్టెంబర్‌లో గుజరాత్‌కు పంపించిన ఓటర్ వెరిఫైబల్ పేపర్ ఆడిట్ ట్రైల్(వీవీపీఏటీ) పనితీరును అడిగి తెలుసుకున్నారు. వెంట ఈసీఐఎల్ సీఎండీ దేబాశీష్‌దాసు, ఈసీఐఎల్ పర్సనల్ డైరెక్టర్ వీఎస్.బాబు, జనరల్ మేనేజర్ అనురాగ్ ఉన్నారు.

ఎయిర్‌పోర్టులో 353 గ్రాముల బంగారం పట్టివేత



శంషాబాద్, జనవరి 4: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గురువారం రాత్రి కస్టమ్స్ అధికారులు ఓ వ్యక్తి నుంచి స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. జెడ్డా నుంచి హైదరాబాద్‌కు సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం ఎస్‌వి 744లో వచ్చిన వ్యక్తి తాను వేసుకున్నలో దుస్తుల్లో ప్రత్యేక పాకెట్ ఏర్పాటు చేసి 6 బంగారు కడ్డీలను తీసుకొచ్చినట్లు గుర్తించారు. రూ.10,69,590 లక్షల విలువ చేసే 353 గ్రాములు స్వాధీనం చేసుకున్నామన్నారు.

అయ్యప్పమాల వేసుకున్నందుకు..

-యూనిఫాం, షూతోనే రావాలని స్కూల్ యాజమాన్యం హుకుం

- పరీక్షల వేళ కండువా పైనా అభ్యంతరం..



రాంనగర్,జనవరి 4: విద్యార్థి అయ్యప్పస్వామి మాల వేసుకున్నందుకు చిక్కడపల్లి బాపూనగర్‌కు చెందిన ఓ స్కూల్ యాజమాన్యం పరీక్ష రాయనివ్వలేదు. దీంతో అయ్యప్ప స్వాముల ఒత్తిడితో ఎట్టకేలకు పరీక్ష రాయనిచ్చారు. చిక్కడపల్లిలోని బాపూనగర్‌కు చెందిన న్యాయవాది రాజేందర్, సరితల కుమారుడు దవలేష్ సెయింట్ ఆడమ్స్ హైస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. పది రోజుల కింద అయ్యప్పమాల వేసుకుని రాగా పాఠశాలలోకి అనుమతించలేదు. తల్లిదండ్రులు విజ్ఞప్తి చేసినా వినలేదు. ఖచ్చితంగా యూని ఫాం,షూ వేసి పంపాలని సూచించారు. దీంతో యూనిఫాం, షూ వేసుకొని స్కూల్ కు వెళ్లాడు. మంగళవారం నుంచి పరీక్షలు జరుగుతుండగా బుధవారం పైన వేసుకుని వస్తున్న కండువా కూడా తీసెయ్యాలని చెప్పారు. దీంతో గురువారం దవలేష్ చిన్నాన్న, ఆతని మిత్రుడు వెళ్లగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అందుబాటులో లేరు. టీచర్లు ఉండడంతో వారితో మాట్లాడి పరీక్ష రాసేలా చేశారు.



గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఎల్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సోదరుడు ఎస్. కృష్ణ



శాసన మండలి ఆవరణలో గురువారం గౌడకంఠమ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మండలి చైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, గౌడ కంఠమ్ ఎడిటర్ నోముల సిద్ధయ్యగౌడ్. ఈ కార్యక్రమంలో నోముల మల్లేష్‌గౌడ్, మనోజ్‌గౌడ్, కాసుల మహేష్‌గౌడ్, వినయ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, వల్లందాసు బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు - సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ



తెలంగాణ హాకీ జట్టు కెప్టెన్ వివేక్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: జాతీయ హాకీ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ జట్టు కెప్టెన్‌గా ఆర్.వివేక్ నాయకత్వం వహిస్తారని తెలంగాణ హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముఖేష్ ప్రకటించారు. జట్టులో ఏ.అశోక్ కుమార్, పి.శ్రీనివాస్, వై.శేఖర్, బి.రానా కృష్ణ, బి.ఆరవింద్, బి.సాయి వినీత్, కె.ప్రసాద్, జి.సాయికుమార్, బి.అభిమణ్యు యాదవ్, ఎం.అజర్, పి.సనీ, అరవింద్, రమేష్,ఎం.వినీత్, జే.రాజేశ్‌లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కోచ్‌గా సంజయ్ కుమార్ నియమితులైయ్యారు. తెలంగాణ జట్టు లోగోను తెలంగాణ హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముఖేష్ ఆవిష్కరించారు.

రవీంద్రభారతి : ప్రఖ్యాత సినీ దర్శకులు ఎ.కోదండరామిరెడ్డిని ఘనంగా సత్కరించి శోభన్ బాబు 'సిల్వర్ కౌన్', జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. రవీంద్రభారతిలో గురువారం రాత్రి శృతిలయ, సీల్‌వెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నట భూషణ శోభన్ బాబు జన్మదిన వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. మండలి అధ్యక్షులు కె.స్వామిగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అలాగే లయన్ అరికెపూడి విజ యకుమార్‌ను ఘనంగా సత్కరించి 'ఇండియా ప్రైడ్ 'పుర స్కారం, కొండూరు హరినాథరెడ్డికి 'సేవా సామ్రాట్'పురస్కారం ప్రదానంచేశారు. ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, స్నేహ టి.వి. చైర్మన్ శివభాగ్యారావు, సామాజిక వేత్త జె.బి.రాజు,న్యాయవాది టి.రాజశేఖర్,శృతిలయ చైర్మన్ ఆర్.ఎన్.సింగ్ తదితరులు పాల్గొన్నారు.





నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో: హైదరాబాద్ ఆర్ట్ ప్రియుల్ని అలరించే కృష్ణాకృతి ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్ట్ గురువారం ప్రారంభమైంది. తొలి రోజు వేడుక చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, జర్మన్ సాంస్కృతిక కేంద్రం గోతే జంత్రం, కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో చారిత్రకమైన భౌగోళిక పటాల ప్రదర్శనతో ఆరంభమైంది. అరుదైన మ్యాప్స్‌ను సేకరించి, భద్రపరిచిన ప్రశాంత్ లహోటి ఈ ప్రదర్శనలో నిజాం కాలపు మ్యాప్‌లు 70కి పైగా ప్రదర్శించారు. మ్యాప్ల రూపకల్పనకు ఉప యోగించే వస్తువులను ఈ ప్రదర్శనలో చూడవచ్చు. సర్వే, మ్యాపింగ్, కార్టోగ్రఫీ ప్రక్రియకు సంబంధించి విశేషాలతో మూడు గ్యాలరీల్లోని ప్రదర్శన ఆకట్టుకుంటోంది. భూగోళశాస్త్ర విద్యార్థులకు ఈ ప్రదర్శన అవగాహనపెంపొందించేందిగా ఉంది.



రవీంద్రభారతి, నమస్తే తెలంగాణ : రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అభినందన ఆధ్వర్యంలో మాదిరాజు రామ కోటేశ్వరరావు రచించిన స్వీయచరిత్ర-అభ్యుదయ తెలంగాణ చరిత్రాంశములు' పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు నందిని సిధారెడ్డి ఆవి ష్కరించారు. సాహిత్య అకాడమీ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఈ పుస్తకాన్ని ప్రచురించిందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ సి.పి.ఆర్.ఓ. వనం జ్వాలా నరసిం హారావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్‌రావు మాదిరాజు కోటేశ్వరరావు మనుమలు మాదిరాజు కృష్ణారావు, ఫనిశంకర్ అతిథులుగా పాల్గొని అభినందనలు తెలియజేశారు. డా. అభినందన భవానీ స్వాగతం పలుకుతూ కార్యక్రమ నేపథ్యాన్ని వివరించారు.



ఖైరతాబాద్: తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆర్. గోవర్ధన్, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలుకల రామకృష్ణా రెడ్డిల సంతాప సభ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సభకు అసోసియేషన్ అధ్యక్షులు టి. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ముఖ్యఅథిగా హాజరై మాట్లాడుతూ మృతిచెందిన గోవర్ధన్, రామకృష్ణారెడ్డి కుటుంబాలకు తక్షణ సాయంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేస్తామని, నెలకు రూ.3వేల చొప్పున వారికి కుటుంబానికి పింఛన్ ఇస్తామని, పిల్లలు ఉంటే అదనంగా మరో వెయ్యి రూపాయలు, ఆడపిల్లల పెళ్లికి రూ.3లక్షల వరకు అందచేస్తామన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామకృష్ణారెడ్డికి కార్మిక శాఖ ద్వారా రూ.5లక్షలు మంజూరు చేయిస్తామన్నారు. టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెరవికుమార్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు.

కర్కాటకం : ఇతరులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాట తీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తా రు. మాట విషయంలో జాగ్రత్త అవసరం.

తుల :ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తా యి. స్థిరాస్థి వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చు లు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు. ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

మకరం : పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాటవిషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్ర యాణంలో జాగ్రత్త అవసరం. పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

బోరబండ ప్రధాన రహదారి విస్తరణ దిశగా అడుగులు



బల్దియా ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బోరబండ రోడ్డు విస్తరణ గురించి ఏర్పాటు చేసిన అత్యవసర మావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ బాబా

బల్దియా ఉన్నతాధికారులతో డిప్యూటీమేయర్ అత్యవసర సమావేశం

ఎర్రగడ్డ,(నమస్తే తెలంగాణ): బోరబండ వాసులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య దూరం కాబోతున్నది. డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్ చొరవతో ఇరుగ్గా ఉన్న బోరబండ, సైట్-3 ప్రధాన రహదారి విస్తరణకు త్వరలో నోచుకోబోతున్నది. ఈ రోడ్డు విస్తరణ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న డిప్యూటీమేయర్ సంబంధిత ఉన్నతాధికారులతో గురువారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణకు సంబంధించి నియమావళిని ఇదివరకే రూపొందించటం జరిగిందని డిప్యూటీమేయర్ వివరించారు. రోడ్డునకు ఇరువైపులా ఉంటున్న వ్యాపారులు, ఇతరులు విస్తరణకు పూర్తి సహకారాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆస్తులను కోల్పోతున్న వారికి పరిహారంగా ఇచ్చేందుకు చెక్కులను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారులతో రోడ్డు విస్తరణ అంశంపై ప్రత్యేక అత్యవసర సమావేశాన్ని డిప్యూటీమేయర్ జరపటం విశేషం.



సావిత్రిబాయి ఫులే జయంతిని పురస్కరించుకుని యూసుఫ్‌గూడ డివిజన్ వార్డుకమిటీ సభ్యురాలు గీతాగౌడ్‌ను ఓ సంస్థ సంఘసేవకురాలు అవార్డును అందజేసింది. జూబ్లీహిల్స్‌లోని క్యాంప్ కార్యాలయంలో గీతాగౌడ్‌ను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ సన్మానించారు. డివిజన్ అధ్యక్షుడు బస్వరాజ్, కార్యదర్శి నర్సింగ్‌దాస్, వార్డు కమిటీ, ఏరియా సభ ప్రతినిధులు పాల్గొన్నారు. -(ఎర్రగడ్డ)

దేశాభ్యున్నతికి విద్యార్థులు పట్టుకొమ్మలు

హిమాయత్‌నగర్: దేశాభ్యున్నతికి విద్యార్థులు పట్టుకొమ్మలాంటి వారని ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. కేశవ్ మెమోరియల్ హైస్కూల్ 45 వార్షికోత్సవ వేడుకలు గురువారం హిమాయత్‌నగర్‌లోని స్కూల్ ఆవరణంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహ్మారెడ్డి, ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ విద్యా సంస్థను స్థాపించడం జరిగిందని, విద్యార్థులు బాల్యం నుంచే దేశభక్తి, దైవభక్తి, విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టు కున్నాయి.

సీఆర్‌ఎస్ మెట్ల నిర్మాణ పనుల పరిశీలన



సీఆర్‌ఎస్ మెట్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నేతలు

ఎర్రగడ్డ, జనవరి 4(నమస్తే తెలంగాణ): రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్ నగర్‌లోని వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి వీలు పడకపోవటంతో బల్దియా ఇటీవల సీఆర్‌ఎస్ మెట్ల నిర్మాణాన్ని చేపట్టింది. సదరు పనులను కార్పొరేటర్ ఎంఏ షఫీ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. మెట్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ఇరు ప్రాంతాల వాళ్ల రాకపోకలకు మెట్లను అందుబాటులోకి తేవాలని అక్కడున్న బల్దియా సిబ్బందికి సూచించారు. టీఆర్‌ఎస్ నేతలు ఇక్బాల్, హబీబ్‌ఆలం, సమద్, ముబిన్, పాషా, ముఖీం పాల్గొన్నారు.

మధురానగర్ పార్కును సందర్శించిన కిలారి



పార్కును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కిలారి మనోహర్

షేక్‌పేట: పార్కుకు వచ్చే సందర్శులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ కిలారి మనోహర్ మున్సిపల్ డీఈ రవూఫ్‌ను కోరారు. ఈ మేరకు గురువారం వెంగళరావునగర్ డివిజన్‌లోని మధురానగర్ పార్కును సందర్శించి, పార్కులో దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్, గ్రిల్స్, బెంచీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సేద తీర్చుకునేందుకు పార్కుకు వచ్చే వారందరి కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ క్రమంలో కొంత మంది వ్యాయామం, వాకింగ్, జాకింగ్‌కు వచ్చే వారికి వాకింగ్ ట్రాక్ బాగు చేస్తామని కాలనీ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రవూఫ్, ఏఈ జమీల్, వార్డు మెంబర్లు శంకర్ ముదిరాజ్, రవి, సాంబయ్య , తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్ల ముందు ముగ్గులు

షేక్‌పేట: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ నెల 4వ తేది నుంచి 61 రోజుల పాటు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని పారుశుధ్య అధికారి డాక్టర్ రవికాంత్ అన్నారు. ఈమేరకు గురువారం ఆయన మాట్లాడుతూ...ఈ నెల 8వ తేది పరిసరాల పరిశుభ్రతలో భాగంగా షేక్‌పేట, వెంగళరావునగర్, శ్రీనగర్‌కాలనీలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న టాయిలెట్ల ముందు, ఖాళీ స్థలాల్లో రంగు రంగుల ముగ్గులు వేస్తూ బహిరంగ మల మూత్ర విసర్జన చేయడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ క్రమంలో వృథాగా ఇండల్లో నుంచి వెలువడే తడి పొడి చెత్తను చెత్త డబ్బాల్లోనే వేసి మన నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అకారణంగా దాడికి దిగడంతో పాటు బీభత్సం సృష్టించిన వ్యక్తులపై కేసు

బంజారాహిల్స్, జనవరి 4(నమస్తే తెలంగాణ): అకారణంగా దాడికి పాల్పడడంతో పాటు ఇంట్లో ప్రవేశించి బీభత్సం సృష్టించిన వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్ సమీపంలోని గుడిసెల్లో నివాసం ఉంటున్న యు.అంజమ్మ అనే మహిళ తన బాబాయి మల్లేష్‌తో కలిసి రోడ్డు దాటుతుండగా శ్రీరాంనగర్ నుంచి కారులో వచ్చిన షంషూ, ఖైసర్, కరీం, ఖుర్షీద్ తదితర వ్యక్తులు కారు దిగి అంజమ్మపై దాడికి దిగారు. దీన్ని గమనించిన ఉపేంద్ర, లక్ష్మీ అనే వ్యక్తులు అడ్డురాగా వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. దాంతో అంజమ్మ పక్కనే ఉన్న తండ్రి ఉప్పలయ్య ఇంట్లోకి పరిగెత్తింది. అక్కడికి కూడా వచ్చిన షంషూ తదితరులు ఇంట్లోకి వచ్చి బీభత్సం సృష్టించారు. గుడిసెపై ఉన్న రేకులను పగలగొట్టడంతో పాటు అడ్డుకున్న వారిని చితకబాదారు. మహిళ అని చూడకుండా తనపై అసభ్యకరంగా ప్రవర్తించారంటూ బాధితురాలు అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో నిందితులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

టీఆర్‌ఎస్ మహిళా నేతకు సావిత్రీ బాయి పూలే అవార్డు



తుల ఉమ నుంచి అవార్డు అందుకుంటున్న నాగమణి

ఖైరతాబాద్: సావిత్రీబాయిపూలే 187వ జయంతి సందర్భంగా శ్రీనగర్ కాలనీకి చెందిన టీఆర్‌ఎస్ మహిళా నేత ఎర్రం నాగమణి సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయిపూలే ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో నాగమణి జెడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ చేతుల మీదుగా అందుకున్నారు.

పాత బస్తీకి మెట్రోతోనే అభివృద్ధి సాధ్యం

ఖైరతాబాద్: పాత బస్తీలో మెట్రో రైలు పరుగులు పెడితేనే ఆ ప్రాంతం అభివృద్ధి పదంలో పయనిస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ అన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో రైల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 'మెట్రో రైలు కోసం ఉద్యమిద్దాం..పాత నగర అభివృద్ధికి బాటలు వేద్దాం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి సీపీఐ నగర కార్యదర్శి ఈటీ నరసింహ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ పాత బస్తీ మరో రాష్ట్రంగా మారిందని, అక్కడ ఓవైసీ, అతని కుటుంబ సభ్యుల పాలన కొనసాగుతోందన్నారు.రాష్ట్రంలోని అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధులు, ఎంఐఎం పార్టీలోని కొందరు నేతలు సైతం మెట్రో అవసరమని అంటున్నారని, అయితే ఓవైసీ కుటుంబ మాత్రం అందుకు నిరాకరిస్తోందన్నారు. ఇటీవల తాను మెట్రో ప్రయాణించానని, ప్రజలు ఆ రైలులో వెళ్లడంతో ఎంతో సంతోషంగా ఉన్నారని,కానీ పాత బస్తీ ప్రజలకు ఆ సంతోషం లేకుండా పోయిందన్నారు. బంగారు తెలంగాణ లో ఓల్డ్ సిటీ కూడా భాగమేనని భావించాలని, రాష్ట్రంలో ఆ ప్రాంతం కూడా భాగమేనని గ్రహించాలన్నారు. ప్రభు త్వం అక్కడ మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటే జేఏసీగా మద్దతునిస్తామన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు రషీద్ శ రీఫ్ మాట్లాడుతూ పాత బస్తీలో మెట్రో రైలును ప్రారంభించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో ఎవరి ఒత్తిడి లేదని, పాతబస్తీలో తప్పకుండా మెట్రో పరుగులు పెడుతుందన్నారు.సమావేశంలో కాంగ్రెస్ నేత వి. హన్మంత రావు, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, బీజేపీ నాయకులు అలే భాస్కర్, పాశం సురేందర్, కాంగ్రెస్, సీపీఎం నాయకులు సోమయ్య, టీజేఏసీ నగర కన్వీనర్ సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

ఎంజీబీఎస్‌లో శునకాల మాక్‌డ్రిల్





సుల్తాన్‌బజార్: నేర పరిశోధనలో పోలీస్ శునకాల పాత్ర కీలకమని ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ డీఎస్పీ సదానందరెడ్డి అన్నారు. గురువారం మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లో శిక్షణ పొందుతున్న 71 శునకాలతో మాక్‌డ్రిల్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి వాటితో పలు రకాల విన్యాసాలు చేయించారు. వాటికి శిక్షణ ఇస్తున్న పోలీసులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషాలలో ఇచ్చిన ఆజ్ఞలను అవి అనుసరించి అబ్బురపర్చాయి. అనంతరం ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫారాల వద్ద ప్రయాణీకుల లగేజీలను తనిఖీ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సదానందరెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల వయస్సులో ఉన్న పప్పీలను ఎంపిక చేసి వాటికి నెలల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు.

ఇప్పటివరకు 450 శునకాలకు శిక్షణ ఇచ్చామని, వాటిలో 71 పప్పీల వయస్సు ఏడు నెలలకు చేరుకుందన్నారు. ఎనిమిదవ నెల నుండి అవి పూర్తి స్థాయిలో పని చేసి నేర దర్యాప్తులో పోలీసులకు ఉపయోగపడ్తాయన్నారు.వీటిని ఎక్స్‌ప్లోజివ్, నార్కోటిక్, అసాల్ట్ తదితర విభాలలో పని చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ శునకాలకు 9 యేండ్ల వయ సు వచ్చే వరకు విధి నిర్వహణలో పోలీసులకు సహకరిస్తాయని చెప్పారు. నిత్యం వీటిని పశు సంవర్ధకశాఖ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వాటి శరీరం 101 డిగ్రీల ఫారన్‌హీట్ కంటే అధికంగా ఉంటే అవి అనారోగ్యంతో ఉన్నట్లు గుర్తించి వాటికి వైద్య చికిత్సలు నిర్వహిస్తామన్నారు. శిక్షణలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో, శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాక్‌డ్రిల్ చేపడతామని చెప్పారు. బాంబు పేలుళ్లు , ఇతరత్రా ప్రమాదాలలో పని చేసే సమయంలో మనుషులలో ప్రాణభయం ఉంటుందని, అటువంటి సమయాలలో ఇవి పోలీసులు ఇచ్చే ఆజ్ఞలను అర్థం చేసుకుని పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఆర్టీసి అధికారులు రాఘవేందర్‌రెడ్డి, సీ చంద్రశేఖర్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలను ప్రోత్సహించాలి

- మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి



గ్రేటర్ నోయిడాలోని బెన్నెట్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకబృందంతో ఎంపీ మల్లారెడ్డి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : మనదేశం అన్ని రంగాల్లో పురోగతి చెందుతుందని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి అన్నారు. మరింతగా ముందుకెళ్లాలంటే ఇంజినీరింగ్ సహా ఇతర రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. గురువారం గ్రేటర్ నోయిడాలోని బెన్నెట్ విశ్వవిద్యాలయంలో ట్రాన్స్‌ఫార్మేషన్ ఇన్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్‌పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు నగరానికి చెందిన మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ అధ్యాపక బృంధం పాల్గొన్నది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందంతో పాటు ఎంపీ మల్లారెడ్డి సైతం సందర్శించి అక్కడికి విచ్చేసిన విదేశీ ప్రతినిధులతో చర్చించారు. యూజీసీ మాజీ చైర్మన్ వీఎస్ చౌహన్‌తో చర్చించిన ఆయన నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యనందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో సంప్రదింపులు జరిపారు. మల్లా రెడ్డి ఇంజి నీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సుధాకర్‌రెడ్డిని సదస్సులో ప్రభావశీలియైన నాయకుడిగా గుర్తించి సన్మా నించారు. సుధాకర్‌రెడ్డికి అభినందనలు తెలిపిన మల్లారెడ్డి ఇదే స్ఫూర్తిగా కొనసాగించాలని సూచించారు. కళాశాలకు చెందిన 8 మంది అధ్యాపక బృందం వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను సమర్పించారు. డా. రాజేశ్వర్‌రావు, డా. ధనుంజయ్, డా.కణ్ణన్, వంశీకృష్ణలతో కూడిన బృందం సదస్సులో పాల్గొన్నది.



నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: హైదరాబాద్ జిల్లా పరిధిలో గుడుంబా నివారణలో సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డా.అకున్‌సభర్వాల్ అన్నారు. గురువారం నాంపల్లి, ఆబ్కారీ భవన్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉత్తమ ప్రతిభ, ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్యఅథితిగా విచ్చేశారు. గుడుంబా రహిత నగరంగా ప్రకటించిన తరువాత కూడా గుడుంబా వ్యాపారులపై నిఘా పెడుతూ వృత్తిపరంగా ప్రతిభ కనబర్చిన హైదరాబాద్ ఈఎస్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కంచర్ల కరుణారెడ్డి, ఎస్‌ఐలు డి.శంకర్, జి.యాదయ్యా, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాష్, రాకేష్, రాజులకు అవార్డులను అందచేశారు.

అంధులను ఆదుకోవడం సమాజ బాధ్యత

త్రిదండి చినజీయర్‌స్వామి



ప్రసంగిస్తున్న చినజీయర్ స్వామి, చిత్రంలో ఆహోబిలం జీయర్‌స్వామి

సైదాబాద్ (నమస్తే తెలంగాణ): సమాజానికి రుణపడి జీవిస్తున్న మనుషులందరూ సమాజ సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని త్రిదండి చినజీయర్‌స్వామి అన్నారు. గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ బీ- కాలనీ కోదండరామాలయంలో అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 209వ జయంతి ఉత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు ప్రసాధించిన జీవితంలో అంధులకు సేవ చేయటానికి శక్తిమేరకు ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలన్నారు. అంధత్వం శరీరానికి మాత్రమే కానీ మేధ స్సుకు కాదని, పట్టదలతో నిర్దిష్టమైన లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించవచ్చనని నేత్రాలయ విద్యార్థులు నిరూపిస్తున్నారని తెలిపారు. అహోబిలం జీయర్‌స్వామి మాట్లాడుతూ అంధులం కాము మేము ఆత్మవిశ్వాసం ఉన్న శూర్యులమని, కళ్లు ఉండి సమాజాన్ని చూడలేని వారే నిజమైన అంధులని సమాజాన్ని ప్రశ్నిస్తున్నారన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డు ప్రొఫెసర్ పురుషోత్తంరావు, వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ చైర్మన్,అష్టలక్ష్మీదేవాలయం ప్రతినిధి టి. రమేష్ గుప్త, జబర్దస్త్ టీవీ ఆర్టిస్ట్ రచ్చ రవి, శ్రీవేంకటేశ్వర కామర్స్ కాలేజ్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డిలు తదితరులు ప్రసంగించారు. అంతకు ముందు సైదాబాద్ రామాలయం నుంచి అంధ విద్యార్థినీ, విద్యార్థులు కోదండరామాలయం వరకు చేపట్టిన పాదయాత్రను డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ప్రారంభించారు.



తెలుగుయూనివర్సిటీ: కేవలం రెండు నిమిషాల వ్యవధిలో 300 వందల మంది విద్యార్థినీ, విద్యార్థులు షూలేస్‌లను క్రమపద్దతిలో కట్టుకొని హైరేంజ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం షామీర్‌పేటలో గల మాలిక్‌ఉన్నత పాఠశాలలో షూలేస్‌లను క్రమపద్ధతిలో విప్ప డానికి అనూకూలంగా ఉండేల కట్టుకొనే విధానంలో రికార్డు కోసం విద్యార్థులు ప్రయత్నించి హైరేంజ్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్‌ను సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అందుకున్నారు. కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు సుమన్ పల్లె, సీఈఓ శ్రీకాంత్, లిమ్మ బిందు పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ వాహెద్‌కు సర్టిఫికేట్‌ను అందజేశారు.



నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో: పిల్లలకు నచ్చే అమ్యూజ్‌మెంట్‌పార్క్, యువతను కట్టిపడేసే సాహస విన్యాసాలు, గృహిణుల కోసం షాపింగ్, ఇంటిల్లిపాదికీ కావాల్సిన కమ్మని విందుతో పక్కా హైదరాబాద్ ఆకట్టుకుంటోంది. నైట్ ఔట్ కోరుకునే ఫ్యామిలీలకు నెక్లస్ రోడ్‌లోని ఈ ప్రదర్శన మంచి ఛాయిస్. పక్షం రోజులక్రితం ప్రారంభమైన ఈ ప్రదర్శనలో 200కు పైగాస్టాల్స్ ఉన్నాయి. తినుబండారాలు, ఆటవస్తువులు, అలంకరణ సామాగ్రి మొదలైనవి షాపింగ్ చేయొచ్చు. ఈ ప్రదర్శన ఈ నెల 9న ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం వేళ పిల్లల కేరింతలు, పెద్దల ఆటపాటలతో ఉత్సాహవంతంగా సాగుతున్న ఈ ప్రదర్శనను మీరూ ఓసారి సందర్శించండి.



తార్నాక: మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దాసరి రాజవరప్రసాద్‌రావు సీఎం కేసీఆర్ జన్మదిన తేదీ, మాసం, ఏడాది(17-02-54) నంబర్స్ వివరాలతో కూడిన కరెన్సీ నోట్స్‌ని సేకరించారు. సేకరించిన దానిలో రూ.1,2,5,10,20,50, తోపాటు 100 రూపాయాల నోట్లపైన ఆ నోట్ సీరియల్ నెంబర్ కేసీఆర్ జన్మదినోత్సవం ఒకటిగా ఉండడం ప్రత్యేకత. అలాగే 193 దేశాలకు చెందిన నాణాలతో పాటు చరిత్రకు సంబంధిత పురాతన పుస్తకాలు, పూర్వపు తాళ్లపత్రాలు, వివిధ రకాల వస్తువులను ఒక అరుదైన సేకరణగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సంస్థ వ్యవస్థాపకులు డా.చింతపట్ల వెంకటాచారి గుర్తించారు. దీంతో హైదరాబాద్ లాలాపేటలోని సంస్థ కార్యాలయంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేసి, రికార్డు పత్రాన్ని అందజేశారు.

నాలా విస్తరణ పనులు పరిశీలన

ఇందిరానగర్‌కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ హేమ



ఇందిరానగర్ కాలనీలో నాయకులతో కలిసి నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సీతాపల్‌మండి, జనవరి4: సీతాఫల్‌మండి డివిజన్‌ను సమస్యల రహిత డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. గురువారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌కాలనీలో నాయకులతో కలిసి పర్యటించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ మధ్య కాలంలో చేపట్టిన నాలా విస్తరణ పనులను పరిశీలించారు. తవ్వకాలు జరిపిన చోట్లు ప్రమాదకరంగా మారాయని, పక్కనే స్కూల్ ఉండటంతో సరైన సూచికల బోర్డు పనులు జరుగుతున్నందున ప్రమాద హెచ్చరికల బోర్డులు సంబంధిత అధికారులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. నాలా విస్తరణ పనులు ఎలా జరుగుతున్నాయో అక్కడే ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాలా విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నాలా విస్తరణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతతో చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాన్నారు, పనులు జరుగుతున్నప్పుడు స్థానికులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి సమస్యలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కరాటే రాజు, గోపాలకృష్ణ, జలంధర్‌రెడ్డి, చందు, గౌస్, రవీందర్‌సాగర్, సాయియాదవ్ స్థానికులు పాల్గొన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పద్మారావు

సికింద్రాబాద్, జనవరి4 (నమస్తేతెలంగాణ): సికింద్రాబాద్ గౌడ సంఘం క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి. పద్మారావు ఆవిష్కరించారు. సికింద్రాబాద్‌లోని ఆయన నివాసం వద్ద గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గంగాపురం ఆంజనేయులు గౌడ్, దుబ్బాక రాజేశ్వర్‌గౌడ్, ఖుషికుమార్, శ్రీనివాస్‌గౌడ్, హన్మంత్‌గౌడ్, బాలరాజు, కుప్ప శ్రీనివాస్, భిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

చించెట్టి యాదగిరికి తెలుగులో డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగంలో చించెట్టి యాదగిరి డాక్టరేట్ సాధించారు. డాక్టర్ సాగి కమలాకరశర్మ పర్యవేక్షణలో 'ఆచార్య రవ్వా శ్రీహరి తెలుగు రచనలు – సమగ్ర పరిశీలన' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీని ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్హాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన యాదగిరి ఓయూ నుంచి ఇప్పటికే అయిదు విభాగాలలో పీజీ పూర్తి చేశారు. ఆయన రూపొందించిన పరిశోధనా పత్రాలు దాదాపు పదిహేనుకుపైగా వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

అయ్యప్ప స్వాములకు దుప్పట్లు పంపిణీ



అయ్యప్పస్వాములకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాగులూరి సాయిబాబా

సికింద్రాబాద్, జనవరి౪ (నమస్తేతెలంగాణ): ప్రముఖ పారిశ్రామికవేత్త, టీఆర్ఎస్ నాయకుడు నాగులూరి సాయిబాబా అయ్యప్పస్వాములకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. చిలకలగూడలోని ఆయన నివాసం వద్ద గురువారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతియేడు అయ్యప్పస్వాములకు ఉచితంగా అందజేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి కుప్ప శ్రీనివాస్‌గౌడ్, రవిశంకర్, మహేష్, శ్రీహరి, కృష్ణ, రాము, రాంచందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ముందు పొంగిపొర్లుతున్న మురుగునీరు





అడ్డగుట్ట, జనవరి 4: అడ్డగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు డ్రైనేజీ గత నెల రోజులుగా పొంగిపొర్లుతున్నది. అధికారులు పది రోజుల క్రితం తాత్కాలిక మరమ్మతులను నిర్వహించిన సమస్య మాత్రం గతంలో ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. మ్యాన్‌హోల్ నుంచి వెలువడే దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని, రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సివస్తున్నదని ఉపాధ్యయులు, స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని వారు కోరుతున్నారు.

బీజేపీ యువమోర్చా నగర కార్యవర్గ సభ్యుడిగా శివాజి నియామకం



అడ్డగుట్ట, జనవరి 4: బీజేపీ యువమోర్చా నగర కార్యవర్గ సభ్యుడిగా శివాజి నియామకమయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని పార్టీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంచందర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి అన్నివిధాలుగా కృసి చేస్తానని, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు జి. నరేందర్, సీహెచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'బీపీఈడీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ) విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఓయూ వీసీ లాడ్జి ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ బీపీఈడీ కోర్సు రెండేళ్లలో పూర్తి కావాల్సి ఉండగా ఓయూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సకాలంలో సెమిస్టర్స్ నిర్వహించకపోవడం వలన సరైన సమయంలో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో సర్టిఫికెట్లు అందకపోవడంతో విద్యాసంవత్సరం కోల్పోతుండడంతో పాటు ఉద్యోగ అవకాశాలు నష్టపోతున్నారని వాపోయారు. టీఎస్‌పీఈసెట్‌ను మే నెలలో నిర్వహించి జూన్, జూలైలో తరగతులు ప్రారంభిస్తే విద్యార్థులకు నష్టం జరుగకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బీపీఈడీ చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చిన అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సాయిబాబా ఆలయంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

ఆలయం నుంచి తన నివాసం వరకు భారీ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

మారేడ్‌పల్లి, జనవరి 4: మారేడ్‌పల్లిలోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నివాసం గురువారం సందడిగా మారింది. చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు టీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం మారేడ్‌పల్లిలోని సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ర్యాలీగా తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు ర్యాలీలో ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్, కిరణ్, పెంటా శ్రీహరి, సుజన్‌ముదిరాజ్, రాంమోహన్, శ్రీధర్‌చారి పాల్గొన్నారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడాలి

కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి



గడీస్కూల్ సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం. ప్రతాప్‌రెడ్డి

తార్నాక, జనవరి4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యా సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తార్నాక డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి, లాలాపేట గడీ హైస్కూల్ హెచ్‌ఎం. ప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం లాలాపేటలోని గడీ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్యను అమలు చేసిందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంగా మారనుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సునీల్‌ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, మల్లేశం, ప్రమీళారాణి డీఐఓఎస్ జె.ప్రసన్న, సీనియర్ అధ్యాపకురాలు ప్రసన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కారం



మారేడ్‌పల్లి, జనవరి 4: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను గురువారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఉద్యమకారులు బొట్టు ప్రభాకర్, శర్విన్, పెంటా శ్రీహరి, పెద్దాల నర్సింహ, కిరణ్ ఉన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడ్‌పల్లి, జనవరి 4: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం మోండా డివిజన్ పరిధిలోని బోయిగూడ సాయిబాబా ఆలయం వద్ద రూ.64 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ఆకుల రూప, బన్సీలాల్‌పేట కార్పొరేటర్ హేమలతతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నాని చెప్పారు. డివిజన్‌లో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు బీటీ, సీసీ రోడ్ల ఏర్పాటు, తాగునీరు, డ్రై నేజీ పైప్‌లైన్ ఏర్పాటు, పార్కుల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ శైలజ, ఈఈ సురేష్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్, ఏఈ సరళ, ఎస్ఈ అశ్విన్, వాటర్ వర్క్స్ డీజీఎం సునీల్, మేనేజర్ శీలారాణి, హర్టికల్చర్ ఆఫీసర్ మహేందర్, ఏఎంహెచ్ఓ వెంకటరమణ, ఎలక్ట్రికల్ ఏఈ ఉపేందర్, స్ట్రీట్‌లైట్ డీఈ మహేశ్వర్, టీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు ఆకుల రూప, హేమలత

యాదవ జాతీయ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మారేడ్‌పల్లి, జనవరి 4: జాతీయ యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను గురువారం పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు టి. వేణుగోపాల్‌యాదవ్, తలసాని శంకర్‌యాదవ్, గెజిటర్స్ ఆఫీసర్స్ సంఘం అధ్యక్షుడు ఎంబి కృష్ణయాదవ్ నాయకులు తలసాని ధ ర్మేంధర్‌యాదవ్, టి. అల్లం అంజయ్య యాదవ్, కొమ్ము ఉమాయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు టి. వేణుగోపాల్‌యాదవ్ మా ట్లాడుతూ...గొల్ల కురుమ యాదవ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. 1992 నుంచి యాదవుల కోసం భవనం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాలకు పలు విన్నవించుకున్నప్పటికి ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ యాదవుల సంక్షేమం, అభివృద్ది కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పది ఎకరాల్లో యాదవ సంక్షేమ భవన్ ఏర్పాటుతో పాటు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.



యాదవ జాతీయ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న గణపతి ఆలయం చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజ్, తదితరులు

మారేడ్‌పల్లి, జనవరి 4: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం సికింద్రాబాద్ గణపతి ఆలయం చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరా జ్, పలువురు టీఆర్ఎస్ నాయకులు పూలగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కంటోన్మెంట్ ఐదో వార్డు టీఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకుడు పెద్దాల నర్సింహ, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ శర్విన్, తదితరులు

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కో ఆప్షన్ సభ్యుడు నర్సింహ ముదిరాజ్



డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రూప

మారేడ్‌పల్లి, జనవరి 4: రెజిమెంటల్‌బజార్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ ఆకుల రూప, జీహెచ్ఎంసీ కో ఆప్షన్ సభ్యుడు సిఎన్. నర్సింహ ముదిరాజ్ అన్నారు. గురువారం రెజిమెంటల్‌బజార్‌లోని గురుద్వార మందిరం నుంచి గోల్డెన్ బేకరీ వరకు రూ. 47 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆకుల రూప, జీహెచ్ఎంసీ కో ఆప్షన్ సభ్యుడు సిఎన్. నర్సింహముదిరాజ్ మాట్లాడుతూ.. రెజిమెంటల్‌బజార్‌లో దీర్ఘాకాలికంగా స్థానిక ప్రజలు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నిధులు మంజూరు కావడంతో ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగిందని, ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి అయితే రెజిమెంటల్‌బజార్‌లో శాశ్వతంగా డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అమర్, వెంకట్, రఘు, రాము, రాజు, శ్రీనివాస్, శ్రీధర్‌చారి, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న గణపతి ఆలయం చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజ్, తదితరులు

రెజిమెంటల్‌బజార్‌లోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయం హుండీ ఆదాయం రూ. 52,465

మారేడ్‌పల్లి, జనవరి 4: రెజిమెంటల్‌బజార్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ ఈఓ సురేందర్, చైర్మన్ రాయి వెంకటేష్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పర్యావేక్షణలో40 రోజుల హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ద్వారా రూ. 52 వేల 465 రూపాయాల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాయి వెంకటేష్ మా ట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాలక మండలి సభ్యులందరి సమన్వయంతో అభివృద్ధికి పాటు పడనున్నట్లు చేప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు రాంమోహన్, సాయికిరణ్, భాగ్య, పెంటయ్య, కాశీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు లోక్‌నాథ్ తదితరులు

బొల్లారం, జనవరి 4: బొల్లారం కళాసీగూడ, బావన కాలనీలో తారురోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల వ్యయంతో బోర్డు సభ్యుడు లోక్‌నాథ్ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిసాలబజార్ బస్తీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. వార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బస్తీ, కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అధిక నిధులు కేటాయించి కాలనీలను మరింత మెరుగు పరుస్తానన్నారు. బస్తీలలో డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, అశోక్, రవికుమార్, శ్రీను, మురళి, మధుసుధన్‌రావు, రాజేష్, శివ, వెంకటరమణ పాల్గొన్నారు.

సూచిక బోర్డులు ప్రారంభం



మారేడ్‌పల్లి, జనవరి 4: న్యూ వాసవీనగర్ కాలనీలో ఇంటి నంబర్లు, కాలనీ పేర్లను తెలిపే బోర్డు ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ, చిత్రంలో కాలనీ సభ్యులు

ఘనంగా తిరుప్పావడ సేవ



విశేష అలంకరణతో
శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి

నేరేడ్‌మెట్, జనవరి 4 : ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఉదయం 30 కేజీల పులిహోరతో వేంకటేశ్వరస్వామి వారి రూపంతో విశేష అలంకరణలో దర్శనం ఇచ్చారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో విశేష పూజలు ఆనవాయితిగా జరగుతున్నాయని ఆలయ అర్చకులు ముడుంభై వేంకట రమణాచార్యులు, తులసి వేంకట రమణాచార్యులు అన్నారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ మేనేజర్ చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్ సంఢ్ర సుదాకర్ తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



నేరేడ్‌మెట్ చౌరస్తాలో
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడ్‌మెట్, జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కేశపాగ రాంచందర్ మాదిగ అన్నారు. ఈ మేరకు సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నేరేడ్‌మెట్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ జరిగితేనే మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకులు వినయ్‌మాదిగ, మంగని నరసింహ, యాదగిరి, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

గల్ఫర్ మోటార్‌తో డ్రైనేజీ కాలువల శుభ్రం



న్యూవిద్యానగర్ కాలనీలో డ్రైనేజీ
కాలువలను గల్ఫర్ మోటర్‌తో శుభ్రం చేస్తున్న సిబ్బంది

వినాయక్‌నగర్, జనవరి 4: రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు కథనానికి స్పందించిన మల్కాజిగిరి సర్కిల్ పారిశుధ్య విభాగం సిబ్బంది. డ్రైనేజీ మురికి నీరు వారం రోజులుగా కాలనీ రోడ్డుపై పారుతుందని గురువారం కథనం రావడంతో ఉదయాన్నే మల్కాజిగిరి డివిజన్ న్యూ విద్యానగర్‌కు సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారి రవీందర్, సానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు పారిశుధ్యకార్మికు వచ్చారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన అధికారి వెంటనే డ్రైనేజీ కాలువలను శుభ్రంచేసే గల్ఫర్ మోటారుతో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అవినీతి ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గౌతంనగర్, జనవరి4 : అవినీతి ఆరోపణలపై తనపై తప్పుడు కరపత్రాలను ప్రచురించిన వారిపై చర్యలు తీసుకొవాలని మల్కాజిగిరి పట్టణ ప్రణాళిక అధికారి(ఏసీపీ) నర్సింగ్‌రావు గురువారం మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిరాధారమైన ఆరోపణలు చేసినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మల్కాజిగిరి పీపుల్ వాయిస్‌తో కరపత్రం కోరియర్‌లో వచ్చిందని ఏసీపీ నర్సింగ్‌రావు తెలిపారు.కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.





మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట అందోళన చేస్తున్న వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు...
సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావుకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఆక్రమణల పేరిట తొలగింపుపై ఆందోళన

మల్కాజిగిరి, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఆక్రమణల పేరిట పుట్‌పాత్ వ్యాపారుల దుకాణ సముదాయలను తొలగించడం పట్ల గురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. మల్కాజిగిరి చౌరస్తా నుంచి, గీతానగర్ వరకు రోడ్డు ఆక్రమణల పేరుతో షెడ్డులను తొలగించడంతో టీఆర్ఎస్ నాయకులు, చిరు వ్యాపారులు నిరసన వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సమక్షంలో కాకుండా లెబర్ కాంట్రాక్టరే అధికారిగా మారి తొలగింపులు చేపట్టినట్లు ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావును

టౌన్‌ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు

కలిసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. లెబర్ కాంట్రాక్టర్ ముస్తాక్ అహ్మద్‌పై చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. అందోళన చేస్తున్న వారిని టౌన్ ప్లానింగ్ అధికారి సముదాయించి ఈ విషయమై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాగ ఆక్రమణల పేరిట దుకాణ సముదాయల షెడ్డులను తొలగించిన ముస్తాక్ అహ్మద్‌పై మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకే తొలగించాం

ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంపై దుకాణ సముదాయలను తొలగించినట్లు టౌన్‌ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావు తెలిపారు. కాగ లెబర్ కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని వివరించారు. చిరువ్యాపారులకు న్యాయం చేస్తామన్నారు. కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

- టౌన్ ప్లానింగ్ అధికారి-నర్సింగ్‌రావు

సుందరంగా తీర్చిదిద్దుతున్న పుట్‌పాత్‌లు



కృపాకాంప్లెక్స్ వద్ద పుట్‌పాత్ నిర్మాణపనులు చేస్తున్న సిబ్బంది

వినాయక్‌నగర్, జనవరి 4: పుట్‌పాత్‌లను సుంధరంగా తీర్చిదిద్దుతున్నారు మల్కాజిగిరి సర్కిల్ అధికారులు. గురువారం ఉదయం కృపాంప్లెక్స్ వద్ద పుట్‌పాత్‌ను అందమైన రాళ్ల పలకలను కార్మికులు ఏర్పాటు చేస్తున్నారు. సఫిల్‌గూడ నుంచి కృపాకాంప్లెక్స్ వరకు రూ.20లక్షలతో పుట్‌పాత్‌లను ఏర్పాటుచేస్తున్నారు. పుట్‌పాత్ నిర్మాణపనుల్లో నాణ్యతాలోపాలు జరుగకుండా పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

చర్లపల్లి పారిశ్రామికవాడలో ఉత్పత్తి వివరాల సేకరణ

మేడ్చల్ కలెక్టరేట్ : చర్లపల్లి పారిశ్రామిక వాడలో గల వివిధ పరిశ్రమల నుంచి ఉత్పత్తికి సంబంధించిన పూర్తి వివరాల సేకరణ ప్రక్రియను ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా సహాయ సంచాలకులు ఎస్ నరేందర్‌రాజు,డివిజనల్ డీవైఎస్ఓ ఎం శ్రీనివాస్‌లు ఓ ప్రకటనలో తెలిపారు.కాప్రా మండల పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవాడలో గుర్తించిన పరిశ్రమల నుంచి నెలవారీ ఉత్పత్తులు,పారిశ్రామిక రంగ వృద్ధి సూచికను అంచనా వేయడానికి ఉత్పత్తి గణాంకాలు ఉపయోగపడతాయని సీపీఓ సౌమ్య ఓ ప్రకటనలో సూచించారు.

శ్రీ షిర్డీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజులు అయిన సందర్భంగా ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, నెయ్యితో అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంతం రాంరెడ్డి, సభ్యులు కొంతం అంజిరెడ్డి, నర్సింహరెడ్డి, జి. ప్రభాకర్‌రెడ్డి, తల్లం కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి'

బోడుప్పల్ : చిన్నారుల్లో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జీవన నైపుణ్యం(లైఫ్‌స్కిల్) ఎంతగానో తోడ్పడుతుందని న్యూటన్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీలోని న్యూటన్ గ్రామర్ స్కూల్‌లో గురువారం జీవన నైపుణ్యం(లైఫ్ స్కిల్)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రూపొందించిన పలు నమూనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇగ్నిస్ మేనేజర్ డెంజిల్ జోసఫ్, ఇగ్నిస్ ట్రైనర్ మానల్ దోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజల్లో భక్తులు



అశోక్‌నగర్‌లో అయ్యప్పకు
పూజలు చేస్తున్న కార్పొరేటర్ సబితకిశోర్

వినాయక్‌నగర్, జనవరి 4: అయ్యప్పకు భక్తులు పూజలు చేస్తున్నారు. గురువారం ఉదయం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ అశోక్‌నగర్‌లోని మండపంలో అయ్యప్ప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సబితకిశోర్. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కిశోర్, బీఎన్ రమేష్, ప్రభాకర్, సత్యనారాయణ, నర్సింగరావు, పద్మవతి, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



హత్మహత్య చేసుకున్న అనూష

మేడ్చల్, నమస్తే తెలంగాణ: ఉరి వేసుకుని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌడవెల్లి గ్రామా నికి చెందిన భాగ్యలక్ష్మీ, రవీందర్ దంపతుల కూతురు అనూష (17) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవ త్సరం చదువుతున్నది. కాగ గత 15 రోజులుగా కళాశాలకు వెళ్లకుం డా ఆమె ఇంటివద్దే ఉంటుంది. తల్లిదండ్రులు బుధవారం ఉద యం ఇంటి నుంచి కంపనీకి పనికి వెళ్లి రాత్రి పొద్దు పోయాక ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చిన వారు చూడగా ఇంట్లోని ఓ గదిలో ఆ యువతి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉంది. అదే రాత్రి స్థానిక మెడి సిటి దవాఖానాకు తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవఖానాకు తరలించారు. ఫీజు కట్టలేదని తమ కూతురు కళాశాలకు వెళ్లడం లేదని, దీంతో ఆమే బాదపడుకుంటూ కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉందని కుటుంబ సభ్యులు వెళ్లడించారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాయుడు తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై గృహహింస కేసు నమోదు

ఘట్‌కేసర్ : అదనపుకట్నం కొరకు వేధింపులకు పాల్పడుతున్న భర్తపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ కుమ్మరిబస్తీలో నివాసం ఉంటున్న బి. కవిత (34) భర్త వెంకట రామకృష్ణతో పెద్దల సమక్షంలో 2012లో వివాహం జరిగింది. వివాహ సమయంలో అయిదు లక్షల కట్నంతో పాటు పది తులాల బంగారం, ఇతరత్రా వస్తు సామగ్రి ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం అయిన ఒక సంవత్సరం పాటు వీరి కాపురం సజావుగా సాగినట్లు పోలీసులు తెలిపారు. సంవత్సరం తర్వాత అదనంగా వరకట్నం తేవాలని నిత్యం వేధింపులకు పాల్పడటంతో పాటు బౌతికదాడులకు పాల్పడుతున్నట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భర్త పేట్టే వేధింపులకు ఆడపడుచులు రామేశ్వరీ, రమాదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మితో పాటు రామగౌడ్, రామ్‌గోపాల్‌లు మద్దతు తెలుపుతున్నట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. అదనపు కట్నం కొరకు వేధింపులకు పాల్పడుతున్న భర్తతో పాటు భర్త తరపు బంధువులపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరింది. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

గుడుంబా రహిత రాష్ట్రంగా ‘తెలంగాణ’

దుబ్బాక శంకర్‌కు మెమోంటోను అందజేసిన అకున్ సబర్వాల్

సైదాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): మలక్‌పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుండుబాను సమూలంగా నిర్మూలించటంలో విశేష పాత్ర పోషించిన మలక్‌పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ దుబ్బాక శంకర్‌కు రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్, జాయింట్ డైరెక్టర్ అజయ్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ హరికిషన్ మెమోంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. గురువారం నాంపల్లిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గుడంబా రహిత రాష్ట్రం తీర్చిదిద్దటానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇవ్వటంలో అందుకు కృషి చేసిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మలక్‌పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విశేష కృషిగాను దుబ్బాక శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దుబ్బాక శంకర్‌ను హైదరాబాద్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ సి. వివేకానందరెడ్డి, హైదరాబాద్ జిల్లా సూపరింటెండెంట్ దత్తరాజ్‌గౌడ్, మలక్‌పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేశ్వరరావు, ఎస్ఐ నరేష్, సిబ్బంది తదితరులు అభినందించారు.



మలక్‌పేట పోలీస్‌స్టేషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ దుబ్బాక శంకర్‌కు మెమోంటో, ప్రశంస పత్రాలను అందజేస్తున్న రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ తదితరులు

సింగరేణికాలనీ సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డికి వినతి



కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంగరేణికాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

సైదాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం డివిజన్ కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డిని కలిసి విన్నవించారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీ, వరదనీటి నాలా ఆధునీకరణ వంటి పనులు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు సామ సుందర్‌రెడ్డిలకు పుష్పగుచ్ఛాలను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణికాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్‌సీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు జీఎల్‌కె రెడ్డి, కోశాధికారి విజయ్‌కుమార్, సంయుక్తకార్యదర్శి సంతోషి, భూపతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఎంఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ బీఎంఎస్ అధ్యక్షుడు శంకర్, సౌత్ జోన్ అధ్యక్షుడు దిలీప్, నర్సింగ్‌రావు, శ్రీధర్, కొమ్ముల మైసయ్య, డి.నరేంధర్, ఏ.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.-చాదర్‌ఘట్



ధ్యానం, యోగాతో విద్యార్థుల్లో మేధోవికాసం కలుగుతుందని యోగాగురువు కోదాటి యశోధర్ అన్నారు. సీసీఎల్‌లో నెలరోజులుగా యశోధర్ యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.-త్యాగరాయగానసభ

నేడు దివ్యాంగుల జాతీయ ఉద్యానవనం

ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం ప్రారంభం

మలక్‌పేట, జనవరి 4: నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సహకార సంస్థ ఆవరణలో వికలాంగులకోసం రూ. 1.77కోట్లతో ప్రత్యేకంగా నిర్మించిన దేశంలోని మొట్టమొదటి వికలాంగుల జాతీయ ఉద్యానవనం, మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియాన్ని ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభించనున్నారు. ఉద్యానవనాన్ని పూర్తిగా జీహెచ్‌ఎంసీ నిధులతో నిర్మించగా, ఇండోర్ స్టేడియాన్ని రూ.60 లక్షల ఎంపీ నిధులు, రూ.60 లక్షల జీహెచ్‌ఎంసీ నిధులతో నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు హాజరుకానున్నారు.

మాదన్నపేట మార్కెట్‌లో

మార్కెటింగ్ కమిటీ అధికారుల పర్యటన

మాదన్నపేట, జనవరి 4: మాదన్నపేట కూరగాయల మార్కెట్‌లో మార్కెటింగ్ కమిటీ అధికారులు గురువారం జాయింట్ డైరెక్టర్ రవికుమార్ పర్యటించారు.మాదన్నపేట మార్కెట్‌లోని రైతులు,వ్యాపారులను మార్కెట్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదన్నపేట మార్కెట్ ప్రభుత్వం స్వాధీనం పరుచుకొని అభివృద్ధి చేయాలని మార్కెటింగ్ శాఖకు సిఫార్సులు అందాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ సందర్శించడం జరిగిందన్నారు.కొద్ది నెలలుగా మార్కెట్ స్థలంపై యాజమాన్య హక్కుల వివాదం నెలకొందని,మార్కెట్ స్థలం డాక్యుమెంట్లు ఉన్న నిజమైన భూ యజమానులు తమను సంప్రదించాలని మార్కెట్ వారికి తెలియజేశారు.

చంచల్‌గూడ జైలు నుంచి

రౌడీషీటర్ అయూబ్‌ఖాన్ విడుదల

మాదన్నపేట, జనవరి 4: చంచల్‌గూడ జైలులో ఉన్న రౌడీషీటర్ అయూబ్ ఖాన్ జైలు నుంచి విడుదలయ్యారు.2016 జూన్ 20న రౌడీషీటర్ అయూబ్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించిన సంగతి తెలిసిందే.కాగా గురువారం రాష్ట్ర హైకోర్టు అయూబ్‌ఖాన్ పై ఉన్న పిడియాక్టు కొట్టివేయడంతో జైలు నుంచి విడుదల చేసినట్లు జైలు సూపరింటెండెంట్ ఎర్రంశెట్టి రాజేష్ తెలిపారు.

10న హెచ్‌జీఎస్ తొలి సమావేశం

త్యాగరాయగానసభ: ఈనెల 10న హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ(హెచ్‌జీఎస్) తొలి సర్వసభ్యసమావేశం సీసీఎల్‌లో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కే.ప్రసన్న తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధి ఎజెండాగా ఈ సమావేశం జరుగునుందని ఆమె పేర్కొన్నారు.

అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ: కార్పొరేటర్లు

సైదాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 209వ జయంతి ని మలక్‌పేట సూపర్‌బజార్‌లోని బ్రెయిలీ పార్క్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ కమిషనర్ బి.శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బ్రెయిలీ జయంతి ని ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిచండం జరుగుతుందన్నారు. దేశంలోనే తొలిసారిగా బ్రెయిలీ కూర్చొని పుస్తక పఠన చేస్తున్న విగ్రహాన్ని ఫెడ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించటం గర్వకారణమన్నారు. ఫెడ్ ఛైర్మన్ ఎం. గంగారాం మాట్లాడుతూ జనవరి నెలంతా బ్రెయిలీ జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని, ముగింపు వేడుకలను కూడా ఇదే పార్క్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మలక్‌పేట సూపర్‌బజార్‌లోని బ్రెయిలీపార్క్‌లో..

వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్, ఫెడ్ ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం, ఉపాధ్యక్షులు గోపాల్, సభ్యులు నర్సింహారెడ్డి, రాంచందర్, సాగర్ రెడ్డి, కొమరయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల సమస్యల పరిష్కారానికి కృషి :కార్పొరేటర్లు

అంధుల సమస్యలను పరిష్కరించటానికి శాయశక్తుల కృషి చేస్తామని సైదాబాద్, మూసారంబాగ్ డివిజన్ల కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, తీగల సునరితారెడ్డిలు అన్నారు. గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని బీకే ఫంక్షన్ హాల్‌లో జరిగిన అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 209వ జయంతి ఉత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్లు కనిపించని అంధుల కోసం ప్రత్యేకంగా లిపి సృష్టించి వారి పట్ల లూయీ బ్రెయిలీ ఆరాధ్య ధైవంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సైదాబాద్ మండల తహసీల్దార్ కె.జానకి, ప్రముఖ రచయిత డాక్టర్ తిరునగరి, సినీ సంగీత దర్శకులు శశిప్రితం, డాక్టర్ రాంచందర్, డాక్టర్ లూయీ బ్రెయిల్ 209వ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పాండు, ధర్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.



అంధ బాలికల పాఠశాలలో బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సైదాబాద్ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిదేవి

అంధ బాలికల పాఠశాలలో.. గురువారం మలక్‌పేట బి-బ్లాక్‌లోని మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ లూయీ బ్రెయిలీ 209వ జయంతిని నిర్వహించారు.హైదరాబాద్ డీఈవో సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ ఐవోఎస్ రాధ కృష్ణ, అంధ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మావతిదేవి తదితరులు పాల్గొన్నారు.

శతక సాహిత్యంలో

పురాణ పరిమళం

త్యాగరాయగానసభ: తెలుగు శతక సాహిత్యలో పురాణపరిమళం పుష్కలంగా ఉంటూ గొప్ప నైతక జీవనానికి దోహదపడే అంశాలెన్నో ఉన్నాయని కవయిత్రి రాజ్యశ్రీ అన్నారు. శతక సాహిత్యంలో పురాణ విలువలపై కవయిత్రి, కేతవరపు రాజ్యశ్రీ సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమం గానసభలో జరిగింది. కళాజనార్ధనమూర్తి, వంశీరామరాజులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజ్యశ్రీని అభినందించారు.



కవయిత్రి రాజ్యశ్రీకి సత్కారం చేస్తున్న దృశ్యం

అంబర్‌పేట

ntnews.com nthyd.com

తక్కువ ధరకే సురక్షిత తాగునీరు



లంకలో వాటర్ ఏటీఎంను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్

గోల్నాక: ప్రజలకు తక్కువ ధరకే సురక్షిత మంచినీరు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేస్తుందని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్ అన్నారు. గురువారం డివిజన్ తుల సీరాంనగర్ లంకలో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎంను నియోజకవర్గం టీఆర్‌ఎస్ నేత కాలేరు వెంకటేశ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వాటర్ ఏటీఎం ద్వారా 24గంటల పాటు నిరంతరంగా మినరల్ వాటర్‌ను పొందవచ్చని ఆమె తెలిపారు. రూ.1 నుంచి రూ.10తో లీటర్ నుంచి 20లీటర్ల వరకు మినరల్ వాటర్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆర్‌కే బాబు, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, భరత్‌రాజ్, నరేశ్, జి.జనార్దన్, టి.పల్లవి, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

చెత్త శుభ్రం చేసి.. చదరంగమాడి..



గోల్నాక జిందాతిలస్మాత్ రోడ్డులో చెత్త కుండిని శుభ్రం చేయించి చెస్ ఆడుతున్న కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్

గోల్నాక, జనవరి 4:స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గోల్నాక లక్ష్యంగా కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్ వినూత్న అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గురువారం గోల్నాక జిందాతిలస్మాత్ రోడ్డు వద్ద గల చెత్త కుండి వద్ద వ్యర్థాలను శుభ్రం చేయించి అందంగా ముగ్గులు వేయించారు. అనంతరం టీఆర్‌ఎస్ వార్డు కమిటీ మహిళా సభ్యులతో కలిసి ఆమె చెస్ ఆడారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు టి.పల్లవి, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, దడిగెజగన్‌యాదవ్, ఎస్ఎఫ్‌ఏలు తారకరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'పరిశుభ్రతను ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలి'



చెత్తతో ఎరువుల తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కాలేరు పద్మ,హేమలత, కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ,జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ' సర్వేక్షణ్‌తో గోల్నాక డివిజన్ రూపు రేఖలు పూర్తిగా మారనున్నాయని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం డివిజన్‌లోని కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే కంపోస్ట్ యూనిట్ నిర్మాణ పనులను కార్పొరేటర్, ఏఎంహెచ్‌వో హేమలత, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలేరు పద్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రతను ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భరత్‌ముదిరాజ్, కాశీ నరేష్, పల్లవి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, ఉమాదేవి, నాయకులు ఆర్.కె.బాబు, లింగంగౌడ్, కాలేరు రామకృష్ణ, దడిగే జగన్, సంతోష్, కె.వెంకులు, రాజు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



అంబర్‌పేటలో పలు కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అంజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

గోల్నాక, జనవరి 4: పలు కోర్సుల్లో ఇస్తున్న ఉచిత శిక్షణనుసద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ న్యూపటేల్‌నగర్ ఎస్వీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీషియన్ తదితతర కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నాగభూషణంచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీలోని పలు విభాగాల మోర్చాలకు కొత్త కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.ఆనంద్‌గౌడ్, బిక్షపతి, కృష్ణాగౌడ్, సి.నర్సింగ్‌రావు, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఒలింపిక్స్‌కు క్రీడాకారులు సమాయత్తం కావాలి'



అంబర్‌పేటలో జర్నీ ఫర్ గ్లోరీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి తదితరులు

గోల్నాక, జనవరి 4: రాబోయే ఒలింపిక్స్ పోటీలే లక్ష్యంగా క్రీడాకారులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం బాగ్అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ యువ కో ఆపరేటివ్ సొసైటీ (ఎన్‌వైసీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 9న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న రన్నింగ్ కాంపిటీషన్ పోటీలకు సంబంధించిన జర్నీఫర్ గ్లోరీ వాల్‌పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారని ఆయన తెలిపారు. అయితే ఈ సారి జరిగే ఒలింపిక్స్ కోసం క్రీడాకారులను సిద్ధం చేయడం కోసం దేశవ్యాప్తంగా ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తున్న ఎన్‌వైసీఎస్ సేవలు అభినందనీయమని ఆయన తెలిపారు. ఎన్‌వైసీఎస్ నేషనల్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ కొండేరు రాకేష్ తదితరులు మాట్లాడుతూ.. ఈ నెల 9న సరూర్‌నగర్ మైదానంలో నిర్వహిస్తున్న పోటీల్లో 11 ఏండ్ల నుంచి 17 ఏండ్ల మధ్య బాలబాలికలకు రన్నింగ్‌లో ఎంపిక జరుగుతోందని తెలిపారు. ఎంపికైన వారికి దేశ, విదేశాల్లో శిక్షణ నైపుణ్య శిక్షణ ఇప్పించి ఒలింపిక్స్ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గౌతమ్‌రావ్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కార్పొరేటర్ ఎక్కాల చైతన్య



స్వచ్ఛ సర్వేక్షణ్ పట్ల అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య, ఏఎంఓహెచ్ హేమలత తదితరులు

కాచిగూడ,జనవరి 4: ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లది రూపాయలను వెచ్చించి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌ను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం నింబోలిఅడ్డాలో స్థానికులకు స్వచ్ఛ సర్వేక్షణ్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ ఎక్కాల చైతన్య మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే తడి, పొడి చెత్తలను వేరు వేరుగా వేయాలని ఆమె సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తరిక్షాలలో వేసి పరిశుభ్రతను పాటించినప్పుడే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌తో కాచిగూడ డివిజన్ రూపురేఖలు మారనున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒహెచ్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



బాగ్అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మావతి రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా హోంమంత్రి నాయిని నరసింహారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. డివిజన్ అభివృద్ధి పనులపై చర్చించారు.-గోల్నాక

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

మేయర్‌ను కోరిన కార్పొరేటర్ పులిజగన్



మేయర్ బొంతు రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ పులిజగన్

గోల్నాక, జనవరి 4: అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్ పులిజగన్ కోరారు. ఈ మేరకు గురువారం గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు, అలీకేఫ్ చౌరస్తా ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద గల బస్తీల్లో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. వెంటనే కొత్త రోడ్ల ఏరాటుతో పాటు పలు అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించి చర్యలు తీసుకుంటాయని మేయర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పులిజగన్ తెలిపారు.

'ప్రజల కోసం పనిచేసినప్పుడే గుర్తింపు'

కాచిగూడ,జనవరి 4: డివిజన్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని గోల్నాక కార్పొరేటర్,ఛైర్పర్సన్ కాలేరు పద్మావెంకటేష్ అన్నారు. డివిజన్‌లోని నెహ్రూనగర్ వార్డు కార్యాలయంలో గోల్నాక వార్డు సభ్యులతో గురువారం కార్పొరేటర్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజల గుర్తింపు పొందినప్పుడే డివిజన్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆమె తెలిపారు. బస్తీ ప్రజల భాగస్వామ్యంతో వార్డు సభ్యులు డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను డివిజన్‌లోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేరుగా అందించేందుకు కృషి చేయాలని ఆమె సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రేరణ, వార్డు సభ్యులు భరత్‌ముదిరాజ్, కాశీ నరేష్, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, పల్లవి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, ఉమాదేవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నారీరత్నం దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు జాతికి గర్వకారణం

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



డీడీ కాలనీ దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహ నిర్మాణ పనులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ పద్మావతి

గోల్నాక, జనవరి 4: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, నారీ రత్నం దివంగత దుర్గాబాయి దేశ్‌ముఖ్ చేసిన సేవలు యావత్ భారత జాతికి గర్వకారణమని స్థానిక ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం బాగ్అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ కె.పద్మావతితో కలిసి ఆయన హాజరై పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్‌రెడ్డి, నారాయణరాజు, డాక్టర్ గౌతమ్‌రావ్‌తో పాటు స్థానిక బీజేపీ నాయకులు చుక్కాజగన్, సి.కృష్ణాగౌడ్, నీలకంఠంరాజు, బాలరాజు, అచ్చిని రమేష్, మల్లారెడ్డి, రఘునందన్, శివరావు, అంజనేయులు, యాదగిరిరావు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులకు మోక్షం

కొత్త పైప్‌లైన్ కోసం రూ.21.26 లక్షల నిధులు

మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం...

నాలుగేళ్ల నరకయాతనకు మోక్షం

ఆనందవ్యక్తం చేస్తున్న స్థానికులు



హుస్సేన్ సాగర్ నాలాలో వ్యర్థ నీరు

కవాడిగూడ, జనవరి 4: హుస్సేన్‌సాగర్ నాలాలో ప్రవహిస్తున్న రసాయనిక జలాల పైప్‌లైన్ నిర్మాణ పనులకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో మోక్షం లభించింది. నాలుగు సంవత్సరాలుగా నాలాలోకి మళ్ళించిన పరిశ్రమల రసాయనిక వ్యర్థ నీటిని గతంలో మాదిరిగానే పైప్‌లైన్‌లో మళ్ళించడం కోసం రెండు కిలోమీటర్ల పొడుగున ప్రత్యేక పైప్‌లైన్ నిర్మాణం చేసేందుకు మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్‌ల చొరవతో రూ. 21.26 లక్షలతో నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పూర్తి అయ్యాయి. బాలానగర్, కూకట్‌పల్లి, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాల నుంచి వస్తున్న రసాయనిక వ్యర్థ నీటి కోసం నాలా పక్కన రోడ్డులో పైప్‌లైన్ ఉంది. ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన రసాయనిక జలాల పైప్‌లైన్ శిథిలావస్థకు చేరి, కృంగిపోయి గత నాలుగు సంవత్సారాల క్రితం లోయర్‌ట్యాంక్ బండ్ గోషాల సమీపంలోని రోడ్డులో పెద్ద గోయ్యి ఏర్పడింది. అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర డిప్యూటీ మేయర్ గోల్కొండ రాజ్‌కుమార్ మున్సిపల్, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి వెంటనే గొయ్యిని పూడ్చి వేశారు. ఆ తర్వాత కొద్ది రోజులకే అదే రోడ్డులో పైప్‌పులు కృంగి, పగిలి మళ్ళీ గోయ్యి ఏర్పడింది. దీంతో అధికారులు స్పందించి పరిశీలించి రసాయనిక జలాల పైప్‌లైన్‌లు అనేక సంవత్సరాలు కావడంతో పూర్తిగా పగిలి పోయాయని వారు గమనించి చేసేదేమిలేక హుసెన్‌సాగర్ నాలాలో హోటల్ వైస్రాయ్ వద్ద రసాయనిక నీటి పైప్‌లను నాలాలోకి దారి మళ్లించారు. ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లంచలేదని నాలా పరివాహక ప్రాంతాల ప్రజలు అంటున్నారు. నాలా పొడుగునా ప్రహరీగోడ లేని చోట వెంటనే యుద్ధ ప్రాతిపదికన రిటర్నింగ్‌వాల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ మేరకు రూ. 21 కోట్ల 26లక్షల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎస్ వద్దకు పంపారని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు ఆయన సూచించారు.

హుస్సేన్ సాగర్ నాలా పరివాహక ప్రాంతాల ప్రజలకు వ్యర్థ నీటి నుండి వచ్చే దుర్వాసనతో కంటిమీద కునుకులేకుండా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఎంతో మంది అనారోగ్యాల భారిన పడుతున్నారు. దీంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజలను ఇబ్బందుల నుండి దూరం చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ఈ

రసాయనిక జలాల సమస్యకు శాశ్వత పరిష్కారం

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాం. ఇటీవల మంత్రి కేటీఆర్ నగరంలోని సమస్యల పై సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళాం. రసాయనిక నీటి సమస్య తీవ్రతను వివరించాం. గతంలో ఉన్న మాదిరిగానే పైప్‌లైన్ ఏర్పాటు కోసం రూ.21.26 లక్షల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. త్వరలో మరోసారి మంత్రి కేటీఆర్‌ను కలిసి వెంటనే పను లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతాం.-**ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్, ముషీరాబాద్ నియోజకవర్గ**





వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి

హుస్సేన్ సాగర్ నాలా పరివాహక ప్రాంతాల ప్రజలు గత నాలుగేళ్ళుగా ఎదుర్కొంటున్న రసాయనిక నీటి దుర్వాసన, అనారోగ్యాల ఇబ్బందులు తీరనున్నాయి. మంత్రి కేటీఆర్ పర్యటనతో నాలా పరివాహక ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కేటీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించి నిర్మిణ పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఆ పనులు జరుగుతున్నాయి.

బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ముత్తన్న, తదితరులు.

బషీర్‌బాగ్, జనవరి 4: ఆలిండియా షెడ్యూల్డ్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ జాతీయ అధ్యక్షుడు మేకల ముత్తన్న 71వ జన్మదిన వేడుకలు నగరంలోని లోయర్ ట్యాంక్‌బండ్‌లో గల అంబేద్కర్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతం పోరాడతానని అన్నారు. మేకల ముత్తన్న 71వ జన్మదినం సందర్భంగా 200 మంది నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ జాతీయ ఉపాధ్యక్షుడు రాజు వస్తాద్, జాతీయ అధ్యక్షుడు సుదర్శన్ బాబు, సెక్రెటరీ నాగేశ్వర్‌రావు, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'క్షయ'ను అరికట్టేందుకు కళాకారులు ప్రచారం



క్షయపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

రాంనగర్,జనవరి 4: క్షయ వ్యాధి రాకుండా ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని క్షయ వ్యాధి (టీబీ) అలర్ట్ ఇండియా తాలి ప్రాజెక్టు ఫీల్డ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని మేడిబాయి బస్తీల్లో గురువారం సాయంత్రం నిర్వహించిన క్షయ(టీబీ) వ్యాధి రాకుండా ఉండే ప్రచారంకు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళాకారులు తమ ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ వర్కర్స్ టీ ఆంజనేయులు, ఎం రాములు, బస్తీ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ రాజరాం, మురళీలు హాజరయ్యారు.

సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయించాలి

కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



కృష్ణానగర్ బస్తీల్లో డ్రైనేజీ పైపు లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

రాంనగర్,జనవరి 4: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని రాంనగర్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాంనగర్ డివిజన్ కృష్ణానగర్ బస్తీల్లో దాదాపు రూ.15 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పైపు లైన్ పనులను కార్పొరేటర్ గురువారం పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానగర్ బస్తీల్లో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కారం కానున్నదన్నారు.కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేషం మల్లేష్, నాయకులు శ్యాంకుమార్, వార్డు కమిటీ సభ్యుడు ముదిగొండ మురళీ, డివిజన్ టీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు కొండ మడుగు మధు, బస్తీ అధ్యక్షులు కదాసి నర్సింగ్‌రావు, డి వెంటరావు పాల్గొన్నారు.

దారి వదలి ఫుట్‌పాత్ రెయిలింగ్‌ను నిర్మించాలి

ఎమ్మెల్యే లక్ష్మణ్ సూచన



రెయిలింగ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

చిక్కడపల్లి,జనవరి4:గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్ నగర్ నుంచి అశోక్ నగర్ వరకు జరుగుతున్న ఫుట్‌పాత్ రెయిలింగ్ పనులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కే.లక్ష్మణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు, దుకాణదారులు రెయిలింగ్ ఏర్పాటు చేయడం మూలంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.దీంతో స్పందించిన లక్ష్మణ్ మాట్లాడుతూ గృహ నివాసుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా దారి వదిలి రెయిలింగ్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.పూర్తిగా మూసి వేయడం ద్వారా దుకాణదారులకు వచ్చే వినియోగదారులు కూడా ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు.ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్ రెయిలింగ్ పనులు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రవి మన్యు,వ్యాపారస్తులు చందర్‌రెడ్డి,పసుపతి, ఆనంద్, కే.మురళీ,టీడీపీ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.ఎన్.శ్రీనివాస్,జయేందర్ బాబు,ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'హిందీ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు టీఆర్టీలో అవకాశం కల్పించాలి'

బషీర్‌బాగ్, జనవరి4 :ఎన్‌సీటీఈ నిబంధనల పేరిట విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి తెలిపారు. ఎన్‌సీటీఇ సెక్షన్ 14, 15ల సవరణ ద్వారాదేశవ్యాప్తంగా వివిధ సంస్థలలో రకరకాల అర్హలుగా అవకాశం ఇవ్వాలని కేంద్ర మానవ వనరుల శాఖ స్పష్టం చేసినప్పటికీని పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్‌లో విఏకరులతో మాట్లాడుతూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ 16 నవంబర్ 2017న ఎన్‌సీటీఈ బిల్ ఆఫ్ 2017ను విడుదల చేశారని గుర్తు చేశారు. దీని ప్రకారం 16 నవంబర్ 2017 వరకు వివిధ అర్హతలతో దేశవ్యాప్తంగా టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసిన అభ్యర్థులందరూ అర్హులవుతారని పేర్కొన్నారు.

చేతి వృత్తిదారులకు అధిక ప్రాధాన్యం

శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి

బషీర్‌బాగ్, జనవరి4: చేతి వృత్తుల ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి తెలిపారు. చేతి వృత్తులకు పూర్వ వైభవం తీసుకురావడానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుందారం గణేషాచారి, వ్యవస్థాపకులు నేరెళ్ల గురుచరణం, సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు ఆర్. నర్సింహా చారి, ప్రధాన కార్యదర్శి మూరోడూరు సంతోష్ కుమార్, కోశాధికారి కొల్లూరు గోవర్ధన్‌తో పాటు పలువురు సభ్యులు స్పీకర్ మధుసూదనాచారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విశ్వకర్మీయుల ఎదుర్కొంటున్న సమస్యలను సంఘాల నేతలు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ విశ్వకర్మీయులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



స్పీకర్ మధుసూదనాచారిని కలిసిన విశ్వకర్మ సంఘాల నేతలు

భవన నిర్మాణ కార్మికులకు అండగా కార్మికశాఖ



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రావు

చిక్కడపల్లి,జనవరి4: కార్మికులను ఆదుకోవడానికి కార్మిక శాఖ అండగా ఉంటుందని నగర ఉపకార్మిక కమిషనర్ హనుమంత్‌రావు అన్నారు. గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు,ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ మండలి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.స్క్రీనింగ్ కమిటీ లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఆమోదించడం జరిగిందన్నారు.కాగా గురువారం మొత్తం రూ.3400,000 వివిధ నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల లబ్ధిదారులకు కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా చెక్‌లను అందించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ రాజశేఖర్‌చారి, రజని,జ్యోతి,కిరణ్,శిరీష,వేణుగోపాల పవన్, జాషువ,రమణామూర్తి తదితరులు పాల్గొన్నారు.



టీఆర్‌స్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్ గురువారం మంత్రి పద్మారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎర్రం శ్రీనివాస్ గుప్తా,ముచ్చకుర్తి ప్రభాకర్‌లు,గుండు జగదీష్ బాబు,పీ.ఎస్.శ్రీనివాస్,.రాఖేష్ కుమార్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.-చిక్కడపల్లి

కలుషిత నీటిని శాశ్వతంగా అరికట్టేందుకు చర్యలు

బషీర్‌బాగ్, జనవరి4: భోలక్‌పూర్‌లో కలుషిత నీటిని శాశ్వతంగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు గరువారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్‌లో రూ. 9.30 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోలక్‌పూర్‌లో కొన్నేళ్లనుంచి కలుషిత నీరు వస్తుందని తాగునీరు డ్రైనేజీ పైపులైన్‌లో కలవకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రూ. 1200 కోట్లతో నగరంలోని పలు ప్రాంతాలలో కలుషిత నీరు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు. రూ. 21 కోట్లతో నియోజకవర్గంలో వర్షపు నీరు డ్రైనేజీ నీటిని అరికట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నట్లు తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో రసాయనిక నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీకే. శంకర్, ఆర్. విశ్వం, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు కే. మహేష్ కుమార్, చంద్ర మోహన్, నందగిరి నర్సింహా, బిజ్జి కనకేష్ కుమార్, రవి, శ్రీను, బైరు నిత్యానంద్, బైరు నాగేందర్, భాస్కర్, నర్సింగా రావు, అక్లక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



గుల్షన్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

ఎల్ ఈడీ బల్బుల దొంగలు అరెస్ట్

కాచిగూడ: విద్యుత్ స్తంభాలకు అమర్చే ఎల్‌ఈడీ బల్బులను దొంగిలించిన ఇద్దరి యువకులను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.డీఐ ఆర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అంబర్‌పేట పటేల్‌నగర్ ప్రాంతానికి చెందిన షాయాజ్ ఆలీఖాన్(22)ఆటో డ్రైవర్. బత్తి శంకర్(26)వంటమనిషి. గోల్నాక డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలకు ఎల్‌ఈడీ బల్బులను అమర్చడానికి కాంట్రాక్టర్ మంగళవారం రాత్రి నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రూమ్‌లో 4 ఎల్‌ఈడీ బల్బులను పెట్టి వెళ్లిపోయాడు. ఇదే అదునుగా భావించిన షాయాజ్ ఆలీఖాన్,బత్తి శంకర్ రూమ్‌లో పెట్టిన 4 ఎల్‌ఈడీ బల్బులను దొంగిలించారు.సూపర్‌వైజర్ మన్సూర్ అహ్మద్ ఫిర్యాదు మేరకు డీఎస్సై శ్రీను ఆధ్వర్యంలో షాయాజ్ ఆలీఖాన్,బత్తి శంకర్‌లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.17 వేలు విలువ గల 4 ఎల్‌ఈడీ బల్బులను స్వాధీనం చేసుకొని గురువారం రిమాండ్‌కు తరలించారు.

రోట్రీ కాలనీ బస్తీలో

సమస్యల పరిష్కారానికి కృషి



రోట్రీకాలనీ బస్తీలో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

కవాడిగూడ, జనవరి 4: కవాడిగూడ డివిజన పరిధిలోని రోట్రీ కాలనీ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరించే చర్యల్లో భాగంగా పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కె. లక్ష్మణ్, కార్పొరేటర్ జి. లాస్యనందిత గురువారం బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో స్థానికులు బస్తీలో కొన్నేళ్ళుగా కమ్యూనిటీహాల్ భవనం మొదటి అంతస్తు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, బస్తీలోని వీధుల్లో కొన్నేళ్ళ క్రితం వేసిన శాబాద్ బండలు పూర్తిగా కృంగిపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని వివరించారు. కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు నిర్మాణం కోసం ఎస్టిమేషన్ చేసి రూ.9లక్షలు నిధుల కోసం ప్రతిపాదనలు పంపినా ఎందుకు ఆలస్యం అవుతుందని అధికారులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ లక్ష్మనారాయణ, జలమండలి డీజీఎం చంద్రశేఖర్, ముషీరాబాద్ మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఏఎంహెచ్ఓ భార్గవ్‌నారాయణ, జలమండలి మేనేజర్ ప్రసాద్, బస్తీ అధ్యక్షులు బండారి యాదగిరి, బీజేపీ నాయకులు రమేష్ రాం, డివిజన్ అధ్యక్షులు జి. వెంకటేష్, నాయకులు పరిమల్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్యాంయాదవ్, నాయకులు హరి, శివ, రవి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడలో వినూత్న రీతిలో స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రచారం



గోడలపై ఉన్న పెయింటింగ్‌లను ఆసక్తిగా చూస్తున్న విద్యార్థులు

కాచిగూడ,జనవరి 4: అంబర్‌పేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేనివిధంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌ను విజయవంతం చేయడానికి పాఠశాలల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులకు రకరకాల కార్టున్ పెయింటింగ్‌లతో కాచిగూడ టీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎక్కాల కన్నా వినూత్నంగా శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా పాఠశాల గొడలపై సొంత వ్యయంతో విద్యార్థులను ఆకర్షించే విధంగా పలు రకాల పెయింటింగ్‌లు వేయించాడు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యాక్రమంలో భాగంగా గురువారం డివిజన్‌లోని పలు పాఠశాలల ముందు తడిచెత్తను ఒక డస్ట్‌బిన్‌లో..పొడి చెత్తను మరో డస్ట్‌బిన్‌లో వేసి శుభ్రతను పాటించాలని ప్రచారాన్ని నిర్వహించాడు. కాచిగూడ డివిజన్‌లోని వివిధ పాఠశాలల గోడలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విభిన్నంగా డోర్‌మెన్, నోబిత, భబిత, వాటర్‌మెన్,వాక్‌మెన్ రకరకాల కార్టున్లులతో పలు పాఠశాలల విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.

బాబా ఆలయంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చిక్కడపల్లి,జనవరి4:బాగ్‌లింగంపల్లిలోని శిరిడీ సాయి బాబా దేవాలయంలో నూతన సంవత్సరం మొదటి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక వైస్ చైర్మన్ పెద్దోళ్ల గంగారెడ్డి,కోశాధికారి,స్థానిక కార్పొరేటర్ వీ.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజ్ గౌడ్, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కవిత్వ రచనలో దిట్ట ‘ విద్యాధరరావు ’

త్యాగరాయగానభ: కవిత్వ రచనలో దిట్ట జల్ది విద్యాధరరావు -అని సమాజసేవకుడు సుంకర సత్యనారాయణ అన్నారు. అభ్యుదయ భావజాలంతో రావు రాస్తున్న కవిత్వం బావుందన్నారు. కళానిలయం సంస్థ-ఏ.సురేందర్,పుష్పలత ల ఆధ్వర్యంలో మహానటుడు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కదలడు-వదలడు సినిమా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కవి రావును సత్కరించారు.

పాత్రికేయుడు శ్రీనివాస్ మృతికి జర్నలిస్ట్ నాయకుల సంతాపం

గోల్నాక: మేడ్చెల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం సాక్షి విలేకరిగా పనిచేస్తున్న కె.శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. గురువారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామాడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, శంభాజి తదితరులు శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ఉన్న శ్రీనివాస్ ఒక్క సారిగా గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. శ్రీనివాస్ కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులయిన రాజారపు ప్రతాప్‌ను గురువారం టీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు,ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు ముఠా గోపాల్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.-చిక్కడపల్లి


మరో 'షీ' టాయిలెట్ ఏర్పాటు

- అఫ్జల్‌గంజ్‌లో సంపు నిర్మాణ పనులు
- ఇప్పటికే రెండు చోట్ల ఏర్పాటు
- త్వరలో ప్రారంభించేందుకు అధికారుల చర్యలు

అబిడ్స్, జనవరి 4 నమస్తే తెలంగాణ : మహిళల సౌలభ్యం కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో షీ టాయిలెట్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జీహెచ్‌ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలో ఇప్పటికే రెండు 'షీ' టాయిలెట్‌లను ఏర్పాటు చేసిన అధికారులు అఫ్జల్‌గంజ్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ప్రాంతంలో మరో షీ టాయిలెట్ ఏర్పాటు కోసం అధికారులు పనులు చేపడుతున్నారు. కోఠి, ఉస్మానియా మెడికల్ కళాశాల వద్ద మహిళా ప్రయాణికులు నిత్యం ప్రయాణం చేస్తుంటారని గుర్తించిన అధికారులు ఈ రెండు ప్రాంతాల్లో షీ టాయ్‌లెట్‌లను ఏర్పాటు చేసి ప్రారంభించిన విషయం విదితమే. ఇందుకు గాను అఫ్జల్‌గంజ్‌లో నీటి నిల్వ కోసం సంప్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. అదే విధంగా షీ టాయ్‌లెట్‌లకు యూజీడీ పైప్‌లైన్ పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ 14వ సర్కిల్ ఈఈ రత్నాకర్ పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నారు. అత్యాధునిక వసతులతో ఈ షీ టాయిలెట్లను ఏర్పాటు చేయనుండడంతో మహిళలకు ఎంతో ఉపయోగం కానున్నాయి. ప్రతి షీ టాయిలెట్ ఏర్పాటుకు దాదాపు పదిహేను లక్షలకు పైగా బడ్జెట్‌తో ఏర్పాటు చేయనుండడంతో అవసరమైన సంపుల నిర్మాణం, యూజీడీ లైన్ల ఏర్పాటు చేయడం ప్రారంభించనున్నారు.


త్వరలో ప్రారంభం కానున్న షీ టాయ్‌లెట్లు

జీహెచ్‌ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలోని అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న షీ టాయిలెట్‌లను త్వరలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సంప్‌ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో యూజీడీ పైప్‌లైన్ పనులు పూర్తయితే ఈ టాయిలెట్‌లను వాడుకలో తీసుకు వచ్చేందుకు అధికారులు చూస్తున్నారు. ఈ షీ టాయిలెట్‌లను అందుబాటులోకి తీసుకు వస్తే మహిళా ప్రయాణికులకు ఉపయోగకరంగా మారనున్నది.



అఫ్జల్‌గంజ్ సెంట్రల్ లైబ్రరీ వద్ద సంపు నిర్మాణ పనులు చేపడుతున్న కార్మికులు

వ్యక్తి అదృశ్యం



బేగంబజార్,జనవరి 4 : ఉద్యోగం వెతుక్కుంటానని ఇంట్లో నుంచి బయలుదేరిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్ కథనం ప్రకారం.. నాంపల్లి బజార్‌ఘాట్‌కు చెందిన మహ్మద్ సాదేక్ (41) డిసెంబర్ 28న ఉద్యోగం వెతుక్కుంటానని ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో భయాందోళనకు గురైన సాదేక్ భార్య మెహర్ ఉన్నీసా బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేక పోవడంతో నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ జూనియర్ తైక్వాండో విజేతలకు సన్మానం



పతకాలతో క్రీడాకారులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఖేల్ ప్రతినిధి : 37వ జాతీయ జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలను సాధించిన జూనియర్ బాలబాలికల జట్లను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సన్మానించింది. లాల్‌బహదూర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పూలబొకేలతో పాటు మెమెంటోను అందజేశారు. స్వర్ణ పతకాన్ని సాధించిన తెలంగాణ సబ్ జూనియర్ బాలికల జట్టు సభ్యులు మసీరా సీరఖాన్, ఎస్.రమ్య, అక్షిత్, నైనా బాల్, హన్షిక సింగ్, హిమానుష్, బాలుర జట్టులోని క్రీడకారులు నందిశ్వర్, సంతోష్,శివక్రిష్ణ,త్రిలోక్ సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రంగారావు, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి సరౌర్ణం ఉమ్మడి తో పాటు కోచ్‌లుగా సురేందర్ సింగ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ముజీబ్ హుస్సేనీ



ముజీబ్ హుస్సేనీని సన్మానిస్తున్న ఉద్యోగులు

సుల్తాన్‌బజార్, జనవరి 4 : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడు ముందుంటానని హైదరాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. ఈ మేరకు ఖైరతాబాద్ ఆర్టీఏ సిబ్బంది గురువారం నాంపల్లిలోని కార్యాలయంలో ముజీబ్ హుస్సేనీని సన్మానించారు. ఈ సందర్భంగా ముజీబ్ హుసేనీ మాట్లాడుతూ ఏవైనా పరిష్కారం కాని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, యాదగిరి, సామేల్‌పాల్, రాఘువేందర్, అభిలాష్, ఉదయ్‌రాజ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



మంత్రి లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సాయిరెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, జనవరి 4 : వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం మంత్రిని కలిసి విన్నవించారు. అనంతరం మాట్లాడుతూ కోఠి లోని డీఎంహెచ్‌ఎస్ ఆవరణలో ఏపీకి కేటాయించిన భవనాలకు తాళాలు వేసి ఉండడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయని, వాటిని తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తెచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ రూప్‌సింగ్, సత్యనారాయణ పీ. సంజీవరావు, శంకర్, పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గన్‌ఫౌండ్రి ఆర్యవైశ్య సంఘానికి చెందిన నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం తన నివాసంలో ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్యాం సుందర్, మహేష్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

–అబిడ్స్, నమస్తే తెలంగాణ

దళితులపై దాడిని నిరసిస్తూ ర్యాలీ



ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

అబిడ్స్, జనవరి 4 నమస్తే తెలంగాణ : మహారాష్ట్రలో జరిగిన దళితులపై దాడిని ఖండిస్తూ గురువారం దళిత నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులతో కలిసి ట్యాంక్‌బండ్‌పై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకుడు పూజారిలాల్ మాట్లాడుతూ దళితులపై బీజేపీ నాయకులు దాడులు జరపడాన్ని ఆయన ఖండించారు. దళితులపై హింసను అరికట్టడంలో మహారాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ర్యాలీలో దళిత నేతలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



సుల్తాన్‌బజార్, జనవరి 4: గుర్తు తెలియని వ్యక్తి (50) మృతి చెందిన సంఘటన గురువారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉస్మానియా దవాఖాన ఓపీ భవనం ఫార్మసీ విభాగం వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని హెల్త్ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుని వివరాలు తెలుసుకోవాలనుకునే వారు పోలీస్‌స్టేషన్‌లో నేరుగా గానీ, 040–27854771 నెంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ



తెలంగాణ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్యాలండర్–2018ను గురువారం తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారావు ఆవిష్కరించారు. లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఆర్. ప్రేమరాజ్, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

–హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఖేల్ ప్రతినిధి

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సుల్తాన్‌బజార్, జనవరి 4 : విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు.11 కేవీ ఆసిఫ్‌నగర్ ఫీడర్ పరిధిలోని మాంగార్‌బస్తీ, మల్లేపల్లి, హబీబ్‌నగర్, సీతారాంబాగ్, ఆసిఫ్‌నగర్, జెట్ కేఫ్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వాలి..



అఫ్జల్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని టీఆర్ఎస్ నాయకుడు పూజారి లాల్ కోరారు. ఇటీవల నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు విద్యుత్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

–అబిడ్స్, నమస్తే తెలంగాణ

నాంపల్లి

ntnews.com nthyd.com

పాఠశాలల్లో విద్యాశాఖ అధికారుల పరిశీలన



రెడ్‌క్రాస్ పాఠశాలలో పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

అహ్మద్‌నగర్, జనవరి4 : పాఠశాల విద్యను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాలతో ఆయా పాఠశాలల్లో రాష్ట్ర స్థాయి సర్వే చేపడుతున్నారు. ఇందులో భాగంగా అహ్మద్‌నగర్ డివిజన్ రెడ్‌క్రాస్ పాఠశాలతో పాటు డివిజన్‌లోని పలు పాఠశాలల్లో రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు పర్యటిస్తున్నారు. తరగతిలో వెనుకబడి ఉన్న విద్యార్థుల పురోగతికి తీసుకుంటున్న చర్యలు, గత ఏడు నెలలుగా విద్యార్థులకు నమోదుచేస్తున్న గ్రేడింగ్‌లు, ఇటీవల చేపట్టిన నూతన బోధన పద్ధతుల ఫలితాలపై అధికారులు పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ప్రతి తరగతి గదితో పాటు విద్యార్థులకు చెందిన ప్రాజెక్ట్ వర్క్, ఇతర పుస్తకాలను సైతం పరిశీలిస్తున్న అధికారులు పకడ్బందీగా నివేదికలను తయారు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థుల బ్యాగుల బరువుపై, 3 ఆర్‌ఎస్ నిర్వహణపై, ప్రతివారంతో పాటు నెలవారి నిర్వహిస్తున్న పరీక్షలపై ఉపాధ్యాయుల అభిప్రాయాలతో ఈ నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ఒకవైపు విద్యా సంవత్సరం పూర్తికావస్తుండగా మరోవైపు పరీక్షల కాలం దగ్గరపడుతుండడంతో విద్యార్థుల ప్రగతిపై పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేస్తున్న అధికారులు తదుపరి పాఠశాలల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదించనున్నారు. కాగా పాఠశాలల్లో చేపట్టిన ఈ సర్వేలో రాష్ట్రస్థాయి పరిశీలన అధికారి షుజాఉద్దీన్‌తో పాటు ఆసిఫ్‌నగర్-1 ఉపవిద్యాధికారి జహీరుద్దీన్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ



చిన్న పిల్లలకు అధునాతన వైద్యసేవలను అందిస్తున్న నీలోఫర్ దవాఖాన భావిభారతపౌరులను ఆరోగ్యవంతులుగా చేయడమేనని ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు అరవింద్‌ఆచార్య అన్నారు. ప్రిన్స్ నీలోఫర్ జయంతిని పురస్కరించుకొని రెడ్‌హిల్స్‌లో గల నీలోఫర్‌లో దుబారా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నీలోఫర్ జీవిత విశేషాలతో ఆయన రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. దుబారా సంస్థ ప్రతినిధులు హాజీరా, మతిన్ అన్సారీ, మనీష్, సమన అన్సారీతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

-తెలుగుయూనివర్సిటీ



అహ్మద్‌నగర్ డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ తక్షణ మరమ్మతుల బృందం చురుకుగా పనులు చేపడుతున్నారు. గురువారం ఒవైసీపురాలో రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులను ప్రారంభించారు. ఎంఐఎం ఏరియా ప్రెసిడెంట్ నసీరుద్దీన్ పర్యవేక్షించారు.

-అహ్మద్‌నగర్

ఫుట్‌పాత్‌లా.. డంపింగ్ యార్డులా ?

నడవడానికి వీలులేకుండా ఇబ్బందులకు గరవుతున్న పాదాచారులు



విజయనగర్‌కాలనీలోని రంగారెడ్డి జిల్లా ఉపాధి కార్యాలయం ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై పేరుకు పోయిన నిర్మాణ వ్యర్థాలు

బేగంబజార్, జనవరి 4 : విజయనగర్‌కాలనీ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా ఉపాధి కార్యాలయం ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్ పాదాచారులకు నడవడానికి వీలు లేకుండా డంపింగ్ యార్డులా మారింది. డివిజన్ పరిధిలో పలు ప్రభుత్వ ఐటీఐలతో పాటు ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాలు ఇతర వ్యాపార సముదాయాలు ఉండగా మూత్ర విసర్జన శాలలు లేక పోవడంతో ఈ ఫుట్‌పాత్‌పైనే మూత్ర విసర్జన చేస్తుండడంతో ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారి కంపు కొడుతుంది. డివిజన్ పరిధిలోని శాం తినగర్, లక్ష్మీనగర్, వీఎన్ కాలనీ చౌరస్తా, ఆంధ్రా బ్యాం కు తదితర ప్రాంతాలు వ్యాపార కేంద్రాలకు నిలయం. కాగా ఈ ప్రాంతంలో కనీస వసతులు లేక స్థానికులు, వ్యా పారులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

కంపు కొడుతుంది..

శాంతినగర్‌లో పలు ప్రభుత్వ ఐటీఐలతో పాటు ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాలు ఇతర వ్యాపార సముదాయాలు, ఆయా కేంద్రాల్లో పనుల నిమిత్తం నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. కాగా ఫుట్‌పాత్‌లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తుండటంతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు కనీసం సులబ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయక పోగా మూత్ర విసర్జన చేసుకోవడానికి చర్యలు తీసుకోక పోవడంతో ఫుట్‌పాత్‌లపైనే మూత్ర విసర్జన గావిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం దుర్గంధ పూరితంగా మారి కంపుకొడుతుంది.

సిటీ-లాఠీని విన్నూత్న కార్యక్రమాన్ని చేపట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సిటీ-లాఠీని విన్నూత్న కార్యక్రమా న్ని ఏర్పాటు చేయడం ద్వారా దుర్గంధంగా మారకుండా చూడవచ్చని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్లు లేనందున కనీసం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసే దిశగా అధికారులు కృషి చేయాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

చురుకుగా రోడ్లకు మరమ్మతులు..

ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్లను బాగు చేయడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, మల్లేపల్లి డివిజన్లలో అక్కడక్కడ ఉన్న గుంతలను పూడ్చడానికి సర్కిల్ 12 అధికారులు సిబ్బందితో గురువారం పనులు చేయించారు. ఈఈ కృష్ణ ఆదేశాలతో డీఈ దేవేందర్ సూచనల మేరకు ఏఈలు సిదిఖీ, రవి పర్యవేక్షించారు.

-మెహిదీపట్నం



ఆసిఫ్‌నగర్ ఆయిల్ మిల్ రోడ్డులో..

భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్‌స్వామి సిబ్బంది

మెహిదీపట్నం, జనవరి 4 : ప్రజల భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్‌స్వామి అన్నారు. గురువారం హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వ్యాపార కేంద్రాలు, దుకాణాలు, హోటళ్ల యాజమాన్యాలతో ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్‌స్వామి భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సదస్సు నిర్వహించారు. రోడ్ల పక్కన హోటళ్ల వద్ద అక్రమ పార్కింగ్ లేకుండా సంబంధిత యజమానులే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిచోట సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్సైలు విజయానంద్, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలన



మెహిదీపట్నం డివిజన్ మురాద్‌నగర్‌లో గురువారం జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఓటరు పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు పాల్గొని అధికారులకు సహకరించారు.

-మెహిదీపట్నం



ఆగాపురా మల్లేపల్లి ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గురువారం మహ్మద్ ఇర్ఫాన్ రూ. 25వేలు, డాక్టర్ ఆజం రూ. 30వేల చెక్కులను ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్ స్వామికి అందజేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

-మెహిదీపట్నం



హుమాయున్‌నగర్ ప్రాంతంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే జాఫర్‌మొరాజ్ హు స్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు రోడ్ల, డ్రైనేజీ, చెత్త, మంచి నీటి సరఫరాపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఇంజినీరింగ్ ఈఈ కృష్ణ, ఏఎంఓహెచ్ ఎజాజ్‌ఖాసీంలకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్ ఖాన్, ఎంఐఎం నాయకుడు జావేద్ ఉన్నారు.

-మెహిదీపట్నం

సివరేజీ లైన్ల నిర్మాణ పనులు ప్రారంభం



ఆగాపురా కత్తిమైసమ్మ దేవాలయం వద్ద సివరేజీ పైపులైన్ల నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే జాఫర్‌మెరాజ్ హుస్సేన్ ప్రారంభించారు. కార్పొరేటర్ ప్రతినిధి మహ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

-మెహిదీపట్నం

పాతనగరంలో రెండు పార్కింగ్ టెర్మినళ్లు



త్వరలో పార్కింగ్ టెర్మినల్‌గా మారనున్న చార్మినార్ ఆర్టీసీ భవనం

- ○ పార్కింగ్ టెర్మినల్ నిర్మాణంలో జాప్యం
- ○ మీనమేశాలు లెక్కిస్తున్న పెన్షన్ అధికారులు
- ○ పార్కింగ్ టెర్మినల్‌గా చార్మినార్ బస్‌స్టేషన్

చార్మినార్, జనవరి 4: ప్రభుత్వం నిర్దేంచుకున్న పనులను సకాలంలో పూర్తి చేయాల్సిన అధికారులు కాలయాపన చేస్తూ అభివృద్ధి పనుల్లో కాలయాపన చేస్తున్నారు. సంవత్సరాల తరబడి పాతనగరంలో కొనసాగుతున్న పనులే ఇందుకు నిదర్శనం. చారిత్రక కట్టడాలను పరిరక్షణ కోసం యునెస్కో అందించిన సూచనలను పరిగణలోకి తీసుకొని చారిత్రక కట్టడాల వద్ద పరిరక్షణ చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా చారిత్రక కట్టడాలకు ప్రమాదకరంగా పరిణమించిన కాలుష్యకారక వాహనాలను ఆయా ప్రాంతాల్లో అనుమతించకుండా ట్రాఫిక్ మళ్లింపులకు శ్రీకారం చుట్టనుంది. దానితోపాటు పర్యాటకుల వాహనాలను చారిత్రక కట్టడాలకు దూరంగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలనే ధ్యేయంతో రెండు ప్రాంతాలను గుర్తించింది. అవసరమైన స్థల సేకరణ కోసం జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇతర విభాగం ఆధీనంలో ఉన్న ఆ భవనంలోని సామగ్రిని తరలించడంలో మీనమేశాలు లెక్కిస్తున్న ఆ విభాగం పని తీరుతో జీహెచ్ఎంసీకి తలనొప్పిగా మారిందని వాపోతున్నారు. త్వరితగతిన అక్కడి సామగ్రిని తరలిస్తే పార్కింగ్ టెర్మినల్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు.



పెన్షన్ కార్యాలయంలో భవన సామగ్రి

సాగదీస్తున్న పెన్షన్ అధికారులు..

నిజాంకాలంలో ఉద్యోగస్తుల వేతనాలు చెల్లించడంతోపాటు ఉద్యోగ విరమణ అనంతరం పొందే పెన్షన్ కార్యాలయం పాతనగరంలో కొనసాగింది. తదనంతరం ఇక్కడి నుంచి పెన్షన్ కార్యాలయం నగరానికి తరలి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఈ కార్యాలయంలో గతంలోని రికార్డులు, ఇతర ముఖ్యమైన వస్తువులను అధికారులు ఇక్కడే వదిలేసి వెళ్లిపోయారు. పాతనగరంలోని చారిత్రక కట్టడాలైన చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, నిజాం మ్యూజియాలను సందర్శించడానికి వచ్చే పర్యాటకుల వాహనాలతోపాటు స్థానిక వ్యాపారస్తులకు సరైన పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడంతో ఎక్కడిక్కడే రోడ్లపై నిలిపి వేసేవారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా చుట్టుముట్టేవి. ట్రాఫిక్ సమస్యలను నివారించడానికి అధికారులు పాతనగరంలో బహుళ అంతస్థుల పార్కింగ్ భవనాలను నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా పెన్షన్ కార్యలయాన్ని స్వాధీనం చేసుకొని అక్కడ పార్కింగ్ టెర్మినల్ నిర్మాణం చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. వెంటనే ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. గత ఐదేండ్ల క్రితం పార్కింగ్ కోసం పెన్షన్ కార్యాలయం వద్ద శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. కానీ పెన్షన్ అధికారుల సహాయ నిరాకరణతో జీహెచ్ఎంసీ అధికారులు ప్రయత్నాలకు కాలయాపన జరుగుతుంది. పెన్షన్ అధికారులకు ఎన్నిమార్లు విజ్ఞప్తులు చేసినా వెంటనే స్పందించడం లేదంటున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. పాత పెన్షన్ కార్యాలయంలోని సామగ్రిని వెంటనే తరలిస్తే పార్కింగ్ టెర్మినల్ నిర్మాణ పనులు ప్రాంరభిస్తామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

రెండు పార్కింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి శ్రీకారం



ప్రస్తుతం పాతనగరంలో రెండు బహుళ అంతస్తుల పార్కింగ్ టెర్మినల్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు జీహెచ్ఎంసీ దక్షిణ మండల జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాత పెన్షన్ కార్యాలయంలోని పాత భవనాలను పూర్తిస్థాయిలో కూల్చివేతలను చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడి సామగ్రిని పెన్షన్ అధికారులు అక్కడి నుండి తరలిస్తే వెంటనే అక్కడ పార్కింగ్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. దానితోపాటు చార్మినార్ బస్‌స్టాండ్ స్థలంలోనూ పార్కింగ్ టెర్మినల్ నిర్మాణం చేపట్టనున్నామన్నారు. బస్‌స్టాండ్‌లోని భవనాలను వచ్చే వారం నుంచి తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు

అబిడ్స్, నమస్తే తెలంగాణ: గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది ఫోన్ నంబర్లకు ఫోన్ చేయాలి.

కోఠి డీహెచ్‌ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడీ, కాచిగూడ క్రాస్ రోడ్స్, ఈడె న్‌బాగ్, తిలక్ రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదే విధంగా ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్ నంబర్లలో ఫిర్యాదు చేయాలి.

ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్ గంజ్, రిసా లా అబ్దుల్లా, జాంబాగ్, పూల మార్కెట్, ట్రూప్‌బజార్ తదితర ప్రాంతా లు ట్రూప్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్‌కు వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యు త్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 94906 1983 2, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 12967, సీబీడీ ఏడీఈ 94408 12948 నంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

నింబోలి అడ్డ, తక్కి జాలి, చాదర్‌ఘాట్, ఇసామియా బజార్, ఉస్మాన్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలీ ఫ్యూ జ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్ మసీద్, సీనా హోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్, లక్ష్మి మాత ఆలయం, కోల్సావాడీ, నర్సరీ, ఉస్మానియా ఎస్‌ఎస్ డెంటల్ కళాశాల తదితర ప్రాం తాలు పీల్‌ఖానా ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19836, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440 8 12948 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియా నాకా, బేదర్‌వాడీ, దాల్‌మం డీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచి పోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19838, ఏడీఈ 94408 12930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408129 48 నంబర్‌లలో ఫిర్యాదు చేయాలి.

చుక్కలు కలిపి జీవితాల్లో వెలుగు నింపుకోవాలి

బ్రెయిలీ జయంతి వేడుకల్లో బీసీ కమిషన్ చైర్మన్ రాములు



బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ రాములు

చార్మినార్, జనవరి 4 : చుక్కలను కలిపి జీవితాలకు మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ సాటి వారికి జీవిత పరమార్థం తెలియజేస్తున్న అంధులు అందరికి ఆదర్శప్రాయులు. వారిని చూసి మానసిక వేధనలతో కుంగిపోతున్న వారు కళ్లు తెరవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాములు తెలిపారు. గురువారం దారుల్‌షిఫాలోని అంధుల పాఠశాలలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులను చూసిన తరువాత మనస్సు చలించిపోయింది, కళ్లు కనిపించనప్పటికి జీవితంలో ఉన్నత స్థితికి చేరాలనే తపన వారిలో కనిపిస్తున్నదన్నారు. సమాజంలో ఇతరులతో పోల్చి చూసినప్పుడు అన్ని ఉన్నా ఏదైనా లోటు ఏర్పడితే చాలు జీవితంలో ఏదో కోల్పోయినట్లు భావించే మనం వీరి నుంచి నేర్చుకోవలసింది చాల ఉందన్నారు. ఇక్కడ జీవితాలను నేర్చుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందాల్సిన సహకారం పూర్తిస్థాయిలో అందేవిధంగా కృషి చేస్తానని రాములు తెలిపారు. ఉపాధి అవకాశాల్లో అంధులకు 3 శాతం ఉన్న రిజర్వేషన్ల విషయంలో పూర్తిస్థాయిలో వారికే దక్కేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిఖిల, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ సభ్యులు నర్సారెడ్డి, వెనుకబడిన తరగతుల సభ్యులు వకులాభరణం కృష్ణమోహన్‌రావు, వికలాంగుల సంస్థ చైర్మన్ వాసిరెడ్డి పాల్గొన్నారు.



గంజాయి రవాణతోపాటు నార్కొటిక్ మత్తు మందుల సరఫరాలను నిరోధించినందుకు చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి సాధిక్ అలీని ఎక్సైజ్ రాష్ట్ర డైరెక్టర్ అకున్ సబర్వాల్ గురువారం ఎక్సైజ్ భవన్‌లో ఘనంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ 2014 నుండి 2017 వరకు నిజామాబాద్‌లో ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో విధులు నిర్వహించినప్పుడు అక్కడి స్థానికంగా గంజాయి రవాణాలను అడ్డుకోవడంతో పాటు ప్రజల్లో చైతన్యం కలిగేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దానిని గుర్తించిన శాఖ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ అవార్డు పొందడంతో మరింత భాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామన్నారు. ప్రతిభా పురస్కారం అందించిన డైరెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. **– చార్మినార్**

జూపార్క్ నాలుగో తరగతి నూతన కార్యవర్గం ఎన్నిక

చార్మినార్, జనవరి 4: జూ పార్క్ నాలుగో తరగతి ఉద్యోగుల నూతన సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. నూతన సంఘం అధ్యక్షులుగా జ్ఞానేశ్వర్‌రావు , ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సయ్య, కార్యదర్శి ఖదీర్, కోషాధికారి, పబ్లిక్ సెక్రటరీ పాపయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కిందిస్థాయి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి రావలసి సదుపాయాలను పొందేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు



గుడిసెల తొలగింపులో ఉద్రిక్తత

- అడ్డుకునేందుకు ప్రయత్నించిన గుడిమల్కాపూర్ గుడిసె వాసులు
- తొలగింపులో పాల్గొన్న టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు

కార్వాన్, జనవరి 4: గుడిమల్కాపూర్ కింగ్ ప్యాలెస్ పక్కన రోడ్డుపై గత కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రజల గుడిసెలను గురువారం ప్రభుత్వాధికారులు తొలగించారు. అయితే ఈ తొలగింపును స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తతల మధ్య గుడిసెలను తొలగించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా ఈ తొలగింపులు చేపట్టారు. ఆసిఫ్ నగర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసిపి ఖలీలుద్దీన్,సెక్షన్ అధికారి గిరి రాజ్, ఆసిఫ్ నగర్ పోలీస్ డివిజన్ ఏసీపీ అశోక చక్రవర్తి నేతృత్వంలో ఆసిఫ్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తో పాటు గోల్కొండ. లంగర్ హౌస్, టప్పా చబుత్రా ఇన్‌స్పెక్టర్లు పాల్గొని బందోబస్తును పర్యవేక్షించారు.


పోలీసులతో వాగ్వాదం చేస్తున్న గుడిసె వాసులు

25 ఏండ్ల నుంచి..

గుడిమల్కాపూర్‌లో దాదాపు 25 ఏండ్ల నుంచి రోడ్డు విశాలంగా ఉండడంతో గత ట్రాఫిక్ పెద్దగా లేని రోజుల్లో రోడ్డు పక్కన పేద ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తూ వస్తున్నారు. కాల క్రమేణా ట్రాఫిక్ పెరగడంతో గుడిసెలు రోడ్డు పై ప్రయాణికులకు ఇబ్బందిగా మారాయి. రోడ్డును ఆక్రమించడమే కాకుండా గుడిసెల నుంచి మురుగు నీరు పారుతూ రోడ్ల పై ప్రవహించడం జరుగుతుంది. అయితే ఈ సమస్యను గుర్తించిన కార్పొరేటర్ బంగారి ప్రకాష్ ఈ ప్రాంతంలో నివసిస్తున్న 27 మంది గుడిసె వాసులను నగర శివారు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ క్వార్టర్లలో నివసించేందుకు ప్రత్యామ్నయ వసతి చూపి గుడిసులు ఖాళీ చేయాలని సూచించారు. కాగా ఏడాది గడిచిన గుడిసె వాసులు మాత్రం గుడిసెలు ఖాళీ చేసేందుకు మాత్రం ససేమిరా అంటూ వస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు పై ఏర్పడుతున్న సమస్యలు గుర్తించిన ఆసిఫ్ నగర్ మండలం రెవెన్యూ అధికారులు గుడిసెలను ఖాళీ చేయాలని గత నెల రోజులుగా సూచిస్తున్నామని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాగా గుడిసె వాసులు వినకపోవడంతో బలవంతంగా గుడిసెలను ఖాళీ చేయించడం జరిగిందన్నారు. ఇక్కడ గుడిసెలు కోల్పోయిన ప్రజలను గుర్తించి వారికి పొజిషన్ సర్టిఫికేట్ కూడా అందజేశామని భోజగుట్టలో నిర్మించే డబుల్ బెడ్‌రూం అందజేస్తామని తెలిపారు.


గుడిమల్కాపూర్‌లో గుడిసెలు తొలగిస్తున్న సిబ్బంది

గుడిసె వాసులు ఆక్రోశం

తమకు ఏమాత్రం సమయం ఇవ్వకుండా హఠాత్తుగా వచ్చి గుడిసెలను తొలగిస్తే తాము ఎక్కడికి వెళ్లాలని అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగింపులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురి అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కాగా ఓ వ్యక్తి గుడిసెల తొలగింపును వ్యతిరేకిస్తూ ఒంటిపై కిరోసిన్ పోసుకున్నాడు. గమనించిన పోలీసులు అడ్డుకున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు


వినోద్‌సింగ్

అబిడ్స్, జనవరి 4 నమస్తే తెలంగాణ : గంజాయి విక్రయాలు చేపడుతున్న ఓ వ్యక్తిని షాహినాయత్ గంజ్ పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి కథనం ప్రకారం.. జుమ్మెరాత్‌బజార్ అంబేద్కర్‌నగర్ ప్రాంతంలో వినోద్‌సింగ్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. వినోద్‌సింగ్‌ను అరెస్టు చేయడంతో పాటు కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును షాహినాయత్‌గంజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



టీఎన్‌జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్‌ను గురువారం కార్యాలయంలో సన్మానించారు. తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు రావుల ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు రహమత్ అలి, కోశాధికారి హరినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరి దేవులపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.
–అబిడ్స్,నమస్తే తెలంగాణ



కార్మిక సదస్సులలో పాల్గొని నగరానికి తిరిగి వచ్చిన మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి ఆదిల్‌షరీఫ్‌ను గురువారం గోషామహల్‌లో కలసి శుభాకాంక్షలు తెలుతుతున్న జీహెచ్‌ఎంసీ పశ్చిమ మండల మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ నాయకులు.
–అబిడ్స్, నమస్తే తెలంగాణ

బోర్‌వెల్‌కు మరమ్మతులు


మెహిదీపట్నం, జనవరి 4 : మంచినీటి సమస్య లేకుండా చూడటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలతో గురువారం జలమండలి అధికారులు మెహిదీపట్నం డివిజన్ మురాద్‌నగర్ పోస్టాఫీస్ లైన్‌లో బోర్లకు మరమ్మతులు నిర్వహించారు. ఎంఐఎం నాయకుడు అమీర్‌పటేల్ పనులను పర్యవేక్షించారు.


బోర్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

డిప్యూటీ మేయర్‌కు సన్మానం



నగరంలో అభివృద్ధికి పాటుపడుతున్న జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌ను గురువారం ఆయన కార్యాలయంలో కలిసి సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు నరేందర్ యాదవ్, దుర్గం రాధాకృష్ణ, జై శంకర్.
–అబిడ్స్, నమస్తే తెలంగాణ



ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శేఖర్‌ప్రసాద్‌సింగ్ పదవీ కాలాన్ని పొడిగించడంతో గురువారం ఆయనను సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాదరావు.
–అబిడ్స్, నమస్తే తెలంగాణ

ఉస్మానియా పారిశుధ్య విభాగంలో

బయోమెట్రిక్ ఏర్పాటు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

సుల్తాన్‌బజార్, జనవరి 4: ఉస్మానియాలో పని చేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ, పారామెడికల్, పేషంట్‌కేర్ తదితర విభాగాల సిబ్బంది బయోమెట్రిక్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విధులకు హాజరౌతున్నట్లు ఈ నెల 2న 'బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేయాలి' ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా దవాఖాన పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న సిబ్బంది హాజరు నమోదు చేయడానికి బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించి పారిశుధ్య సిబ్బందికి బయోమెట్రిక్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇతర విభాగాలలో కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. సిబ్బంది హాజరుపై దృష్టి సారించామని, విధులకు డుమ్మాలు కొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని డాక్టర్ నాగేందర్ పేర్కొన్నారు.


బయోమెట్రిక్‌ను వినియోగిస్తున్న మహిళ

'నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు'


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా

మెహిదీపట్నం, జనవరి 4: ఫంక్షన్‌హాళ్లలో జరిగే కార్యక్రమాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని గోల్కొండ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో టోలిచౌకి, గోల్కొండ, షేక్‌పేట, ఎండీలైన్స్ ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులకు ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫంక్షన్‌హాళ్ల కారణంగా కలుగుతున్న ఇబ్బందులపై మాట్లాడి నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

6న వడ్డెర్ల లక్ష్య సాధన రాష్ట్ర కార్యాలయం ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

తెలుగుయూనివర్సిటీ, జనవరి 4: తెలంగాణ వడ్డెర్ల లక్ష్య సాధన రాష్ట్ర కార్యాలయం 6న బషీర్‌బాగ్‌లోని గుప్తా ఎస్టేట్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభిస్తారని వడ్డెర్ల లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్ వెల్లడించారు. నాంపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, వడ్డెర్ల లక్ష్య సాధన కన్వీనర్ రాములు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దొడ్ల, ముద్దం





ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు పుట్టినరోజు శుభాకంక్షలు తెలుపుతున్న మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

(కూకట్‌పల్లి జోన్‌బృందం)

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పొరేడర్ పండాల సతీష్‌గౌడ్‌లు గురువారం ఆయన నివాసంలో కలిసీ పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు మనోజ్, నిఖిల్, క్రాంతి, ప్రీతమ్, ఆర్‌కే.రాజు పటేల్, పురుషోత్తం, సాయినాథ్ గౌడ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

★ అలాగే కూకట్‌పల్లికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్సీ రాజు నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన గ్రేటర్ టీఆర్ఎస్‌వీ నాయకుడు నాయినేని అభిలాష్‌రావు, ఎస్సీసెల్ నాయకుడు బొట్టు విష్ణు, సీనియర్ నాయకుడు ఎద్దుల సునిల్‌రెడ్డి, బాలానగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్టీ సెల్ నాయకుడు అంబటి సునిల్ కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

హైదర్‌నగర్: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, ముద్దం నర్సింహయాదవ్‌లు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ: గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షుడు బచ్చు రాజా, చిరనామా సత్యనారాయణ, పీవీ.సత్యనారాయణలు, గోలి నాయుడులు రాజుకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



జనప్రియనగర్‌లో డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

డ్రైనేజీ సమస్య పరిష్కరించే దిశగా చర్యలు: కార్పొరేటర్

కూకట్‌పల్లి, జనవరి4(నమస్తే తెలంగాణ): అల్లాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. డివిజన్ పరిధిలోని జనప్రియనగర్‌లో రూ. 9.60 లక్షల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మి, ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేయడం వల్ల ప్రయోజనాలను వివరించాలి



సర్కిల్ కార్యాలయంలో స్వచ్ఛదూత్, శానిటేషన్ విభాగం సిబ్బందితో సమావేశంలో డీసీ దశరథ్, ఏఎంహెచ్‌వో సంతప్‌కుమార్, డీపీవో సరళ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ: తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించే బాధ్యత స్వచ్ఛదూత్‌లు తీసుకోవాలని మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ దశరథ్ అన్నారు. గురువారం మూసాపేట సర్కిల్ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బంది, స్వచ్ఛదూత్‌లతో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రత్యేక సమీక్షా సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అడిషనల్ కమిషనర్ మనోహర్, ఉప కమిషనర్ దశరథ్, డీపీవో సరళ, ఏఎంహెచ్‌వో సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో మహానగరానికి మెరుగైన ర్యాంక్‌ను తీసుకొచ్చేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కాలనీల్లో తడి, పొడి చెత్తను వేరు చేయకపోవడం, ఆరుబయట మలమూత్ర విసర్జనలు చేయడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం, వర్షంనీటి కాలువలలో చెత్తాచెదారం వేయడం, రోడ్డు పక్కన చెత్తాచెదారం వేయడం లాంటి సమస్యలతో కాలనీలు, బస్తీలు అపరిశుభ్రంగా మారి ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. ఢిల్లీలో కాలుష్యం పెరిగిపోవడం వల్ల అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉదాహరించారు. నగరంలోని జవహర్‌నగర్‌లో చెత్తాచెదారం గుట్టలుగా పెరగడంతో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరించాలని కోరారు. స్వచ్ఛదూత్‌లు ప్రతి ఇంటిని సందర్శించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో నిర్ధారించిన ప్రమాణాలను అవగాహన చేసుకుని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే స్వచ్ఛ పరిసరాలు ఏర్పడుతాయని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుర్తింపు లభిస్తుందన్నారు. సర్కిల్ పరిధిలోని స్వచ్ఛదూత్‌లు, శానిటేషన్ సూపర్‌వైజర్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై డీసీకి ఫిర్యాదు

హైదర్‌నగర్, జనవరి 4: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయనగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీకి చెందిన రూ. 3 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నట్లు ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని జయనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మేంద్రరావు, జనార్ధన్‌రావు సహా కార్యవర్గం కూకట్‌పల్లి 24 సర్కిల్ డీసీకి గురువారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. జయనగర్ కాలనీ లేఅవుట్‌లో ఈ స్థలాన్ని బావిగా స్పష్టంగా ఉందని, ఈ స్థలంపై గతంలో రెండు సార్లు జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రభుత్వ భూమిగా బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు తమ పిర్యాదులో పేర్కొన్నారు. సదరు బోర్డులను తొలగించి మరీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుతోపాటు సంబంధిత ఫొటోలను సైతం జతపరచి డీసీతోపాటు, అంతర్జాలం ద్వారా మంత్రి కేటీఆర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.



కళ్యాణలక్ష్మి పథకం పేదల ఎంతో ఉపయోగపడుతుందని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్‌కు చెందిన మంగారెడ్డికి గురువారం కల్యాణలక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సాయినాథ్ గౌడ్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. **- కూకట్‌పల్లి**

ముంబై జాతీయ రహదారిపై కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డు గాంధీ విగ్రహం వద్ద హయత్‌నగర్-2 డిపోకు చెందిన ఏపీ 28జెడ్ 4411 ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తం వల్ల ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు కూకట్‌పల్లి నుంచి మియాపూర్ వెళ్తున్న క్రమంలో వెనుక చక్రాల లాక్‌నట్ ఊడిపోవడంతో ఎక్సల్ రాడ్ నుంచి వెనుక రెండు టైర్లు బయటికి వచ్చాయి. డ్రైవర్ చాకచక్యంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. **- కేపీహెచ్‌బీ కాలనీ**



ప్రయాణికులకు తప్పిన ప్రమాదం..?

ఏటీఎం, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటుకు మేయర్‌కు వినతి: కార్పొరేటర్



నగర మేయర్ బొంతు రామ్మోహన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 4 : కేపీహెచ్‌బీ కాలనీ సర్వీస్ రోడ్డులో ఎనీటైమ్ వాటర్ వెండింగ్ మిషన్ (ఏటీఎం), పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి కోరారు. గురువారం నగర మేయర్ బొంతు రామ్మోహన్‌ను కలిసి బాలాజీనగర్ డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కావ్యారెడ్డి మాట్లాడుతూ కేపీహెచ్‌బీ కాలనీ సర్వీస్ రోడ్డులో వందలాది వీధి వ్యాపారులతో పాటు వైద్యశాలలు, వ్యాపార సముదాయాలకు నిత్యం వేలాది మంది ప్రజలు వస్తుంటారన్నారు. వీరందరి అవసరాలను తీర్చేలా రెమిడీ వైద్యశాల ఎదురుగా ఎనీటైమ్ వాటర్ వెండింగ్ మిషన్ (ఏటీఎం), పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఆఫీసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి బాటా షోరూం ఎదురుగా, కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్, మూసాపేట మెయిన్ రోడ్డులో ఎనీటైమ్ వాటర్ వెండింగ్ మిషన్ (ఏటీఎం)లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చినట్లు తెలిపారు. వార్డు కమిటీ సభ్యులు సాయినాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు తుల్జారాం లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తా

కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం జరుగుతుందని కార్పొరేటర్ కావ్యారెడ్డి అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నం.3 సర్వీస్ రోడ్డులో ఓ అపార్ట్‌మెంట్‌లోకి డ్రైనేజీ నీరు వస్తుందని ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కాలనీలో పురాతన కాలంనాటి డ్రైనేజీ పైప్‌లైన్లు చెడిపోవడం వల్ల కొత్త పైప్‌లైన్లను వేయడం జరుగుతుందన్నారు.

పార్కులో వాహనాలను పార్కింగ్ చేయడం తగదు..

కేపీహెచ్‌బీ కాలనీ 2,3వ రోడ్ల మధ్యలోని పార్కులో వాహనాలను పార్కింగ్ చేయడం తగదని కార్పొరేటర్ కావ్యారెడ్డి అన్నారు. గురువారం కాలనీ 2,3 రోడ్ల మధ్యలో గల పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎస్ బ్రదర్స్ వెనుకల గల ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేసేందుకు హౌసింగ్‌బోర్డు సంసిద్ధతను వ్యక్తం చేసిందని తెలిపారు. స్థానికులు పార్కులో కార్లు, ఇతర వాహనాలను పార్కింగ్ చేయకుండా అసోసియేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాన్స్‌ఫార్మన్‌ను షిఫ్ట్ చేయాలి...

కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డులోని ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్ట్ చేయాలని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అధికారులను కోరారు. స్థానిక ప్రజలకు ట్రాన్స్‌ఫార్మర్‌వల్ల ఇబ్బందులు వస్తున్న నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటికి మార్చాలన్నారు. వార్డు కమిటీ సభ్యులు సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు సాంబయ్య, రాజిరెడ్డి, స్థానికులు శ్రీమన్నారాయణ, జె. నారాయణ, కోటేశ్వర్‌రావు, తోట రమేష్, సురేందర్‌రెడ్డి, గోపాల్, ఉపేందర్, తుల్జారాం, సుబ్బారెడ్డి, నరసింహారావు, టి.సాంబయ్య లు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యలను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నం.2 ఎల్ఐజీ గృహాలలో తాగునీటి సరఫరాలో కలుషిత నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను గుర్తించి పరిష్కరించాలని అధికారులను కార్పొరేటర్ కావ్యారెడ్డి కోరారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నం.2 ఎల్ఐజీ 184 నుంచి 190 వరకు తాగునీటి సరఫరాలో డ్రైనేజీ నీరు కలిసి వస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో కార్పొరేటర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కాలనీలో మెజార్టీ ప్రజలు జలమండలి సరఫరా చేసే తాగునీటి పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను గుర్తించి కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డు కమిటీ సభ్యులు సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు సాంబయ్య, రాజిరెడ్డి, స్థానికులు శ్రీమన్నారాయణ, జె.నారాయణ, కోటేశ్వర్‌రావు, తోట రమేష్, సురేందర్ రెడ్డి, గోపాల్, ఉపేందర్, తుల్జారాం, సుబ్బారెడ్డి, నరసింహారావు, టి.సాంబయ్యలు పాల్గొన్నారు.

నేడు జేఎన్‌టీయూహెచ్‌లో రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 4 : జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నేడు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ప్రసన్న తెలిపారు. కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీలు, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

నేడు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశం

హైదర్‌నగర్: బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హోటల్ వన్ ప్లస్‌లో నిర్వహించనున్నట్లు బీజేపీ మేడ్చల్ జిల్లా నాయకుడు బల్గూరి రంగారావు గురువారం తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయ్ రహాత్కార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, జాతీయ నేత కిషన్ రెడ్డి సహా ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో యోగా సెంటర్ నిర్మాణంపై హైకోర్టు స్టే

కేపీహెచ్‌బీ కాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్ ఆవరణలో యోగా సెంటర్ నిర్మాణం చేయకుండా హైకోర్టు స్టే ఇవ్వడం జరిగిందని కోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు యు.శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర హౌసింగ్‌బోర్డు కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో 49 ఎకరాల విస్తీర్ణంలో ఎల్‌ఐజీ, ఎంఐజీ ప్లాట్స్‌ను నిర్మించగా 2.39 ఎకరాల స్థలాన్ని హైస్కూల్ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. గతంలో ఈ స్థలాన్ని హౌసింగ్‌బోర్డు బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు ప్రయత్నింగా స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు. తాజాగా ఈ స్థలంలో యోగా సెంటర్ నిర్మాణం చేయడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు నిధులు కేటాయించడం జరిగిందని దీనిపై హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. హౌసింగ్‌బోర్డు ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలంలో యోగా సెంటర్ నిర్మాణం చేయడం సరికాదని హైకోర్టు సూచిస్తూ స్టే ఇవ్వడం జరిగిందని దీనిపై తదుపతి విచారణ మూడు వారాలకు వాయిదా వేసిందని తెలిపారు.

పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



డ్రైనేజీకీ మరమ్మతు చేయిస్తున్న కార్పొరేటర్ దొడ్ల

హైదర్‌నగర్, జనవరి 4: ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ గురువారం పర్యటించారు. ఈసందర్భంగా స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్‌కు ప్రజలు విన్నవించారు. తక్షణమే పారిశుధ్య సిబ్బందిని పిలిపించి మరమ్మతులు చేయించారు. అనంతరం కార్పొరేటర్ దొడ్ల మాట్లాడుతూ డ్రైనేజీలను ఎప్పటికపుడు పరిశీలిస్తూ... తగిన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వార్డు సభ్యుడు రాజు, శివరాజ్, వెంకన్న, జిన్నయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్: హైదర్‌నగర్ డివిజన్ లేక్ వ్యూ కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రుద్రరాజు జానకిరామరాజు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. అన్ని కాలనీల్లో సీసీ రహదారుల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు జానకిరామరాజు తెలిపారు. టీఆర్‌ఎస్ నాయకుడు దామోదర్ రెడ్డి, మహదేవ్, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జానకిరామరాజు, చిత్రంలో దామోదర్ రెడ్డి

కల్యాణలక్ష్మితో పేదిండ్లలో భరోసా: ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జనవరి 4: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్‌లకు చెందిన 50 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, లక్ష్మీబాయిలతో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గురువారం తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకంలో పేదిండ్లలో పెండ్లి ఖర్చులపై ఎంతో భరోసా నెలకొందన్నారు. ఈ పథకం కింద ఇచ్చే మొత్తాన్ని సైతం పెంచిన ఘనత తమ సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, లక్ష్మీబాయి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మాచర్ల భద్రయ్య, వీఆర్‌వో శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్, చంద్రారెడ్డి, కాశీనాథ్ యాదవ్, కార్తీక్‌రావు, పోతుల రాజేందర్, వెంకటస్వామి, రాము, శంకర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ఎంతో సంతృప్తి

సామాజిక సేవలో ఎంతో సంతృప్తి లభిస్తుందని, స్వీయ సేవతో పాటు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సావిత్రీ బాయి పూలే జన్మదినం సందర్భంగా పూలె ఉమన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సామాజిక సేవకురాలు అవార్డు పొందిన మాదాపూర్ డివిజన్ కృష్ణనగర్‌కు చెందిన మీనంపల్లి ఉమను అరికెపూడి గాంధీ తన కార్యాలయంలో అభినందించారు. విద్యార్థులు, యువతీ యువకులు తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు. శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయనున్న 27 పార్కుల పనులపై ఎమ్మెల్యే గాంధీ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ రాజేందర్ కుమార్‌తో తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచాలని పేర్కొన్నారు. పనులు మందకొడిగా సాగుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో ఉన్న స్థలాలను గుర్తించి, చెరువు గట్టు ప్రాంతాలను ఉద్యాన వనాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. ఎఫ్‌ఆర్‌వో మోయిజుద్దీన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, లక్ష్మీబాయి

జేఎన్‌టీయూహెచ్‌లో ఇంకుడు గుంతలను పరిశీలించిన జీహెచ్‌ఎంసీ ఇంజినీర్లు



ఇంజక్షన్ బోర్‌వెల్ ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ ఇంజినీర్‌ల బృందం

కేపీహెచ్‌బీ కాలనీ: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన ఇంజక్షన్ బోర్‌వెల్ ఇంకుడు గుంతల విధానాన్ని జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. సీబీయూడీ ప్రాజెక్టులో భాగంగా ఇండివిజువల్ కెపాసిటీ బిల్డింగ్ 3 రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణలో పాల్గొన్న జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు గురువారం జేఎన్‌టీయూహెచ్‌లో బోర్‌వెల్ ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్సిటీ నీటి వనరుల విభాగం అధిపతి ఎంవీఎస్‌ఎస్ గిరిధర్ ఇంజినీరింగ్ అధికారులకు ఇంజక్షన్ బోర్‌వెల్ ఇంకుడు గుంతల పనితీరును వివరించారు. ఈ విధానంలో వర్షంనీటిని భూమిలోకి ఇంకించడం వల్ల భూగర్భ జలాల నీటిమట్టం పెరగడం జరిగిందని, నీటిలో ఫ్లోరైడ్ శాతం తగ్గినట్లు నిర్ధారణ అయిందని వివరించారు. ఏడాది కాలంలో పది కోట్ల వర్షం నీటిని భూమిలోకి ఇంకించడం జరిగిందని, పది మీటర్ల నీటిమట్లం పెరిగిందని తెలిపారు. ఇంజక్షన్ బోర్‌వెల్ ఇంకుడు గుంతల విధానం సత్ఫలితాలను ఇవ్వడం జరుగుతుందని ప్రతిచోట ఇలాంటివి ఏర్పాటు చేసుకోవచ్చని వివరించారు.

కూలిన సెంట్రింగ్ కర్రలు.. తప్పిన ప్రమాదం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని దయార్‌గూడలో 5-4-60 ఇంటి నంబరులో మూడంతస్తుల భవనం నిర్మాణంలో ఉంది. గురువారం మూడవ స్లాబ్ వేస్తున్న సమయంలో సెంట్రింగ్ కర్రలు జరిగి సెంట్రింగ్ డబ్బాలు ఒక్కసారిగా పడి పోయాయి. దీంతో పెద్ద శబ్ధం రావడంతో అక్కడ పని చేస్తున్న కూలీలతో పాటు చుట్టు పక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. పెద్ద శబ్ధం అవడంతో నిర్మాణంలో ఉన్న భవనం కుప్ప కూలిందన్న పుకారు జరిగింది. హుటా హుటిన కూకట్‌పల్లి సర్కిల్ డీసీ మంగతాయారు, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మూడవ అంతస్తు స్లాబ్ వేస్తుండగా సెంట్రింగ్ కర్ర పక్కకు జరిగి సెంట్రింగ్ డబ్బాలు పడి పోవడంతో శబ్ధం అయిందని, ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని డీసీ తెలిపారు. ఇదిలా ఉండగా నిర్మాణదారుడు కనీస జాగ్రత్తలు పాటించకుండా నిర్మాణం చేపడుతుండటంతో కూలిన సెంట్రింగ్ కర్రలు పక్కనే ఉన్న భవనంలో పడ్డాయి, అంతే కాకుండా స్లాబ్ కోసం వేసిన కాంక్రిట్ భవన ఆవరణలో పడింది. జాగ్రత్తలు పాటించకుండా నిర్మాణం చేపడుతున్నా ఇంటి యజమానికి నోటీసులు జారి చేస్తున్నట్టు డీసీ తెలిపారు.



సంఘటన స్థలాన్ని సందర్శిస్తున్న డీసీ మంగతాయారు



వివేకానందనగర్ కాలనీ కమాన్ వద్ద జాతీయ రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ

మురుగునీటితో స్థానికుల ఇక్కట్లు

కూకట్‌పల్లి, జనవరి4(నమస్తే తెలంగాణ): కూకట్‌పల్లిలో జాతీయ రహదారిపై గురువారం డ్రైనేజీ పొంగి వివేకానందనగర్ కాలనీ కమాన్ వద్ద నుంచి కూకట్‌పల్లి రామాలయం రోడ్డు వరకు మురుగు నీరు పారి సమీప కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి డ్రైనేజీ పొంగి మురుగు నీరు ప్రవహించిన కూకట్‌పల్లి సర్కిల్ అధికారులు పట్టించుకోలేదు, దీంతో వివేకానందనగర్ కాలనీ నుంచి ప్రారంభమైన నీరు ప్రవహిస్తు బాగ్‌అమీర్, రామాలయం గుండా శాంతి నగర్ వదరకు ప్రవహించి రోడ్డు పూర్తిగా మురుగు నీటితో నిండి పోయింది. జాతీయ రహదారిపై ఉన్న ప్రధాన పైప్‌లైన్ పొంగడంతో మురుగు నీరు వేగంగా పారి కాలనీలలో చేరింది. అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోలేదని కాలనీ వాసులు ఆరోపించారు.

వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించిన కార్పొరేటర్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్ల చెరువు కట్టపై జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ గురువారం పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ వర్క్ పూర్తయితే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పార్కు ఏర్పాటు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివప్రకాష్, టీఆర్‌ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు



కూరగాయలు	ధరలు	కూరగాయలు	ధరలు
ఆలుగడ్డ	16	క్యాబేజీ	14
టమాట	11	క్యారట్	46
వంకాయ	23	దోండాకాయ	25
బెండకాయ	31	కీరా	19
గోకరకాయ	31	దోసాకాయ	20
చిక్కుడుకాయ	38	చామగడ్డ	41
మిర్చి	31	క్యాప్సికమ్	44
బీనీస్	28	గోబీ	31
బీరకాయ	31	బీట్‌రూట్	19
కాకరకాయ	31	సోరకాయ	15

ఘనంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినం




శంభీపూర్ రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, ఎంపీపీ సన్నకవిత శ్రీశైలంయాదవ్, నేతలు రఫీ, టీఆర్ఎస్ నాయకులు జెమ్మి దేవేందర్ తదితరులు

పేట్‌బషీరాబాద్, జనవరి 4 : రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి శంభీపూర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తల నడుమ కేకును కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, ఎంపీపీ సన్న కవితశ్రీశైలంయాదవ్, సౌత్ సెంట్రల్ రైల్వేబోర్డు మెంబర్ దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మహ్మ ద్ రషీదాబేగంరఫీ, మంత్రి సత్యనారాయణ, శాంతిశ్రీ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ కావలి గణేశ్, శనిగల ప్రమీలసాయిలు యాదవ్, కొమ్ము మంగమ్మ, అర్కల అనంతస్వామి, ఆగం పాండు, టీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి డప్పు కిరణ్, శ్రీధర్‌యాదవ్ అధికారులు, అభిమానులు కార్యకర్తలు పూలబొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పుట్టిన రోజును పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ నివాసం మొత్తం గులాబీ శ్రేణులతో నిండిపోయింది.

బహిరంగంగా సర్కిల్ వ్యర్థాల పారబోత



కుత్బుల్లాపూర్ మునిసిపల్ కార్యాలయం ప్రహరీ వద్ద వ్యర్థాలను పారబోస్తున్న దృశ్యం

పేట్‌బషీరాబాద్, జనవరి 4 : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సేకరించిన వ్యర్థాలను సిబ్బంది కార్యాలయం పక్కనే పారబోస్తున్నారు. స్వచ్ఛ నగరంగా మార్చాలని ప్రజలకు చైతన్యపర్చుతున్న అధికారులు వారు మాత్రం చైతన్యకాలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పోస్తే జరిమానాలు విధించే అధికారులు మాత్రం నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముందు వారు మారి ప్రజలను మార్చాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు ఎఫ్ఎస్ఓల స్నాతకోత్సవం

పేట్‌బషీరాబాద్, జనవరి 4 : గండిమైసమ్మదుండిగల్ మండలం దూలపల్లిలోని టీఎస్ ఫారెస్ట్ అకాడమీలో ఈనెల 5వ వేదీన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు(ఎఫ్ఎస్ఓ)లు స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ కోట తిరుపతయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం గం.10:30 లకు కవాతు ప్రదర్శనతో వేడుకలు ప్రారంభమై గం.1 గంటకు బంగారు పథకాలు, ధృవపత్రాల అందజేతతో వేడుకలు ముగుస్తాయన్నారు.



రాష్ట్ర కార్యదర్శిగా నల్ల ప్రసాద్‌గౌడ్

తెలంగాణ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నల్ల ప్రసాద్‌గౌడ్

కుత్బుల్లాపూర్, జనవ రి 4 : తెలంగాణ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నల్ల ప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగేటి నారాయణ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన

సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు



ప్రథమ,ద్వితీయ బహుమతి పొందిన మల్లంపేట, భగత్‌సింగ్‌నగర్ హైస్కూల్ విద్యార్థులు

జీడిమెట్ల, జనవరి 4 : గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ పరిధి షాపూర్‌నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ సైన్స్ ఒలంపియాడ్‌లో భాగంగా గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. విర్కో ల్యాబరేటరీస్, జన్యా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌లో నీటి సంరక్షణ, భూసంరక్షణ అంశాలపై 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు 37 ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విర్కో ల్యాబరేటరీస్ ప్రవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఊహించని రీతిలో ఎగ్జిబిట్‌లను రూపొందించారని ఆయన ప్రశంసించారు.

విద్యార్థులక బహుమతులు ప్రధానం

విద్యార్థులు ప్రదర్శించిన 37 ఎగ్జిబిట్‌లలో ప్రథమ బహుమతిని మల్లంపేట జెడ్పీహెచ్ఎస్, ద్వితీయ బహుమతి భగత్‌సింగ్‌నగర్, తృతీయ బహుమతి షాపూర్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు కైవసం చేసుకున్నాయి. ప్రోత్సాహక బహుమతులను గాంధీనగర్, గాజులరామారం, షాపూర్‌నగర్ హైస్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు.విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో జన్యా ఫౌండేషన్ డైరెక్టర్ కృష్ శ్రీవాస్తవ, ప్రోగామ్ మేనేజర్ కె సురేందర్ కుమార్, టీమ్ కో-ఆర్డినేటర్ డి అంకారావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వెంకటరత్నం, స్థానిక ప్రధానోపాధ్యాయులు కె అర్చనలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ ఎస్సై సంజీవరెడ్డికి అరుదైన గౌరవం

పేట్‌బషీరాబాద్, జనవరి 4 : కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సంజీవరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. నాటుసారా(గుడుంబా)ను నిషేధించడంలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ అవార్డులను ప్రకటించారు. ఇందులో మేడ్చల్ జిల్లా నుంచి సంజీవరెడ్డి ఎంపికవగా గురువారం అకున్‌సబర్వాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అదే విధంగా బాలానగర్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివకుమార్‌కు సైతం అవార్డు వరించిందని సంజీవరెడ్డి తెలిపారు. తమ సేవలను గుర్తించి అవార్డును ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, ఈ అవార్డు మాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.



ఎస్సై సంజీవరెడ్డికి అవార్డును అందజేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్

కుత్బుల్లాపూర్

ntnews.com nthyd.com

పెరిగిన కేబుల్ స్లాబ్ రేట్లకు సహకరించండి

వినియోగదారులకు కేబుల్ ఆపరేటర్ల సంఘం విజ్ఞప్తి



సమావేశంలో పాల్గొన్న కేబుల్ ఆపరేటర్స్

కుత్బుల్లాపూర్, జనవరి 4 : జీఎస్టీ విధానంలో కేబుల్ ఆపరేటర్ల నెల వారి బిల్లు పై 18 శాతం నుంచి 5 శాతం స్లాబ్‌గా మార్చాలని కుత్బుల్లాపూర్ కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాలను కోరారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుదర్శన్‌రెడ్డినగర్‌లో ఓ అపార్టుమెంట్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి కేబుల్ ఆపరేటర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానంద్‌లు పాల్గొని కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై చర్చించారు. గత 10 సంవత్సరాలుగా నెల వారి చార్జీలు పెంచలేదని, గతంలో 70 ఛానళ్ళు ప్రసా రం చేసేవాళ్లమన్నారు. మార్చి 2017 నుంచి డిజిటేషన్ అమలులోకి రావడంతో ఈ విధానంతో ప్రతి సెటాప్ బాక్స్‌కు నెలవారి బిల్లు చెల్లించుచున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో నెలనెల టెక్నిషియన్స్‌కు జీతాలు, కరెంటు బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఈ నెల 18 నుంచి నెల వారి బిల్లు రూ.300 లు చెల్లించాలని వినియోగదారులకు తెలియజేశారు. కేబుల్ ఆపరేటర్ ఇచ్చే ఛానల్స్‌కు గాను, డీటీహెచ్ ఇచ్చే పే ఛా నల్స్ ధర రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. డీటీహెచ్ వారు నెలకు రూ.150 నుంచి 200 లు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ప్రదీప్‌రెడ్డి, వి.వి. రమణ, మోహన్‌లాల్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఎన్‌ఆర్‌వీజేఐఈటీలో ప్రాంగణ నియామకాలు



ఉద్యోగం దక్కించుకున్న విద్యార్థిని అభినందిస్తున్న జేపీ.మోర్గాన్ ప్రతినిధులు

దుండిగల్, జనవరి4(నమస్తేతెలంగాణ): బాచుపల్లి మండల కేంద్రం పరిధిలోని వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులకు టీసీఎస్, క్యాప్‌జెమిని వంటి దిగ్గజ సంస్థలు పెద్దసంఖ్యలో నియమించుకున్నాయి. టీసీఎస్‌లో 228మంది, క్యాప్‌జెమినిలో 92మంది విద్యార్థులు ఉద్యోగాలు దక్కించుకున్నారు. 2018బ్యాచ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 43 కార్పొరేట్ సంస్థలలో మొత్తంగా 648మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈసందర్భంగా కార్పొరేటర్ సంబంధాల అధికారి కే.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ మైక్రొసాఫ్ట్, అమెజాన్, ఎన్‌సీఆర్, జేపీమోర్గాన్, డెలాయిట్ వంటి ప్రముఖ సంస్థలో తమ విద్యార్థులకు గరిష్టంగా రూ,14లక్షల వార్షిక ఆదాయాన్నిచ్చి ఆయా సంస్థలో ఉద్యోగాలనిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతర కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడాలి

కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి

తార్నాక, జనవరి4 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యా సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తార్నాక డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి, లాలాపేట గడీ హైస్కూల్ హెచ్‌ఎం. ప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం లాలాపేటలోని గడీ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్యను అమలు చేసిందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంగా మారనుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు సునీల్‌ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, మల్లేశం, ప్రమీళారాణి డీఐఓఎస్ జె.ప్రసన్న, సీనియర్ అధ్యాపకురాలు ప్రసన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ మోర్చా ఎల్లప్పుడూ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుంది



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు.

కూకట్‌పల్లి, జనవరి4(నమస్తే తెలంగాణ): మజ్దూర్ మోర్చా ఎల్లప్పుడు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, రాష్ట్ర మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు వి. చంద్రశేఖర్ అన్నారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై మజ్దూర్ మోర్చా ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని, కేంద్రంలో నరేంద్ర మోదీ కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారని అటల్ పెన్షన్ యోజన వంటి అద్భుతమైన పథకమే అందుకు నిదర్శనమని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కార్మికులను బీజేపీ చేరువ చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అన్ని మోర్చాలను బలోపేతం చేసి పార్టీని అధికారంలో నిలపడమే లక్ష్యమని అందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకర్ రావు, జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి, అసెంబ్లి కన్వీనర్ రవికుమార్ గౌడ్, కో- కన్వీనర్ తేము వేణుగోపాల్, నాయకులు ఏ. శ్రీధర్, లక్ష్మిణ్, లక్ష్మణ్, మల్లేష్, రాజు గౌడ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల పడ్డ రోడ్డుకు మరమ్మతులు



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్య


కూకట్‌పల్లి, జనవరి4(నమస్తే తెలంగాణ): బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ ప్రధాన రహదారిలలో ఏర్పడిన గుంతలను కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్యా తక్షణ మరమ్మత్తుల బృందంతో మరమ్మతులు చేయించారు. గుంతలను సీసీ మిశ్రమంతో పూడ్పించారు.

అంబేద్కర్‌నగర్‌లో

'అద్దం'లా అంతర్గత రోడ్లు

- అందరి సహకారంతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం
- అంతర్గత రహదారుల నిర్మాణాలు పూర్తి
- నీటి సౌకర్యం కోసం మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు
- మురుగు కాలువల సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్‌నగర్ నిరుపేదల కాలనీలలో సమస్యలను పరిష్కరించేందుకు సంక్షేమ సంఘం నడూం బిగించింది. హైదరాబాద్ మహానగరంలో 'మన నగరం' పథకం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రాంభించిన నేపథ్యంలో నగర పురపాలక మంత్రి కేటీఆర్ అమలు పరుస్తున్న పాలనా విధానాలు అంబేద్కర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను ఆకర్శించాయి. దీంతో వారంతా కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి పథకాలకు అనుగుణంగా ప్రత్యేక నిధులను రాబట్టుకోవడంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ నసీర్ సఫలీకృతులయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో సంపూర్ణ అభివృద్ధిని సాధించిన సంఘం ప్రతినిధులు ప్రజలకు చేరువయ్యారు. అభివృద్ధిలో ప్రస్తుతం అందరి దృష్టి అంబేద్కర్‌నగర్‌పైనే కేంద్రీకృతమైంది. వివరాలల్లోకి వెళ్లితే...



కాలనీలోని అంతర్గత రోడ్లు అప్పుడు...ఇప్పుడు



కాలనీలో అభివృద్ధి పర్చిన పనులు.. వాటర్ ట్యాంక్, బోర్‌వెల్

కుత్బుల్లాపూర్, జనవరి4: సుమారు మూడు దశాబ్దాల క్రితం ఈ కాలనీ అంబేద్కర్‌నగర్‌గా ఏర్పాటైంది. కుత్బుల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలనా సమయంలో స్థానిక నిరుపేదకు గ్రామ శివారులో 100 గజాల చొప్పున ఇండ్ల స్థలాలను కేటాయిండంతో కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఎవరికి వారుగా తమ ఇండ్లను నిర్మించుకున్నారు. కాని కాలనీలో అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నిలిచిపోయింది. గ్రామ పంచాయతీ నుంచి మున్సిఫల్ వరుకు విస్తరించి గ్రేటర్‌లో విలీనమైనా అభివృద్ధిలో మాత్రం అట్టడుగులోనే ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్థానిక సంఘం నాయకులు కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల ద్వారా తెలుసుకుంటూ అభివృద్ధి పనులను కాంక్షించారు. కాలనీలో నెలకొన్న ప్రజా ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులకు, ఎమ్మెల్యేకు వివరించారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్‌లో 'మన నగరం' కార్యక్రమం ఇటీవలే కేటీఆర్ ప్రారంభించారు. కాలనీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ చేసిన అభ్యర్థనల మేరకు పురపాలక మంత్రి కేటీఆర్ ఆదేశాల అనుసారంతో ప్రతిపాదనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కాలనీలో అంతర్గత రోడ్ల పనుల కోసం రూ.24.60 లక్షలు మంజురు చేశారు. దీంతో కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనుల జోరందుకున్నాయి. ప్రస్తుతం నిర్మాణనంతరం అంతర్గత రోడ్లు అద్దంలా మేరిసి పోతున్నాయి. 'మన నగరం' కార్యక్రమంతో చేపడుతున్న నిర్వాణ పనుల జోరు ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ఒక్కొటిగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పించడంతో పాటు సామాజిక అభివృద్ధి వారికి సాధ్యమైంది. ఇటీవలే కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు.. భూగర్భ మురుగు కాలువలు... మంచి నీటి వసతి కల్పనలో భాగంగా ఇంటింటికి నల్లా కనెక్షన్లు, కాలనీలోని వీదులలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. కాలనీలో అభివృద్ధి కోసం స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు నిర్విరామంగా చేసిన కృషి ఫలించింది. స్థానికంగా ప్రజలు అభివృద్ధిని చూసి హర్షిస్తున్నారు.



కాలనీలోని అంతర్గత రోడ్లు అప్పుడు...ఇప్పుడు



దిర్ఘకాలిక సమస్యకు పరిష్కారష్కారమే ధ్యేయంగా...

కాలనీ ప్రజల సహకారంతో తాను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వ్యక్తి గతంగా కలసి కాలనీ దయనీయ స్థితి గూర్చి వివరించడం జరిగింది.అయితే ఇటీవల 'మన నగరం' పథకం కార్యక్రమాన్ని ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించడం హర్షణీయం. దీంతో తమ ప్రాంతానికి అభివృద్ధి పనులకు కలసి వస్తుంది. ఇటీవల ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలుసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరాను.ఎమ్మెల్యేతన విన్నపాన్ని మన్నించి కాలనీ అభివృద్ధి కోసం నిధులను మంజూను చేయించారు.ప్రజా బలంతో కాలనీలో సమస్యల రహితంగా అభివృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నాను. అందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ పారిజాతలకు కృతజ్ఞతా భావంతో రుణపడి ఉంటాను.

-ఎండీ.నసీర్, అంబేద్కర్‌నగర్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు



సమష్టి గా కృషి చేస్తేనే ఫలితం...

కాలనీలో సంక్షేమ సంఘం ప్రతినిధులు సమష్టిగా కృషి చేయడంతోనే వారి కృషి ఫలించింది. కాలనీలో సంఘం ప్రతినిధులు అంతా సమస్యలపై అలుపెరగనని పోరాటం చేయడమే అభివృద్ధి సాధ్యమైంది. అందుకు కాలనీ అధ్యక్షుడు బాధ్యతగా వ్యరించడం హర్షణీయంగా చెప్పవచ్చు.

-ఎస్. రాజేశ్వర్‌రావు,స్థానిక నివాసి



సమస్యలపై ప్రత్యక్ష యుద్ధం...

కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ నసీర్ స్థానిక సమస్యలపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించారు. స్థానిక పాలకులు సైతం సమకరించకపోయినా తనే స్వయంగా అదికారులతో నేరుగా చర్చించి అనుకున్నది సాధించడం ఆయనలోని పట్టుదలకు నిదర్శనం. కాలనీలో సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే వరకు నిర్విరామంగా కార్యాలయాల చుట్టూ తిరిగి పనులను సాధించే వ్యక్తి ఎండీ నసీర్‌గా చెప్పవచ్చు.

-ఎస్కే. ఖయ్యూమ్, స్థానిక నివాసి

అగ్ని ప్రమాదాల నివారణలో ముందంజ

- అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో తగ్గిన ప్రమాద తీవ్రత
- మంత్రులు కేటీఆర్, నాయిని చొరవతో పారిశ్రామికవాడలో ఏర్పాటు
- ఫలించిన ఐలా పాలవకవర్గం కృషి
- మూడేండ్లలో 180కి పైగా ప్రమాదాలు
- సకాలంలో స్వదించడంతో తప్పిన ఘోరాలు



ఫోమ్, వాటర్ డీసీపీ వాహనం

చర్లపల్లి, జనవరి 4: చర్లపల్లి పారిశ్రామికవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రం సత్ఫలితాలను ఇస్తుంది. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన పారిశ్రామికవాడ ప్రస్తుతం దినదినాభివృద్ధి సాధిస్తుంది. 15 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న అగ్రిమాపక కేంద్రం ఏర్పాటు.. తెలంగాణ ఏర్పడిన మూడు నెలల్లోనే ఏర్పరచడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ఐదోఫేజ్‌లో సుమారు తొమ్మిది వందలకు పైగా పరిశ్రమలు కలిగి ఉన్న పారిశ్రామివాడలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం వాటిలుతున్నట్లు ఐలా పాలకవర్గం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకురావడంతో అత్యాధునిక పరికరాలు, వాహనాలను కేటాయించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేశారు. 2016 నవంబర్‌లో ప్రారంభించిన అగ్నిమాపక కేంద్రంలో రెండు నెలల్లో పది ప్రమాదాలను నివారించింది. మూడేండ్లలో ఇప్పటి వరకు 180కి పైగా ప్రమాదాల్లో ఆస్తినష్టం జరగకుండా సకాలంలో స్వదించారు. 2016లో చర్లపల్లి పరిధిలో సుమారు 90కిపైగా ప్రమాదాలు జరగగా, 2017లో 80కిపైగా ప్రమాదాలు జరిగిన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అగ్నిప్రమాదంలో నష్టం జరగకుండా సకాలంలో స్వదించి ప్రమాదతీవ్రతను తగ్గించి ఆస్తినష్టం జర గకుండా చర్యలు తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అత్యాధునిక వాహనాలను కేటాయించిన ప్రభుత్వం

తొమ్మిది వేల లీటర్ల బ్రోజర్ వాహనం: ఇందులో నిరతంరం తొమ్మిది వేల లీటర్ల నీరు నిల్వ ఉంటుంది.

వాటర్‌తో పాటు ఫోమ్ వాహనం: నాలుగు వేల ఐదు వందల లీటర్ల నీరుతో పాటు ఎనిమిది వందల లీటర్ల ఫోమ్ నిల్వ ఉంటుంది.

ఫోమ్, నీరుతో పాటు డీసీపీ వాహనం: నూతనంగా ఈ వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. వాటర్, ఫోమ్‌తో పాటు డ్రై కెమికల్స్ పౌడర్ నిల్వ ఉండే వాహనం

బుల్లెట్ వాహనాలు: అగ్ని ప్రమాద కేంద్రంలో రెండు బుల్లెట్ వాహనాలను కలిగి ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చెరుకొని ఫోమ్‌తో ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు.



ఆధునిక వాహనాలతో ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రం

మొక్కలను సంరక్షిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన హరితహారం నిరంతరం సాగిస్తూ స్థానికులకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయడం గమనార్హం.

మంత్రులు కేటీఆర్, నాయినిలతో సాధ్యమైంది



గత పాలకుల పాలనలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం పలు మార్లు తిరిగిన పట్టించుకోలేదు. పారిశ్రామికవాడ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, నాయిని నర్సింహ్మారెడ్డిల దృష్టికి తీసుకువెళ్లడంతో మూడు నెలల్లోపు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకొవడంతో పాటు అత్యధునిక వాహనాలను కేటాయించారు.

- ఐలా చైర్మన్ సుధీర్‌రెడ్డి

సకాలంలో స్పందిస్తున్నాం..



చర్లపల్లి అగ్నిమాపక కేంద్రం పరిధిలో ఎక్కడ ప్రమాదం జరిగిన సకాలంలో స్పందిస్తున్నాం. సమాచారం అందిన వెంటనే బుల్లెట్ వాహనాలను పంపించడంతో పాటు అవసరమైన వాహనాలను సంఘటన స్థలానికి పంపించి ప్రమాద తీవ్రతను తగ్గించడంతో పాటు ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

- శేఖర్‌రెడ్డి, అగ్నిమాపక కేంద్రం అధికారి

పారిశ్రామికవాడ అభివృద్ధికి చర్యలు



పారిశ్రామికవాడను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పారిశ్రామికవాడలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. హరితహారాన్ని స్ఫూర్తిగా తీసుకొని సుమారు ఇరువై వేల మొక్కలను సంరంక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- ఐలా కార్యదర్శి రోషిరెడ్డి

కేంద్రం ఏర్పాటుతో ఎంతో మేలు



చర్లపల్లిలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయడంతో ఎంతో మేలు జరుగుతుంది. గత మూడు నెలల క్రితం పారిశ్రామికవాడలోని హెచ్‌పీసీఎల్ లో జరిగిన ప్రమాదంలో పెద్ద నష్టం జరగకుండా అధికారులు సకాలంలో స్పదించి మంటలను అర్పివేశారు. అదేవిధంగా నివాస ప్రాంతంలో ఎక్కడ ప్రమాదం జరిగిన ఆస్తీ నష్టం జరగుకుండా సకాలంలో స్పదించడం హర్షనీయం.

- అనిల్‌కుమార్, స్థానికుడు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): నాచారానికి చెందిన పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండీ.అన్వర్, జీఎస్ హన్మంత్, చంద్రమౌళి, రాజిరెడ్డి, మోర నర్సింహారెడ్డి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్, జనవరి 4: ఉప్పల్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం రామంతాపూర్ నెహ్రూనగర్ లోని కార్యాలయంలో 10మంది లబ్దిదారులకు, రూ.75వేల చొప్పున కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమంకోసం నిరంతరం పని చేస్తానన్నారు. ప్రభుత్వం రూపొందించిన స్కీంలు ప్రజలకు అందేలా కృషిచేస్తామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తున్నామని తెలిపారు. ప్రజాసమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ తహాసిల్దారు రమేష్ తోపాటు పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

చెక్కుల పంపిణీ ఇంటివద్ద చేపడతారా?

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం పేదల కోసం ఇస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ఇంటివద్దకు పిలుపించుకొని ఇవ్వడం శోచనీయమని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వకుండా డివిజన్‌కు సంబంధించిన చెక్కులు పంపిణీ చేయడం సరికాదన్నారు. నాచారంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌కు సంబంధించిన చెక్కులను బీజేపీ నాయకులను పిలుపించుకొని వారి సమక్షంలో అందజేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కార్పొరేటర్లపై చిన్నచూపు చూస్తున్న అధికారులు, ఎమ్మెల్యే తీరుపై కలెక్టర్, సీఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కార్పొరేటర్ శాంతిసాయిజెన్



'ఎర్రోళ్ల'కు శుభాకాంక్షలు తెలిపిన కార్మికనేతలు



శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం టీఆర్ఎస్ నేతలు, కార్మిక సంఘం ప్రతినిధులు కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రూప్‌సింగ్, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నారాయణ, టీఆర్ఎస్‌కేవీ ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్‌లాల్, రమావత్, గిరికిశోర్ పాల్గొన్నారు.

పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేయాలి:గొల్లూరి



సమావేశంలో మాట్లాడుతున్న గొల్లూరి అంజయ్య

మల్లాపూర్, జనవరి 4: టీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వార్డు కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ సమక్షంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి పనులను సంక్షేమ పథకాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీకి విరుద్దంగా ఎవరూ అతిక్రమించినా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావన్‌కుమార్ గౌడ్, బోదాసురవి, కృష్ణవేణి, రాజుపెరిక, రమేష్, అలివేలు, భారతి, పర్వీన్, జి.సోములు, బాల్‌రాజ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. నాచారం డివిజన్ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిల్లా అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజు చేత కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ చిలుకానగర్ టీఆర్ఎస్ నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిట్టల నరేష్, పేరబోయిన వెంకటేశ్వర్లు, కల్వల సంతోష్, సురేష్, బాలరాజు, సేతరాజు, నరేష్, గోపి, ప్రవీణ్, శివ, సందీప్, నవీన్ పాల్గొన్నారు.

- ఉప్పల్, నమస్తే తెలంగాణ

స్వచ్ఛతపై విస్తృత ప్రచారం, అవగాహన

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని డిప్యూటీ కమిషనర్ డా.ఎన్.యాదగిరిరావు అన్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో శానిటరీ పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. కాలనీలోని ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్కిల్‌ను స్వచ్ఛ సర్కిల్‌గా రూపొందించడానికి తగిన కృషిజరుగాలన్నారు.

ఉప్పల్

ntnews.com nthyd.com

శాంతిస్వరూప్ భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): సీఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతిస్వరూప్ భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్ జనవరి 5న ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. జోనల్ అవుట్ డోర్ క్రికెట్, వాలీబాల్ పోటీలు ఎన్జీఆర్ఐలో ఉదయం 10 గంటలకు ప్రారంభ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ క్రికెటర్ అంబటి రాయుడు హాజరవుతారని చెప్పారు.

పూలే అవార్డు గ్రహీతకు సత్కారం



మల్లేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆర్.క్రిష్ణయ్య

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఢిల్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డును అందుకున్న చిలుకానగర్‌కు చెందిన డీఎస్ఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల మల్లేష్ ముదిరాజ్ గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆర్.క్రిష్ణయ్యను కలిశారు. ఎమ్మెల్యే ఆర్.క్రిష్ణయ్య ఈ సందర్భంగా మల్లేష్‌ను అభినందించారు. పూలే అవార్డు గ్రహిత మల్లేష్ ముదిరాజ్ ఆత్మీయ అభినందన సభకు రావాల్సిందిగా ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సభ నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్, సుదర్శన్, నీరుడు కృష్ణ, పద్మారావు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

'చేనేత పదర్శనను సద్వినియోగం చేసుకోవాలి'



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వప్న

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): హబ్సిగూడ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో గురువారం చేనేత చైతన్యవేదిక ఆధ్వర్యంలో చేనేత వస్త్రప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి, టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. ప్రదర్శనలోని చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత చీరను కార్పొరేటర్ కొనుగోలు చేశారు. నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, హబ్సిగూడ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మారం ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసాలి రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, నేతలు గోపాల్‌రెడ్డి వనంపల్లి, విఠల్, చేనేత చైతన్యవేదిక ప్రతినిధి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

'ప్రకృతి దేవతలను ఆరాధించే వారిని జాగృతం చేస్తాం'

రామంతాపూర్, జనవరి 4: ప్రకృతి దేవతలను ఆరాధించే పూజారి జాతిని జాగృతం చేస్తామని జేఎంబీ గిరిజన సేవాసంఘ్ రాష్ట్ర మహిళా నాయకురాలు శీలం హరిత పేర్కొన్నారు. గురువారం రామంతాపూర్‌లోని కామాక్షిపురంలో మహిళా సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేవుళ్ళు, దేవతలు ఆవహించే పూజారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆలయాలలో రిజర్వేషన్ ప్రకారం పూజారులుగా నియమించాలన్నారు. గ్రామ పూజారులకు రూ.6వేల జీవన భృతి కల్పించడంతో పాటు ధూప దీప నైవేద్యాల ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమంలో మహిళలు రంగమ్మ, కె.రాధిక, జి.ఇంగలక్ష్మి, రాధ, బి.వెన్నెల, పూజ, సునంద, రేణుక, దేవమ్మ, యాదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం స్థల పరిశీలన

మల్లాపూర్, జనవరి 4: మీర్‌పేట్ డివిజన్‌లో ప్రజల సౌకర్యార్థం ఇండోర్ స్టేడియంను నిర్మించేందుకు కృషి చేస్తున్నాని కార్పొరేటర్ అంజయ్య అన్నారు. గురువారం మున్సిపల్ ఏసీపీ మైకేల్, టీపీఎస్ యమున తో కలిసి హెచ్‌బీకాలనీ ఇందిరనగర్ సమీపంలో స్టేడియం కోసం స్థల పరిశీలన చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే స్టేడియం పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నాని తెలిపారు. డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, కృష్ణవేణి, రఘు, అలివేలు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ఉదాసీనత పనికిరాదు

ఇన్‌చార్జి డీసీ యాదగిరిరావు



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జి డీసీ యాదగిరిరావు, ఏఎంఓహెచ్, అధికారులు

కాప్రా, జనవరి 4 : ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్సుఫీజు వసూళ్లను వేగవంతం చేయాలని కాప్రా సర్కిల్ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యాదగిరిరావు అన్నారు. ఆస్తిపన్ను వసూళ్లపై అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం తగదనీ, రోజువారి లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషిచేయాలని డీసీ సూచించారు. గురువారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్ను, ట్రేడ్‌లైసెన్సు ఫీజు వసూళ్లపై రెవెన్యూ, శానిటేషన్ సిబ్బందితో డీసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. పన్ను వసూళ్ల కోసం టాక్స్ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్‌తో పాటు ఆ ఏరియా జవాను, ఎస్ఎఫ్ఏలతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి రోజూ ఈ ప్రత్యేక బృందం ఖచ్చితంగా 30 ఆస్తులను పరిశీలించాలనీ, ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న వాటిపై మొదట దృష్టిసారించాలనీ, ఎట్టిపరిస్థితుల్లో సదరు ఆస్తుల బకాయిదారులను ఉపేక్షించవద్దన్నారు. ఆ తర్వాత మిగిలినవాటినుంచి వసూలు చేయాలని అన్నారు. పన్నులు చెల్లించనివారి ఆస్తులను, ముఖ్యంగా వాణిజ్య సముదాయాలు దుకాణాలకు సంబంధించి మొండిబకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ మార్చి 31లా భావించి రూ.30 నుంచి రూ.40లక్షలకు తగ్గకుండా పన్నులను వసూళ్లు చేయాలని అన్నారు. ఇకపై రోజు ఉదయం 9 గంటలనుంచే వారి,వారి ఏరియాల్లో వసూళ్లకోసం తిరుగాలని సూచించారు. ఆస్తిపన్ను బకాయిదారులు తమ పన్నులను వెంటనే చెల్లించి సర్కిల్ అభివృద్ధికి సహకరించాలని డీసీ కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ మైత్రేయి, వాల్యుయేషన్ అధికారులు సురేందర్‌గౌడ్, రవీందర్, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఎల్ ఈడీ లైట్లతో విద్యుత్ ఆదాచేయవచ్చు: కార్పొరేటర్ 'బేతి'



ఎల్ఈడీలైట్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బేతి స్వప్నాసుభాష్‌రెడ్డి

ఉప్పల్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఎల్ఈడీతో విద్యుత్‌ను ఆదాను చేసుకోవచ్చని హబ్సిగూడ కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి అన్నారు. హబ్సిగూడలోని మహేశ్వరీనగర్‌లో గురువారం ఎల్ఈడీ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రాంతాలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తుందన్నారు. కాలనీల్లో సీసీఎంఎస్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నారని, తద్వారా ఆటోమెటేడ్ ఆన్ ఆఫ్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. అన్ని కాలనీల్లో ఎల్ఈడీ సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ప్రజలకు అండగా నిలిచి వారికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్, నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి మారం, ముత్యంరెడ్డి మేకల, శివ నందికంటి, గరిక సుధాకర్, విఠల్, రాంచందర్, సూపర్‌వైజర్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ మెడల్ సాధించిన మసీహాకు ఘన స్వాగతం

మల్లాపూర్, జనవరి 4: నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో గత నెల జరిగిన అంతర్జాతీయ రెగట్టా క్రీడల్లో ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మసీహా సిల్వర్ మెడల్ సాధించింది. మసీహాతో పాటు పీఈటీలను ప్రిన్సిపల్ గ్రేస్ విమలమ్మతో విద్యార్థులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.



మసీహాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గ్రేస్

జేసీని కలిసిన కార్పొరేటర్ పావనీరెడ్డి

కాప్రా, జనవరి 4: మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిని ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ పి.పావనీరెడ్డి గురువారం కీసర సమీపంలోని వారి కార్యాలయాల్లో వేర్వేరుగా కలిసారు. డివిజన్ పరిధిలోని పేదవర్గాల ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, ఇంటి పట్టాలకు సంబంధించిన ప్రజలెదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వివరించారు. ముఖ్యంగా బీజేఆర్‌కాలనీలో స్థలాల మార్కెట్ విలువలు వేరుగా ఉండటం వల్ల ప్రజలు పడ్తున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మణిపాల్‌రెడ్డి, పలు కాలనీల నాయకులు పాల్గొన్నారు.

సెల్ టవర్ వద్దంటూ టవర్ సిబ్బందితో వాగ్వాదం

రామంతాపూర్, జనవరి 4: రామంతాపూర్ వివేక్‌నగర్ యాదయ్య హోటల్ ఎదురుగా బిల్డింగ్‌పై ఓ కంపనీ సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడంతో స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి. గురువారం రిలయన్స్ జియో టవర్‌ను కంపనీ ఏరియా మేనేజర్ రఘు సిబ్బందితో రావడంతో స్థానికులు తీవ్రవంగా వ్యతిరేకించి అతనితో వాగ్వివాదానికి దిగారు. మేనేజర్ రఘు మాట్లాడుతూ టవర్ ఏర్పాటువల్ల ఎలాంటి రేడియోషన్ ఉండదన్నారు. టవర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి స్థానికులను సముదాయించినా వినలేదు. కార్యక్రమంలో కొండాసుధాకర్‌రెడ్డి, మాజీకౌన్సిలర్ శ్రీనివాసాచారి, సీపీఎం నాయకుడు గౌస్, సత్యనారాయణ, అబ్దుల్‌కలాం, హైసర్, అంజమ్మ, రమేష్ పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్యశిబిరాలు



కార్మికులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చర్లపల్లి, జనవరి 4: పారిశ్రామికవాడలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ మిటౌన్ సికింద్రాబాద్ అధ్యక్షుడు, తులసి వైద్యశాల ఆర్ఎంఓ లయన్ డాక్టర్ శంకర్‌రావు అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ పారిశ్రామికవాడ ఫేజ్-2లోని త్రైసెన్ పరిశ్రమ వద్ద శిబిరాన్ని నిర్వహించి సుమారు 300 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఉచితంగా రక్త పరీక్షలు, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి పరీక్షలు, కంటి, దంత, నరాల బలహీనత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తులసీ వైద్యశాల బృందం, పారిశ్రామికవేత్తలు శంకరన్ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి'

చర్లపల్లి, జనవరి 4: మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ పావనీరెడ్డి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసీఐఎల్ చౌరస్తాలో కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.58,59లో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా జమ్మిగడ్డ, బీజేఆర్‌నగర్‌లో పేదలు ఎక్కువగా నివసముంటున్నారని, కొంత మందికి లబ్ది చేకూరగా మరి కొంత మంది ఇప్పటికే పట్టాలు ఇవ్వలేదని, దీంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. బీజేఆర్‌కాలనీలో గతంలో రిజిస్ట్రేషన్ చార్జీలను రూ.3500 వసూలు చేశారని, నేడు చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో ప్రభుత్వం తలపెట్టిన డబుల్ బెడ్‌రూంలో స్థానికులకు ఇళ్లను కేటాయించాలన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో పట్టాలు ఉన్న రెవిన్యూ అధికారులు ఇండ్ల నిర్మాణానికి అనుమతి నిరాకరించడంతో స్థానికులు అందోళనకు గురవుతున్నారని, వెంటనే అంబేద్కర్‌నగర్‌లో పట్టాలు ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణిపాల్‌రెడ్డి, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, డప్పు గిరిబాబు, బొడిగె రాజుగౌడ్, కడియాల బాబు, తూర్పాటి హనుమంత్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ గంధం జోత్స్నతో డీసీ సమావేశం

రామంతాపూర్, జనవరి 4: రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ గంధం జోత్స్న, వార్డుకమిటీ, ఏరియా కమిటీ మెంబర్లతో గురువారం ఉప్పల్ డీసీ యాదగిరిరావు సమావేశమయ్యారు. ఈసమావేశంలో డివిజన్ అభివృద్ధి, శానిటేషన్‌తో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లోని కాలనీలలో చెత్త, మట్టికుప్పలు పేరుకపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా పనిచేస్తే మంచి ఫలితాలొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డాక్టర్ ఉమాగౌరి, ఎస్ఎస్ కె.సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు 14వేల దరఖాస్తులు

ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ముగిసిన స్వీకరణ

ఓటర్ జాబితా సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది



కాకతీయనగర్‌లో ఇంటింటికి తిరిగి ఓటర్ల పేర్లను సర్వే చేస్తున్న సర్కిల్ సిబ్బంది

మల్కాజిగిరి, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్‌లో ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తయింది. ఓటర్ నమోదు జాబితా విడుదల అనంతరం జాబితాలో పేర్లు లేనివారికి దరఖాస్తులు చేసుకునేందుకు గత నెల డిసెంబర్ 31 వరకు గడువు ఇచ్చిన విషయం విధితమే. ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణతో పాటు ప్రత్యేక సదస్సులు నిర్వహించి దరఖాస్తులతో పాటు మార్పులు-చేర్పులకు అవకాశం కల్పించారు. దీంతో ప్రత్యేక సదస్సులతో పాటు, ఆన్‌లైన్‌లో 14017 దరఖాస్తులు వచ్చినట్లు మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్ వివరించారు. దరఖాస్తు చేసుకున్న వారి ఓటర్ నమోదును త్వరలోనే ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా రీ సర్వేను చేస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో 4, 75 వేల ఓట్లకుగాను ఓటర్ నమోదు ప్రక్రియ అనంతరం లక్ష 68 వేల ఓటర్లను తొలగించిన విషయం విధితమే దీంతో మరోమారు ఆవకాశం కల్పించడంతో 14017 వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుంది. దీంతో జాబితాలో మార్పులు జరిగే అవకాశం ఉంది.



ఓటరు జాబితా రీ సర్వేను పరిశీలిస్తున్న డీసీ వేణుగోపాల్(ఫైల్)

ఓటర్ల లిస్ట్‌లో పేర్లను సర్వే చేస్తున్న సిబ్బంది

వినాయక్‌నగర్: మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్‌నగర్ డివిజన్‌లోని ఓటర్ల లిస్ట్ ప్రకారం ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న మల్కాజిగిరి సర్కిల్ సిబ్బంది. గురువారం ఉదయం వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్‌లోని ఓటర్ లిస్ట్ లోఉన్న వారి పేర్లను సర్కిల్ సిబ్బంది కే నరేష్, ఫర్హాన్, జీ ప్రకాష్‌లు ఇంటింటికి తిరిగి ధ్రువీకరిస్తున్నారు. అయితే తమ పేర్లు గల్లంతైనట్లు వాపోయారు. కాకతీయనగర్, వినోభానగర్, భగత్‌సింగ్‌నగర్, కేశవనగర్, వినాయక్‌నగర్, దీన్‌దయాల్‌నగర్ తదితర కాలనీలలో మల్కాజిగిరి సర్కిల్ సిబ్బంది ఓటర్ల పేర్లను సవరించడానికి ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారు. ఓటు హక్కు లేనివారికి మరోసారి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం.

ఆన్‌లైన్‌లో 14వేల పైచిలుకు దరఖాస్తులు



ఓటరు నమోదుకు ఆన్‌లైన్‌లో 14వేల 17 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుత విడుదల చేసిన ఓటర్ జాబితాను రీ సర్వే చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఓటరు నమోదు చేస్తాం.

- వేణుగోపాల్, సర్కిల్ ఉపకమిషనర్

ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలి

టీఆర్‌ఎస్ నాయకులు జితేందర్‌రెడ్డి

గౌతంనగర్, జనవరి4: టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని టీఆర్‌ఎస్ నాయకులు ఆర్.జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ సాయినగర్ చౌరస్తాలో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయతో పాటు వార్డు సభ్యులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పరిశీలించారు. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రూ.7లక్షలతో సాయినగర్ చౌరస్తాలో కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సాయినగర్‌చౌరస్తాలో పాత కల్వర్టుతో చిన్నపాటి వర్షాలకు వరద, మరుగు రోడ్లపై చేరుతుందని తెలిపారు. ఈ పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. సాయినగర్ చౌరస్తాను త్వరలోనే అభివృద్ధి చేస్తామని అన్నారు. చౌరస్తా విస్తరణలో భాగంగా కల్వర్టు పనులను చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు వైడింగ్ చేసి సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటీవల వాటర్‌వర్క్స్, జీహెచ్‌ఎంసీ విభాగాలకు చెందిన అధికారులు పర్యటించి సాయినగర్ చౌరస్తా విస్తరణ కోసం ప్రణాళికలను సిద్ధం చేశారని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం నిధులు కోట్లాధిరూపాయలను కేటాయించరని తెలిపారు. గౌతంనగర్ డివిజన్‌లో జరిగిన అభివృద్ధితో పాటు అర్హులందరికి అందిన సంక్షే పథకాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని తెలిపారు.



సాయినగర్‌చౌరస్తాలో కల్వర్టు పనులను పరిశీలిస్తున్న జితేందర్‌రెడ్డి, తదితరులు

ఇందిరానెహ్రూనగర్, హిల్‌టాప్‌కాలనీ, బిహారీబస్తీల్లో పూర్తిగా ఇండ్ల పట్టాలను అందించామని తెలిపారు. గౌతంనగర్ డివిజన్‌లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, అందరికి సంక్షేమ పథకాలు అందాయని దీనికి కారణం టీఆర్‌ఎస్ ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది నరేందర్, వెంకటేష్, నాయకులు జేపీసీ వెంకన్న, కిట్టు, రాందాస్ సంతోష్‌ముదిరాజ్, దొబ్బ శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనం మారితేనే నగరం మారుతుంది..



కౌకూర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల నేతలు

అల్వాల్, జనవరి 4: మనం మారితేనే మన పరిసరాలు మన నగరం మారుతుందని మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. గురువారం కౌకూర్‌లో తడి-పొడి చెత్తపై మహిళా సంఘాలు నిర్వహించిన అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైనారు. స్వచ్ఛతలో ప్రతిబస్తీ, కాలనీ చెత్తరహితంగా మార్చడమే లక్ష్యంగా ప్రతి కార్యక్రమాన్ని నడిపించవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. ఇంట్లోనే తడి-పొడి చెత్తను వేరుచేసి రిక్షాకు వేయాలని కోరారు. దీనితో 90 శాతం చెత్త సమస్య పరిష్కారమైనట్లేనని అన్నారు. ఏఎంహెఓ హెలెన్ నిర్మల మాట్లాడుతూ అల్వాల్ ప్రజల సహకారంతో స్వచ్ఛ హైదరాబాద్‌లో సర్కిల్‌ను ముందువరుసలో నిలబెట్టామని, మరింత పట్టుదలతో చెత్తరహిత అల్వాల్ నిర్మాణానికి కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ జలందర్‌రెడ్డి, యూసీడీ ప్రాజెక్టు అధికారి రత్నరాణి, నాయకులు బి.సురేందర్ రెడ్డి, వార్డుసభ్యులు సాయిలు, సతీష్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే నిరంతరం విద్యుత్ సాధ్యమైంది



మంత్రి జగదీశ్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రకాశ్, సంఘం సభ్యులు

గౌతంనగర్, జనవరి4: ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి కృషి వల్లే రాష్ట్రంలో నిరంతరం విద్యుత్ సాధ్యమైందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడూరి ప్రకాశ్ తెలిపారు. ఆయనతో పాటు రాష్ట్ర సంఘ అధ్యక్షలు జాన్‌సన్, ఎస్‌పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి కరెంట్‌రావు, అధ్యక్షులు భాస్కర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి చందు సంఘం సభ్యులు గురువారం మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలను అందించి సన్మానించి అభినందనలు తెలిపారు. మౌలాలిలో కొడూరి ప్రకాశ్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ అందించి మరోసారి ఆదుకున్నాడని అన్నారు. కారుచీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిరంతరం కరెంటు అందించి వెలుగునింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కరెంటు లేక రైతులు, కార్మికులు ఆత్మహత్యలు చేసుకొని వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్‌తో పాటు వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్‌ను అందించి, విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులను, కార్మికులకు ఇంక్రిమెంట్ ఇచ్చి అదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డొలి శ్రీను, చుక్క గిరి, రమేష్, యూసుఫ్, రజనికాంత్, గిరిబాబు, వీరునాయక్, పర్వతాలు, ధన్సీరాం తదితరులు ఉన్నారు.

అల్వాల్‌లో సీడీపీవో పరీక్షలు రాసిన అభ్యర్థులు



డిజిటల్ బిల్డింగ్‌వద్ద పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సందడి

అల్వాల్, జనవరి 4: చిల్డ్రన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సీడీపీఓ) పోస్టుల నియమాకాలకై గురువారం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ఓల్డ్ అల్వాల్ డిజిటల్ బిల్డింగ్‌లో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు, వారి వాహనాలతో లయోలా కాలేజీ ప్రధాన రహదారి మొత్తం ట్రాఫిక్‌మయం అయ్యింది. ఆన్‌లైన్ పరీక్షలకు డిజిటల్ బిల్డింగ్ అనుకూలంగా ఉండడంతో ప్రతివారంలో రెండు మూడు పరీక్షలు నడుస్తున్నాయి. దీంతో పోటీ పరీక్షలకు డిజిటల్ బిల్డింగ్ కేంద్రంగా మారింది. అంతేకాకుండా ప్రతి ఆదివారం ఈ ప్రాంతం పరీక్షలకు హాజరయే అభ్యర్థులతో సందడిగా మారుతోంది.

దళితులపై అణిచివేత ధోరణి వీడాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మల్కాజిగిరి, జనవరి 4 (నమస్తే తెలంగాణ): దళితులపై అణిచివేత ధోరణి విడాలని ఎస్సీఆర్పీ సొసైటీ అధ్యక్షుడు పి.శ్రీనివాస్ అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముంబైలోని కోరెగావ్ లో మహర్లపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు చేసిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈకార్యక్రమంలో దళిత నాయకులు గంగాధరి కృష్ణ, ఎలిమెల జ్ఞానేశ్వర్, రమేశ్, ఈశ్వర్, శివకుమార్, జైకృష్ణ, వినోద్ తదిరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అల్వాల్, జనవరి4: మల్కాజిగిరి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలకు చెందిన కల్యాణలక్ష్మి పథకానికి అర్హత కల్గిన దరఖాస్తూదారులకు నేడు వెంకటపురం అంబేద్కర్ కమ్యూనిటీహాల్లో జరిగే కార్యక్రమంలో చెక్కులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు హాజరు కానున్నారు.

అంధులకు లిపి అందించిన లూయిస్ బ్రెయిలీ



లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దివ్యాంగులు

గౌతంనగర్, జనవరి 4: అంధులు తేలికగా చదివేందుకు లిపిని అంధించిన ఫ్రెంచ్ విద్యావేత్త లూయిస్ బ్రెయిలీ అని మల్కాజిగిరి పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు సుల్తాన్ రమేష్‌బాబు తెలిపారు. గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు చదవగలిగే, రాయగలిగే లిపిని అందించిన మహనీయుడు బ్రెయిలీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో డి.శ్రీనివాస్, సిహెచ్. పాండు, బి. మోసేస్, రేవతి, నాగరాజు, రాజారమణి, ఈశ్వర్, రామకృష్ణ, మహేశ్వర్ బాయి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి

ntnews.com nthyd.com

ఘనంగా తిరుప్పావడ సేవ



విశేష అలంకరణతో
శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి

నేరేడ్‌మెట్, జనవరి 4 : ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం ఉదయం 30 కేజీల పులిహోరతో వేంకటేశ్వరస్వామి వారి రూపంతో విశేష అలంకరణలో దర్శనం ఇచ్చారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో విశేషపూజలు ఆనవాయితిగా జరగుతున్నాయని ఆలయ అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, తులసి వేంకట రమణాచార్యులు అన్నారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ మేనేజర్ చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్ సంధ్ర సుదాకర్ తెలిపారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



నేరేడ్‌మెట్ చౌరస్తాలో
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడ్‌మెట్, జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కేశపాగ రాంచందర్ మాదిగ అన్నారు. ఈ మేరకు సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నేరేడ్‌మెట్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ జరిగితేనే మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకులు వినయ్‌మాదిగ, మంగని నరసింహ, యాదగిరి, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

గల్ఫర్ మోటార్‌తో డ్రైనేజీ కాలువల శుభ్రం



న్యూవిద్యానగర్ కాలనీలో డ్రైనేజీ
కాలువలను గల్ఫర్ మోటర్‌తో శుభ్రం చేస్తున్న సిబ్బంది

వినాయక్‌నగర్, జనవరి 4: రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు కథనానికి స్పందించిన మల్కాజిగిరి సర్కిల్ పారిశుధ్య విభాగం సిబ్బంది. డ్రైనేజీ మురికి నీరు వారం రోజులుగా కాలనీ రోడ్డుపై పారుతుందని గురువారం కథనం రావడంతో ఉదయాన్నే మల్కాజిగిరి డివిజన్ న్యూ విద్యానగర్‌కు సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారి రవీందర్, సానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు పారిశుధ్యకార్మికు వచ్చారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన అధికారి వెంటనే డ్రైనేజీ కాలువలను శుభ్రంచేసే గల్ఫర్ మోటారుతో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అవినీతి ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గౌతంనగర్ ,జనవరి4 : అవినీతి ఆరోపణలపై తనపై తప్పుడు కరపత్రాలను ప్రచురించిన వారిపై చర్యలు తీసుకొవాలని మల్కాజిగిరి పట్టణ ప్రణాళిక అధికారి(ఏసీపీ) నర్సింగ్‌రావు గురువారం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిరాధారమైన ఆరోపణలు చేసినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మల్కాజిగిరి పీపుల్ వాయిస్‌తో కరపత్రం కోరియర్‌లో వచ్చిందని ఏసీపీ నర్సింగ్‌రావు తెలిపారు.కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.





మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట అందోళన చేస్తున్న వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు...
సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావుకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఆక్రమణల పేరిట తొలగింపుపై ఆందోళన

టౌన్‌ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు

మల్కాజిగిరి, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ఆక్రమణల పేరిట ఫుట్‌పాత్ వ్యాపారుల దుకాణ సముదాయలను తొలగించడం పట్ల గురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. మల్కాజిగిరి చౌరస్తా నుంచి, గీతానగర్ వరకు రోడ్డు ఆక్రమణల పేరుతో షెడ్డులను తొలగించడంతో టీఆర్ఎస్ నాయకులు, చిరు వ్యాపారులు నిరసన వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సమక్షంలో కాకుండా లెబర్ కాంట్రాక్టరే అధికారిగా మారి తొలగింపులు చేపట్టినట్లు ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావును కలిసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. లెబర్ కాంట్రాక్టర్ ముస్తాక్ ఆహ్మద్‌పై చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. అందోళన చేస్తున్న వారిని టౌన్ ప్లానింగ్ అధికారి సముదాయించి ఈ విషయమై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాగ ఆక్రమణల పేరిట దుకాణ సముదాయల షెడ్డులను తొలగించిన ముస్తాక్ ఆహ్మద్‌పై మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకే తొలగించాం

ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంపై దుకాణ సముదాయలను తొలగించినట్లు టౌన్‌ప్లానింగ్ అధికారి నర్సింగ్‌రావు తెలిపారు. కాగ లెబర్ కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని వివరించారు. చిరువ్యాపారులకు న్యాయం చేస్తామన్నారు. కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

-టౌన్ ప్లానింగ్ అధికారి-నర్సింగ్‌రావు

సుందరంగా తీర్చిదిద్దుతున్న ఫుట్‌పాత్‌లు



కృపాకాంప్లెక్స్ వద్ద ఫుట్‌పాత్ నిర్మాణపనులు చేస్తున్న సిబ్బంది

వినాయక్‌నగర్, జనవరి 4: ఫుట్‌పాత్‌లను సుంధరంగా తీర్చిదిద్ధుతున్నారు మల్కాజిగిరి సర్కిల్ అధికారులు. గురువారం ఉదయం కృపాంప్లెక్స్ వద్ద ఫుట్‌పాత్‌ను అందమైన రాళ్ల పలకలను కార్మికులు ఏర్పాటు చేస్తున్నారు. సఫిల్‌గూడ నుంచి కృపాకాంప్లెక్స్ వరకు రూ.20లక్షలతో ఫుట్‌పాత్‌లను ఏర్పాటుచేస్తున్నారు. ఫుట్‌పాత్ నిర్మాణపనుల్లో నాణ్యతాలోపాలు జరుగకుండా పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

చర్లపల్లి పారిశ్రామికవాడలో ఉత్పత్తి వివరాల సేకరణ

మేడ్చల్ కలెక్టరేట్ : చర్లపల్లి పారిశ్రామిక వాడలో గల వివిధ పరిశ్రమల నుంచి ఉత్పత్తికి సంబంధించిన పూర్తి వివరాల సేకరణ ప్రక్రియను ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా సహాయ సంచాలకులు ఎస్ నరేందర్‌రాజు,డివిజనల్ డీవైఎస్ఓ ఎం శ్రీనివాస్‌లు ఓ ప్రకటనలో తెలిపారు.కాప్రా మండల పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవాడలో గుర్తించిన పరిశ్రమల నుంచి నెలవారీ ఉత్పత్తులు,పారిశ్రామిక రంగ వృద్ధి సూచికను అంచనా వేయడానికి ఉత్పత్తి గణాంకాలు ఉపయోగపడతాయని సీపీఓ సౌమ్య ఓ ప్రకటనలో సూచించారు.

శ్రీ షిర్డీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేసి 41 రోజులు అయిన సందర్భంగా ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, నెయ్యితో అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంతం రాంరెడ్డి, సభ్యులు కొంతం అంజిరెడ్డి, నర్సింహరెడ్డి, జి. ప్రభాకర్‌రెడ్డి, తల్లం కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి'

బోడుప్పల్ : చిన్నారుల్లో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జీవన నైపుణ్యం(లైఫ్‌స్కిల్) ఎంతగానో తోడ్పడుతుందని న్యూటన్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీలోని న్యూటన్ గ్రామర్ స్కూల్‌లో గురువారం జీవన నైపుణ్యం(లైఫ్ స్కిల్)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రూపొందించిన పలు నమూనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇగ్నిస్ మేనేజర్ డెంజిల్ జోసఫ్, ఇగ్నిస్ ట్రైనర్ మానల్ దోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజల్లో భక్తులు



అశోక్‌నగర్‌లో అయ్యప్పకు
పూజలు చేస్తున్న కార్పొరేటర్ సబితకిశోర్

వినాయక్‌నగర్, జనవరి 4: అయ్యప్పకు భక్తులు పూజలు చేస్తున్నారు. గురువారం ఉదయం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ అశోక్‌నగర్‌లోని మండపంలో అయ్యప్ప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సబితకిశోర్. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కిశోర్, బీఎన్ రమేష్, ప్రభాకర్, సత్యనారాయణ, నర్సింగరావు, పద్మవతి, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



హత్మహత్య చేసుకున్న అనూష

మేడ్చల్, నమస్తే తెలంగాణ: ఉరి వేసుకుని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌడవెల్లి గ్రామా నికి చెందిన భాగ్యలక్ష్మి, రవీందర్ దంపతుల కూతురు అనూష (17) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవ త్సరం చదువుతున్నది. కాగ గత 15 రోజులుగా కళాశాలకు వెళ్లకుం డా ఆమె ఇంటివద్దే ఉంటుంది. తల్లిదండ్రులు బుధవారం ఉద యం ఇంటి నుంచి కంపనీకి పనికి వెళ్లి రాత్రి పొద్దు పోయాక ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చిన వారు చూడగా ఇంట్లోని ఓ గదిలో ఆ యువతి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉంది. అదే రాత్రి స్థానిక మెడి సిటి దవాఖానాకు తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవఖానాకు తరలించారు. ఫీజు కట్టలేదని తమ కూతురు కళాశాలకు వెళ్లడం లేదని, దీంతో ఆమే బాదపడుకుంటూ కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉందని కుటుంబ సభ్యులు వెళ్లడించారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాయుడు తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై గృహహింస కేసు నమోదు

ఘట్‌కేసర్ : అదనపుకట్నం కొరకు వేధింపులకు పాల్పడుతున్న భర్తపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ కుమ్మరిబస్తీలో నివాసం ఉంటున్న బి. కవిత (34) భర్త వెంకట రామకృష్ణతో పెద్దల సమక్షంలో 2012లో వివాహం జరిగింది. వివాహ సమయంలో అయిదు లక్షల కట్నంతో పాటు పది తులాల బంగారం, ఇతరత్రా వస్తు సామగ్రి ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం అయిన ఒక సంవత్సరం పాటు వీరి కాపురం సజావుగా సాగినట్లు పోలీసులు తెలిపారు. సంవత్సరం తర్వాత అదనంగా వరకట్నం తేవాలని నిత్యం వేధింపులకు పాల్పడటంతో పాటు బౌతికదాడులకు పాల్పడుతున్నట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భర్త పెట్టే వేధింపులకు ఆడపడుచులు రామేశ్వరీ, రమాదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మితో పాటు రామగౌడ్, రామ్‌గోపాల్‌లు మద్దతు తెలుపుతున్నట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. అదనపు కట్నం కొరకు వేధింపులకు పాల్పడుతున్న భర్తతో పాటు భర్త తరపు బంధువులపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరింది. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యసేవలు

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య
- వనస్థలిపురం ఏరియా దవాఖానలో రూ.12.50లక్షల నిధులతో అంబులెన్స్ ప్రారంభం



వనస్థలిపురం ఏరియా దవాఖానలో నూతన అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణయ్య

వనస్థలిపురం: ప్రైవేటు, కార్పొరేట్ దవాఖానాలకు ధీటుగా ప్రభుత్వ వైద్యసేవలు అందిస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. వనస్థలిపురం ఏరియా దవాఖానలో రూ.12.50లక్షల ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా దవాఖానలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. గతంలోకంటే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గత రెండేళ్లుగా తాను ప్రత్యేక శ్రద్ధతో వసతులను సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రూ.3కోట్లతో దవాఖానను ఆధునీకరణ చేసిందన్నారు. రోగులు, బంధువులు ప్రశాంతంగా గడిపేలా వాతావరణాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 040-24240755 నెంబర్‌కు ఫోన్ చేస్తే అంబులెన్స్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఇటీవలనే జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. సూపరింటెండెంట్ నాగభూషణం సారథ్యంలో దవాఖానని మరింత అభివృద్ధి చేయడంతో పాటు, భవానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత డయాలసిస్ సేవలు కొనసాగుతున్నాయని పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు, ఉద్యోగుల విభాగానికి ప్రత్యేక భవనం నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపిస్తామన్నారు. సరైన సిబ్బంది లేకున్నా ఉత్తమంగా సేవలందిస్తున్నారని సిబ్బంది, వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, నాయకులు సంజయ్‌కుమార్, గుజ్జకృష్ణ, తోట వెంకటేశ్వర్లు, చంద్రారావు, వార్డు కమిటీ సభ్యులు నాగమణిరెడ్డి, వరలక్ష్మి, పద్మ, ఏరియా కమిటీ సభ్యులు ముడుపు సందీప్‌రెడ్డి, ఎం.సరస్వతి, నిర్మాలాదేవి, రామ్మోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం'లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు



హయత్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో మధాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

హయత్‌నగర్: మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో కార్మికులు భోజనం తయారు చేస్తున్న సమయంలో వెళ్లి సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా చూడాలని నిర్వాహకురాలికి సూచించారు. నాసిరకం ఆహారాన్ని అందించాలని చూస్తే అధికారులు దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా మధ్యాహ్న భోజన నిర్వహణకు ప్రభుత్వం అందజేస్తున్న బిల్లులు సరిపోవడం లేదని, ఇచ్చే బిల్లులు సకాలంలో రాకపోవడంతో అప్పులు చేసి వంట చేయాల్సి వస్తుందని, దీంతో తమపై అధిక భారం పడుతుందని నిర్వాహకురాలు కార్పొరేటర్‌కు వివరించింది.



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ఆవరణలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. త్వరలోనే మిగతా పనులు పూర్తి చేసి రోడ్డును అందుబాటులోకి తెస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు. -(చంపాపేట)

అన్ని కాలనీలకు మెరుగైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు



షిర్డీసాయి నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

హస్తినాపురం: డివిజన్‌లోని అన్ని కాలనీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు వేయడానికి సిద్ధంగా ఉన్నామని హస్తినాపురం కార్పొరేటర్ పద్మానాయక్ పేర్కొన్నారు. గురువారం డివిజన్‌లోని షిర్డీసాయి నగర్ కాలనీలో రూ.3.5 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాప చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు దాదాపు అన్ని కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తీర్చడం జరిగిందన్నారు. డ్రైనేజీ సమస్య రావడానికి ముఖ్య కారణం డ్రైనేజీ లైన్లలో పూడిక తీయకపోవడమేనన్నారు. ఇప్పటికైనా అన్ని కాలనీల్లో తరచుగా లైన్లను శుభ్రం చేయాలని కార్మికులకు సూచించారు.కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.దినకర్‌రావు, వార్డు కమిటీ సభ్యులు ఎస్.నగేష్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కాయితి రవీందర్‌రెడ్డి, రామచందర్, ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


లక్కీ రెస్టారెంట్ ఘటనతో మాకు ఎలాంటి సంబంధం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న చెరుకు ప్రశాంత్‌గౌడ్, రెస్టారెంట్ యజమాని రజాక్

మన్సూరాబాద్: అల్కాపురి చౌరస్తాలోని లక్కీ రెస్టారెంట్ యజమానిపై జరిగిన దాడి ఘటనలో తమ కార్యకర్తల ప్రమేయం లేదని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ భర్త చెరుకు ప్రశాంత్‌గౌడ్ తెలిపారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో గురువారం ఆయన లక్కీ రెస్టారెంట్ నిర్వాహకులలో ఒకరైన రజాక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దాడి ఘటనకు పాల్పడిన వ్యక్తులు తాము స్థానిక కార్పొరేటర్ మనుషులమంటూ చెప్పడం వలన లక్కీ రెస్టారెంట్ యజమాని పొరపాటు పడి నాగోల్ కార్పొరేటర్‌కు చెందిన కార్యకర్తలుగా భావించి తమ పేరు చెప్పాడని తెలిపారు. ఈ విషయాన్ని ఎల్బీనగర్ ఏసీపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పోలీసులు సైతం దాడికి పాల్పడిన కేసుతో నాగోల్ కార్పొరేటర్ సంబంధీకులకు ఎలాంటి సంబంధంలేదని తేల్చారని తెలిపారు. లక్కీ రెస్టారెంట్ యజమాని రజాక్ మాట్లాడుతూ తన తమ్ముడు అలీ రజా కాజ్మీపై దాడి ఘటనలో నాగోల్ కార్పొరేటర్ అనుచరులకు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. పక్క డివిజన్‌కు చెందిన బీజేపీ కార్పొరేటర్ మనుషులు హోటల్‌పై దాడికి పాల్పడి తన తమ్ముడిని గాయపరిచారని ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో డప్పు వెంకటేష్, కాయల నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి



ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజయ్యతో చర్చిస్తున్న కార్పొరేటర్ తిరుమలరెడ్డి

హయత్‌నగర్: హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి గురువారం సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల గురించి ఆయన రాజయ్యతో చర్చించారు. పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని, బీటీ రోడ్ల రీకార్పెటింగ్, పారిశుధ్య నిర్వహణకు అదనపు రిక్షాలు అందజేయాలని కోరారు.అధికారుల సహకారంతోనే డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దశలవారీగా నిధులు అందేలా చూస్తానని రాజయ్య హామీ ఇచ్చారు.

ఎల్బీనగర్‌లో టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- చంపాపేటలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- హాజరైన ముద్దగౌని , కార్పొరేటర్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జీ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, పాల్గొన్న కార్పొరేటర్లు. (ఇన్‌సెట్‌లో)కార్యక్రమానికి హాజరైన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు

చంపాపేట: రానున్న ఎన్నికల్లో ఎల్బీనగర్‌లో టీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తామని టీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రా మ్మోహన్‌గౌడ్ అన్నారు. చంపాపేట డివిజన్‌లోని గాయిత్రినగర్ చౌరస్తాలోని అనంద్ ఫంక్షన్‌హాల్‌లో ఎల్బీనగర్ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్కృత స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఎల్బీనగర్‌లో ఖచ్చితంగా గులాబీ జెండాను ఎగురవేస్తామని అన్నారు. చిన్న చిన్న పట్టింపులు పక్కకు పెట్టి పార్టీ పటిష్టతకు పాటుపడాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గత 35సంవత్సరాలుగా తీరని తాగునీటి సమస్యను ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిందని అన్నారు. రాబోయే 40సంవత్సరాల వరకు తాగు నీటి సమస్య లేకుండా దూర దృష్టితో సీఎం కేసీఆర్ ఆలోచనలు చేశారని తెలిపారు.నేడు బీఎన్‌రెడ్డినగర్‌లో జరిగే రిజర్వాయర్ ప్రారంభానికి మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని, మంత్రి పర్యటనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజక వర్గంలోని వివిధ డివిజన్‌లలోని దీర్ఘకాలిక సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పలువురు కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామ రమణారెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, భవాని ప్రవీణ్‌కుమార్, రమావత్ పద్మానాయక్, లక్ష్మీప్రసన్న, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, జీవీ సాగర్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొటగిరి శ్రీనివాస్‌రావు, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగలక్ష్మీయాదగిరి, కత్తుల రాంబాబు, టీఆర్ఎస్ నాయకులు వీరమల్ల రామ నర్సింహాగౌడ్, ప్రశాంత్, ప్రేమ్‌నాథ్‌గౌడ్, అనంద్‌గౌడ్, పార్వతి, లచ్చిరెడ్డి, విజయలక్ష్మి, శ్రావన్, విష్ణువర్ద న్, రెడ్డి మాల పెద్ద కృష్ణ, మొయినోద్దీన్, చీర శ్రీనివాస్, టవర్ శ్రీనివాస్, కృష్ణవేణి, జగదీశ్, కందికంటి శ్రీధర్‌గౌడ్, రాజిరెడ్డి, గోపాల్, నరేందర్‌శేట్టి, రామ్‌లక్ష్మణ్, హుస్సేన్, పెంటయ్య గౌడ్, బెక్కం లక్ష్మీనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఎన్‌రెడ్డినగర్‌కు మంత్రి కేటీఆర్ రాక



సర్వాంగ సుందరంగా ముస్తాబైన జలమండలి 10వ డివిజన్ ప్రాంగణం



మంత్రి కేటీఆర్ ఆవిష్కరించనున్న పైలాన్

వనస్థలిపురం: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో పర్యటించనున్నారు. అర్బన్ భగీరథ పథకంలో భాగంగా డివిజన్‌లో నిర్మించిన ట్యాంకులను మంత్రి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. రూ.325 కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో తాగునీటి పనులను నిర్వహించిన విషయం విధితమే.ఈ మేరకు ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జలమండలి అధికారులు శుక్రవారం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీఎన్‌రెడ్డినగర్ సమీపంలోని జలమండలి 10వ డివిజన్ ప్రాంగణంలో నిర్మించిన పైలాన్‌ను మంత్రి ఆవిష్కరిస్తానని ఆ తర్వాత అతిపెద్ద ట్యాంకును ప్రారంభిస్తారన్నారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి ప్రసంగించనున్నట్లు వారు తెలిపారు. కేటీఆర్ రాకను పురస్కరించుకుని జలమండలి అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేశారు. ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. సభను విజయవంతం చేసేందుకు టీఆర్‌ఎస్ శ్రేణులు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. గురువారం కార్పొరేటర్లు, నాయకులతో సమావేశం నిర్వహించారు. సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఇంటికి తాగు నీరందివ్వాలన్న మహోన్నత లక్ష్యంతో పూర్తైన ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతీ వీధికి పైప్‌లైన్‌లు వేయడంతోపాటు సుమారు లక్ష కొత్త కనెక్షన్‌లు కూడా ఇవ్వనున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో ప్రజలు హజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

చంపాపేట: నేడు శుక్రవారం ఉదయం 9గంటలకు మంత్రి కేటీఆర్ బీఎన్‌రెడ్డినగర్‌కు విచ్చేసి రిజర్వాయర్‌ను ప్రారంభించనున్నందున చంపాపేట డివిజన్ టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని చంపాపేట డివిజన్ కార్పొరేటర్ సామ రమరమణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం చంపాపేటలోని ఆయన నివాసంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు భాద్యతలు తీసుకొని భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ధ్యానాంజనేయ ఆలయంలో సంకటహర చతుర్థి వేడుకలు

చంపాపేట: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ఆవరణలో నేడు శుక్రవారం సంకటహర చతుర్థి వేడుకలు నిర్వహిస్తున్నామని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ గణపతి ఆలయ అర్చకుడు కందాల సంతోష్‌కుమర్ తెలిపారు. ఆలయంలో ఉదయం పంచామృత అభిషేకం, అలంకరణ, అర్చన, హారతితో పాటు సాముహిక గణపతి హోమం ఉంటుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



పురపాలక,ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ మార్గదర్శకాలతో చైతన్యపురి డివిజన్‌లోని అన్ని కాలనీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమాన్ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్‌లను గల్ఫర్ సహాయంతో శుభ్రం చేయించారు.హస్తినాపురం



స్థానిక సంస్థల ఉత్పత్తిదారుల కేంద్రాలు యువత క్రేజ్‌గా భావించే టీ-షర్టులు తయారు చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి పేర్కొన్నారు. వరూత్ ఫండేషన్ (స్థానిక ఉత్పత్తిదారుల కేంద్రాల సంస్థ) వ్యవస్థాపకుడు భరత్ సంగంను ఈ సందర్భంగా అభినందించారు. గురువారం వరూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఆనందనిలయం వారు తయారు చేసిన టీ షర్టులను ఆవిష్కరించారు. - (హస్తినాపురం)

హాలో.. నమస్తే

నియోజకవర్గ పరిధిలో అధికారులు స్పందించడం లేదా? మీ ప్రాంతంలో నిత్యం జరిగే సంఘటనలు సమస్యలు మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి 'నమస్తే తెలంగాణ' చొరవ చూపుతుంది. మీరు ఫోన్ కానీ వాట్సప్ కానీ చేయాల్సిన మా నెంబర్లు.

ఎల్‌బీనగర్	సత్యనారాయణ	91827 77487
మన్సూరాబాద్	గణేష్	94402 34121
హస్తినాపురం	లింగస్వామి	95422 77 111
వనస్థలిపురం	తిరుమలేశ్	94905 69085
హయత్‌నగర్	యాదయ్య	98665 53326
చంపాపేట	నాగరాజు	93919 11666



కార్మికుల ఆపరిష్కృత సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపినందుకు గానూ జలమండలి ఎండీ దానకిశోర్‌ను గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న జలమండలి గుర్తింపు కార్మిక సంఘం కామ్‌గార్ యూనియన్ నేతలు చెవ్వ సతీష్‌కుమార్, భూమయ్య, సురేశ్ బాబు, రామరాజు, ఎల్లయ్య తదితరులు

టీఆర్‌ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా తెలంగాణ జాగృతి



జాగృతి సమావేశం అనంతరం ఖాసీం, సందీప్‌లకు నియామక పత్రాలు అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి

జిల్లా జాగృతి కన్వీనర్ అర్చనా సేనాపతి

హస్తినాపురం: తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జాగృతి మహత్తరమైన శక్తిగా ఎదుగుతుందని రంగారెడ్డి జిల్లా జాగృతి కన్వీనర్ అర్చనా సేనాపతి పేర్కొన్నారు. గురువారం లింగోజిగూడ డివిజన్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ పార్టీకి వెన్ను దన్నుగా ఎల్లవేళలా తెలంగాణ జాగృతి సైన్యం నిలువబోతుందన్నారు. వ్యవస్థపకురాలు ఎంపీ కవిత దిశానిర్థేశ్యంతో అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి నుంచి కమిటీలు వేస్తున్నామన్నారు. జాగృతిలో పనిచేసే కార్యకర్తలు ప్రభుత్వం పథకాలను ప్రజల వాకిటికి చేర్చడానికి నిత్యం పరితపించాలని కార్యకర్తలకు నిర్ధేశించారు. సమావేశం అనంతరం ఆర్‌కేపురం డివిజన్ కన్వీనర్, కోకన్వీనర్‌లుగా నియమించిన ఖాసీం, సందీప్‌లకు నియామక పత్రాలు అందజేసి, బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ జాగృతి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలిగినా అవలీలగా ఎదుర్కొవచ్చునని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ షేక్ మదార్ సాహెబ్ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాజీవ్‌గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఆయన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, లోక్‌అదాలత్ సభ్యుడు నల్లబోలు సత్యనారాయణరెడ్డి, సుభాషి ణి, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు మధుసూదన్, నెల్సన్, శ్రీనివాస్, జ్యోతికారాణి, వల్లికుమారి, చందన, లక్ష్మీ కవిత, ప్రగతిభాట మహిళా సంఘం సభ్యులు అరుణ, కళావతి, పాల్గొన్నారు. -(మన్సూరాబాద్)

'సిరియా' నిర్వాహకురాలిపై కేసు నమోదు



సిరియా అనాథాశ్రమం

వనస్థలిపురం: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సిరియా అనాథాశ్రమాన్ని అధికారులు మూసివేసిన విషయం విధితమే. జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవేంద్రచారి ఫిర్యాదు మేరకు నిర్వాహకురాలు అర్చనపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారని, సరైన వసతులు కల్పించడం లేదని, పలు ఆరోపణలపై ఫిర్యాదు అందినట్లు వనస్థలిపురం ఎస్సై శివాజీరెడ్డి తెలిపారు.జువనైల్ జస్టిస్ చట్టం ప్రకారం అర్చనపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వ్యాను ఢీ.. వ్యక్తికి తీవ్రగాయాలు

మన్సూరాబాద్: వ్యాన్ ఢీ కొట్టిన ఘటనలో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎల్బీనగర్ కేశవపురికాలనీకి చెందిన నోముల కృష్ణయ్య (38) వృత్తిరీత్యా కూలీ పని చేస్తుంటాడు. మంగళవారం రాత్రి 8గంటల సమయంలో హస్తినాపురంలోని బాలాజీ వైన్స్ వద్ద కృష్ణయ్య రోడ్డు దాటుతుండగా బీఎన్‌రెడ్డినగర్ నుంచి సాగర్ రింగ్‌రోడ్డు వైపుకు వేగంగా వెళ్తున్న వ్యాన్ (టీఎస్12 ఈఏ2788) ఢీ కొట్టింది. ఈ ఘటనలో కృష్ణయ్యకు తలతో పాటు ఇతర శరీర భాగాలలో తీవ్ర గాయాలవగా చికిత్స నిమిత్తం అమ్మ దవాఖానకు తరలించారు. భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యోగాతో ఆరోగ్య'మస్తు'

- యోగా సాధనతో రుగ్మతలకు దూరం
- వాసవికాలనీలో ఆసక్తి కనబరుస్తున్న ప్రజలు

ఆర్కేపురం, జనవరి 4: నేటి యాంత్రిక జీవితంలో నిద్ర లేచిన దగ్గర నుంచి పడుకునేవరకు కాలంతో పాటు పరుగులు తీయాల్సి వస్తోంది. దీంతో ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడితో సతమతమవుతున్నారు. కూలి పనికి వెళ్లేవారి దగ్గర నుంచి కార్యాలయాలకు వెళ్లేవారి వరకు వివిధ పన్నుల్లో ఉన్నవారు జీవనోపాధి కోసం తాపత్రయం పడక తప్పడం లేదు. దీంతో చేసే పనిపై ఏకాగ్రత లేకపోవడం, మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారు. ఇటువంటి వారు యోగా సాధనతో మానసిక ప్రశాంతతతో జీవనం సాగిస్తున్నారు. వాసవీ కాలనీలోని ఆధ్మాతిక భవనంలో వందలాది మందికి శిక్షణ పొందుతున్నారు.



వాసవికాలనీలోని ఆధ్యాత్మిక కేంద్రంలో యోగాసనాలు చేస్తున్న ప్రజలు

ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా : సుభాకర్‌రావు



పలు ఆసనాలు వేయడం వల్ల శరీరంలో చెడు మలినాలు బయటకు వచ్చి ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నాను. యోగా చేయడం వల్ల రకరకాల వ్యాధుల బారినపడకుండా రక్షిస్తుంది. శరీరాన్ని దృఢంగా, ఆరోగ్యవంతంగా ఉంచుతుంది. ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తీవ్ర ఒత్తిడులకు లోనవుతున్నారు. యోగా చేయడంతో తప్పకుండా ఉపశమనం కలుగుతుంది. నిరంతరం యోగా సాధన చేయడం వల్ల ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

యోగాతో ఒత్తిడి దూరం: క్రిష్ణయ్య



నేను నాలుగేండ్లుగా యోగా సాధన చేస్తున్నాను. యోగా నిరంతరం కొనసాగించడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం మొదలు పెట్టిన తరువాత నేను ఎంతో ఆరోగ్యంగా ఉండటం గమనించాను. శరీరంలో ఎటువంటి సమస్యలు ఎదురవ్వకుండా ఆరోగ్యంగా ఉన్నాను. ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే తప్పనిసరిగా యోగా చేయాలి.

ఎలా చేయాలి... యోగాను క్రమ పద్ధతిలో చేయాలని గరువులు చెబుతున్నారు. ప్రతి రోజు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో స్నానం చేసిన తరవాత యోగా చేయడం ద్వారా మనస్సు, శరీరం ఆహ్లాద కరంగా ఉంటుందని వారు అంటున్నారు. గాలి, వెలుతురు ఉన్న ప్రాంతంలో మండం లేదా దుప్పటి వేసుకొని యోగాసనాలు వేయాలని పేర్కొంటున్నారు.

యోగాలో కొన్ని ఆసనాలు మీకోసం..

సర్వాగ ఆసనం, ముత్స్యాసనం, పశ్చిమోద్తాన ఆసనం, ధునర, చక్ర, భుజంగ, అర్ధమత్స్యేంద్రాసనం, జఠర పరివర్త ఆసనం, సూర్య నమస్కారాలు, వివిధ రకాల ప్రాణయామాలు, సూర్య భేదన, అనులోమ, విలోమ, నాడీ శోధన, వీతలి, సీత్కారాసనాలను నిత్యం సాధన చేయాలి.

శ్రీనగర్ రైతులకు న్యాయం చేస్తాం

టీఆర్ఎస్ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి



కొత్త మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీనగర్ రైతులు

మహేశ్వరం, జనవరి 4: మహేశ్వరం మండలం శ్రీనగర్‌లో స్థలం కోల్పోయిన విషయాన్ని ఎచ్ఎండీఏ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేయించేందుకు కృషి చేస్తానని టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి అన్నారు. శ్రీనగర్‌లో స్థలం కోల్పోయిన బాధిత రైతులు గురువారం కొత్త మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎచ్ఎండీఏ అధికారులు శ్రీనగర్ రైతుల స్థలాలను స్వాధీనం చేసుకున్నారని, ఈ విషయాన్ని ఎచ్ఎండీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్ట పరిహారం ఇప్పించి వారికి న్యాయం చేయిస్తామని చెప్పారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రైతులు మల్లేశ్, పోచయ్య, అంజయ్య, యాదగిరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

మండల పశువైద్యాధికారి అఖిల



పులిమామిడిలో గాలికుంటు వ్యాధి టీకాల వేసిన అనంతరం మాట్లాడుతున్న అఖిల, సర్పంచ్ దేవిపాండుగౌడ్

కందుకూరు, జనవరి4 : ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి సీహెచ్ అఖిల కోరారు. పశసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని పులిమామిడి తిమ్మాపూరు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ఆనేగౌని దేవి పాండుగౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. గ్రామాలకు వచ్చి రైతుల వద్దకే పశువైద్యాధికారులు సిబ్బంది వచ్చి టీకాలను వేస్తున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి వల్ల పశువుల నోరు, కాలు, గిట్టల్లో పుండ్లు ఏర్పడి పశువులు సరిగా మేత మేయక నడువలేకపోవడంతో పాటు నీరసించి పాల దిగుబడి తగ్గుతుందని ఆమె తెలిపారు. వ్యాధి నివారణ చర్యలు తీసుకుంటే మేలని తెలిపారు. ఈ టీకాలు వేయడం వల్ల పాడి పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుందని అన్న అపోహ చెందకుండా రైతులు 3నెలలపై బడిన దూడల నుంచి అన్ని పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆమె సూచించారు. కాగా ఆయా గ్రామాల్లో 718 ఆవులకు, 493 గేదేలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రాచులూరు పశువైద్యాధికారి శంకరయ్య, సిబ్బంది అశ్రఫ్, వసంత, చైతన్య, సామయ్య, జంగయ్య, శ్రీకాంత్, అంజయ్య లింగం, నర్సింహారెడ్డి, అప్సర్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌హిల్స్ కాలనీలో నిత్యాన్నదానం



వైష్ణవీ నిలయంలో అన్నదానం చేస్తున్న శ్రీమన్నారాయణ

ఆర్కేపురం, జనవరి 4: అన్ని దనాల్లోకెళ్లా అన్నదానమే గొప్పదన్న సూక్తిని ఎం.శ్రీమన్నారాయణ నిజం చేస్తున్నాడు. ప్రతి సంవత్సరం 41 రోజుల పాటు అయ్యప్పస్వామి మాలధారులకు నిత్యాన్నదానం చేస్తున్నాడు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్డు నం.4లోని మవైష్ణవి నిలయంలో నాలుగు సంవత్సరాల నుంచి ప్రతినిత్యం స్వాములకు అన్నదాన చేస్తున్నారు. ప్రతి రోజు 300 నుంచి 400 మందికి అన్నదానం జరుగుతోంది. తన సొంత నిధులతో అన్నప్రసాద వితరణ ప్రారంభించి వేలాది మందికి అన్నదానం చేస్తున్నారు. అయ్యప్ప సామమాలధారులకు ఆకలి తీరుస్తూ భగవంతుని కృపను పొందడమేకాక మంచి కార్యక్రమానికి సాయం అందించిన తృప్తి కలుగుతున్నదని శ్రీమన్నారాయణ అంటున్నాడు. అందుకోసమే అయ్యప్ప అనుగ్రహంతో అయ్యప్పలకు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నాం. అయ్యప్ప మాల ధరించే అందరికీ ఇంటి వద్ద వంట చేసుకోవడం కుదరదు. అన్నదానానికి ఎవరైనా వచ్చి కడుపు నిండా తినవచ్చు. ఎక్కడి స్వాములైనా, భక్తులు వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చునని శ్రీమన్నారాయణ చెప్పారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం : సామ నర్సింహాగౌడ్



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్మన్ నర్సింహాగౌడ్, నాయకులు

బడంగ్‌పేట, జనవరి4(నమస్తే తెలంగాణ): రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్ అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న సందర్భంగా బడంగ్‌పేట పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి సహసోపేతమైన నిర్ణయాలు తీసుకోలేదని ఆయన అన్నారు. రైతులకు అండగా తాను ఉన్నాని సీఎం భరోసా ఇస్తున్నారని ఆయన అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులకు నీటి సమస్య లేకుండా ఉండేందుకు మిషన్ కాకతీయ ద్వారా చెరువులను అభివృద్ధి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. చెరువులను అభివృద్ధి చేయడం అంటే రైతుకు మేలు చేసినట్లేనని ఆయన తెలిపారు. రైతుకు ఎకరాకు 8వేల రూపాయలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతన్నను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చే కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట నగర పంచాయతీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్లగూడెం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాతం పవన్‌యాదవ్, ఉపాధ్యక్షుడు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, వరికుప్పల వెంకటేశ్, టీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, భాగ్యరాజు, ఏనుగు రాంరెడ్డి, పుట్టగల సంతోశ్‌కుమార్, యాదయ్య, తుఫాన్‌రెడ్డి, వెంకటేశ్, వినోద్, సత్తిరెడ్డి ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంపీపీ అశోక్‌గౌడ్

కందుకూరు, జనవరి 4 : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కందుకూరు మండల పరిషత్ అధ్యక్షుడు ఆనేగౌని అశోక్‌గౌడ్ తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నో చట్టాలు, రిజర్వేషన్ల సౌకర్యాలను అందజేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం ఇంకా దివ్యాంగుల కోసం పథకాలను ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. భవిత కేంద్రాలకు ప్రత్యేక భవనాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. దివ్యాంగుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక చొరువ తీసుకోవాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రత్యేకంగా టీచర్‌ను నియమించాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న చేయూతతో ఎంతో మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నట్లు మండల విద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ప్రతి గురువారం మండల కేంద్రంలో ఫిజియోథెరఫి క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఆర్‌పీ వెంకటేష్ దివ్యాంగుల ఆటవస్తువుల కోసం ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, మండల విద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సీఆర్‌పీ వెంకటేశ్, కందుకూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, ఉపాధ్యాయులు భిక్షపతి, లావణ్య, ఉమాదేవి, ఐఈఆర్‌పీలు రమేశ్, బాలాజీ, దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు సుగుణమ్మ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భాస్కర్, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎంపీపీ అశోక్‌గౌడ్, జడ్పీటీసీ జంగారెడ్డి

మహేశ్వరం

వ్యక్తి అదృశ్యం



జయంత్‌రావు రాథోడ్

పహాడీషరీఫ్, జనవరి 4: పొగాకు కోసమని ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఎస్సై ముత్యంరెడ్డి వివరాల ప్రకారం మహారాష్ట్ర, నాందేడ్, సుక్రినాయక్ తండాకు చెందిన జయంత్‌రావు రాథోడ్(42)తో సహా 10 మంది వ్యక్తులు కూలిపని కోసమని బాలాపూర్ మండలం శ్రీరాంకాలనీకి గత సంవత్సరం నవంబర్ నెలలో వచ్చారు. డిసెంబర్ 6న సాయంత్రం 6 గంటల సమయంలో పొగాకు కొనడానికని జయంత్‌రావు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలలో, మహారాష్ట్రలోని బంధువుల, తెలిసిన వారి ఇంటివద్ద విచారించినా అతని ఆచూకి లభించలేదు. దీంతో అతని అన్న కుమారుడు చంద్రశేఖర్ అదే నెల 9న పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంత వరకు ఆచూకి లభించలేకపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లి పోతున్నారు. మళ్ళీ మహారాష్ట్ర నుండి చంద్రశేఖర్ గురువారం పహాడీషరీఫ్ పోలీస్టేషన్‌కు వచ్చి ఇంతవరకు ఆచూకి లభించలేదని ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు వేగవంతం చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి హిందిలో మాత్రమే మాట్లాడగలడు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి సమాచారం తెలిసిన వారు పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ 9491030426ను సంప్రదించాలన్నారు.

సెలూన్లకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని ఏఈకి వినతి



ఏఈ ప్రదీప్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయీబ్రాహ్మణులు

బడంగ్‌పేట, జనవరి4(నమస్తే తెలంగాణ): మీర్‌పేట మున్సిపల్ పరిధిలో ఉన్న నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ ఏఈ ప్రదీప్‌కు గురువారం మీర్‌పేట నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు క్రిష్ణ, బాల్‌రాజ్ వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయీ బ్రాహ్మణుల స్థితిగతులను పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ క్షౌరశాల(సెలూన్)లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని జీవో జారీచేశారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన జీవో కాపీని వారికి అందజేశారు. చాలా మంది నాయీ బ్రాహ్మణులకు విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితితులలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మీర్‌పేట మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని మంగల్‌షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు.

'రాజకీయ శిక్షణా తరగతులకు హాజరుకావాలి'



కందుకూరులో వాల్‌పోసర్‌ను విడుదల చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

కందుకూరు, జనవరి 4 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగతులను నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో నిర్వహిస్తున్నట్లు టీఎస్ ఎమ్మార్పీస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కంద పెద్ద నర్సింహ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని అంబద్కర్ విగ్రహం వద్ద చలో నాగర్జునసాగర్ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6, 7తేదీల్లో నిర్వహించే శిక్షణా తరగతులకు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. 18శాతం ప్రజలైన మాదిగ, మాదిగ ఉప కూలాల ప్రధాన వృత్తి అయిన డప్పు-చెప్పు వృత్తి దారులకు ప్రతి నెల 2వేల రూపాయల పింఛన్‌ను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు బి.నర్సింహ, కె.అంజయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి యాదయ్య, నాయకులు శేఖర్, గూడూరు జంగయ్య, మల్లేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

శరవేగంగా మిషన్ భగీరథ పనులు

- పూర్తఅయిన ప్రధాన పైప్‌లైన్ల ఏర్పాటు
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల కసరత్తు
- గడువుకు ముందే ప్రజలకు తాగునీరు

హయత్‌నగర్: ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ భగీరథ పనులు గ్రామాల్లో శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటు, ట్యాంక్‌ల నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. గడువుకు ముందే ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా కానుంది. తారామతిపేట గ్రామం సుమారు 5వేల జనాభా ఉంది. ఈ గ్రామంలో రూ.25 లక్షతో 1లక్ష 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ (ఓహెచ్‌ఎస్‌ఆర్)ను అదేవిధంగా గ్రామ పంయితి పరిధి అయిన సద్దుపల్లి గ్రామంలో రూ.9లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్‌ను మిషన్ భగీరథ కింద చేపడుతున్నారు.

శరవేగంగా నిర్మాణ పనులు..

తారామతిపేట, సద్దుపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే తారామతిపేటలో వాటర్ ట్యాంక్ స్లాబ్ లెవల్‌కు రాగా, సద్దుపల్లి గ్రామంలో పిల్లర్ల దశలో ఉంది. కాగా ట్యాంకుల్లోకి సరఫరా చేయాల్సిన ప్రధాన లింక్ వాటర్ పైప్‌లైన్ ఏర్పాటును ఇప్పటికే పూర్తి చేశారు. జూన్ చివరి వరకు పూర్తి చేయాల్సి ఉండగా గడువుకు ముందే పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ భాను ప్రకాశ్ తెలిపారు. గ్రామంలో అంతర్గత వాటర్ పైప్‌లైన్ ఏర్పాటును చేయాల్సి ఉంది.



తారామతిపేటలో స్లాబ్ దశలో ఉన్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు

సీఎం కేసీఆర్ అపర భగీరథుడు

ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తేనే రాబోయే ఎన్నికల్లో ప్రజలను వద్దకు వచ్చి ఓట్లు అడుగుతామని లేదంటే అడగమని బహిరంగంగా చెబుతున్న ఏకైక సీఎం కేసీఆర్. ఎన్నో ఏండ్లుగా మా గ్రామాన్ని మంచినీటి సమస్య పీడిస్తున్నది. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసిన ఫ్లోరైడ్ సమస్య తప్పలేదు. మిషన్ భగీరథతో మా గ్రామంలో నీటి సమస్య తీరనుండడం ఆనందంగా ఉంది. **-భూపాల్‌రెడ్డి, సద్దుపల్లి వార్డు సభ్యుడు**

గడువులోపే పనులు పూర్తి చేస్తాం: విజయలక్ష్మి, డీఈఈ(ఆర్‌డబ్ల్యూఎస్)

అవుటర్ రింగ్ రోడ్డుకు బయట అబ్దుల్లాపూర్‌మెట మండల పరిధిలో సుమారు 24 గ్రామాలు ఉన్నాయి. వీటికి మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటు, ట్యాంక్‌ల నిర్మాణాలు చేపడుతున్నాము. సుమారు రూ. 23 కోట్లతో 20 వాటర్ ట్యాంక్ (ఓహెచ్‌ఎస్‌ఆర్)లను చేపడుతున్నాము. మిషన్ భగీరథలో భాగంగా గ్రామాల్లో సుమారు 136.64 కిలోమీటర్ల వాటర్ పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నాం. 17 గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం శరవేగంగా జరుగుతుండగా మిగత గ్రామాల్లో త్వరలో పనులు ప్రారంభిస్తాం. 7 గ్రామాలకు అంతర్గత పైప్‌లైన్ ఏర్పాటుకు వాటర్ పైపులు అందుబాటులో ఉన్నాయి. వాటర్ పైప్‌లైన్ అందుటాటు ప్రకారం గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ల ఏర్పాటును పూర్తి చేసి మిగత గ్రామాల్లో దశల వారిగా పూర్తి చేస్తాము. కాగా వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను స్వయంగా క్షేత్ర స్థాయిలో తరుచు పరిశీలిస్తున్నాను. కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేపట్టకుండా, పనుల్లో జాప్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తున్నాం.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

ఇన్‌చార్జి సర్పంచ్ బద్దం స్వరూపవెంకట్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి సర్పంచ్ బద్దం స్వరూపవెంకట్‌రెడ్డి

హయత్‌నగర్, జనవరి 04 : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాద్యం అవుతుందని రాగన్నగూడ గ్రామ ఇంచార్జీ సర్పంచ్ బద్దం స్వరూపవెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమె అద్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సభకు పాలక వర్గ సభ్యుల గైర్హాజర్‌తో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఆయా కాలనీల్లోని ప్రజా సమస్యల పై సభలో వివరించేందుకు వచ్చిన స్థానికులు నిరాశకు గురైయ్యారు. పలు కాలనీల్లో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని వెంటనే సీసీలుగా మార్చాలని పలువురు సభలో కోరారు. గత సమావేశంలో చేసిన తీర్మాణాల పనులు ఇప్పటి వరకు ఎందుకు ప్రారంభించ లేదని ప్రజలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంఛార్జీ సర్పంచ్ బద్దం స్వరూప వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానన్నారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యల పై గురుంచి ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దశల వారిగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు చెరుకు రఘునాథ్ గౌడ్, చెవుల ఉమాశ్రీశైలం, వార్డు సభ్యులు యాదగిరి, రాజేష్, వెంకట్‌రెడ్డి, బాలమ్మ, కార్యదర్శి తేజ్‌సింగ్ నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

బాటసింగారం రైతు సేవా సహకారసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



సంఘం కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి4: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం 2018 నూతన సంవత్సర క్యాలండర్‌ను సంఘ కార్యాయలంలో గురువారం ఛైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి నూతన సంవత్సరంలో మరిన్ని రుణాలు తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమానికి సహకార సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని సంఘం సేవలను రైతులంతా వినియోగించుకోవాలన్నారు. సంఘం సభ్యులకు, రైతులకు పాలకవర్గం తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సాయబోని లక్ష్మీనారాయణ, డైరక్టర్లు పోచంపల్లి సుధాకర్‌రెడ్డి, కొత్తపల్లి మోహన్‌రెడ్డి, గుండె రంగయ్య, మూల అంజయ్య, వడ్డెపల్లి విజయేందర్‌రెడ్డి, నల్లంగల్ల పద్మ, మెండు అహల్య, ఎండీ ముకుంద, మేనేజర్ జక్కుల ఐలేష్, అకౌంటెంట్ మోడెపు రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం

తాటి, ఈత చెట్లు నరికిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు



తిమ్మాయిగూడ గ్రామంలో తాటి, ఈత చెట్లను నరికిన దృశ్యం

హయత్‌నగర్, జనవరి 04: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మాయిగూడ గ్రామం సర్వే నెంబర్ 57,62,63,65,69 లలో గల వ్యవసాయ భూమిలో ఉన్న భూమిని చదును చేసేందుకు సుమారు 20 తాటి, ఈత చెట్లను నరికారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ.మల్లిఖార్జున్, సిబ్బంది బాల్‌రాజ్, శ్రీకాంత్‌తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు భూ యజమానులైన సురేష్, మేకల జంగారెడ్డి, మాణిక్‌రెడ్డి లపై హయత్‌నగర్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్‌రావు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైన తమ సొంత భూమిలో తాటి, ఈత చెట్లు నరికితే వారి పై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రేపు హయత్‌నగర్ మండల సర్వసభ్య సమావేశం

హయత్‌నగర్, జనవరి 04: హయత్‌నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 10.30గంటలకు ఎంపీపీ గుండ్లపల్లి హరిత అధ్యక్షతన సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గత కార్యక్రమాల అభివృద్ధి పనుల తీరుపై సమీక్ష జరిపి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించడం జరుగతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపి బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై అవకాశం ఉందని తెలిపారు. సమావేశపు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మండల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాల్సిందిగా సూచించారు.

నత్తనడకన నాలా పనులు

- ఇక్కట్లు పడుతున్న సైబర్‌హిల్స్ వాసులు
- వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి
- వాటర్‌లైన్ ఉండడంతోనే జాప్యం
- వేసవి లోపు పూర్తి చేస్తాం

కొండాపూర్, జనవరి 4 : శేరిలింగంపల్లి సర్కిల్ – 20 పరిధిలోని కొండాపూర్ డివిజన్ గచ్చిబౌలి, న్యూ పీజేఆర్‌నగర్, సైబర్‌హిల్స్, గ్యాస్‌గోడాన్ కాలనీల్లో వర్షాకాలం వచ్చిందంటే చాలు అక్కడి ప్రజలు డ్రైనేజీ, వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. బర్లకుంట నుంచి ఖాజాగూడ చెరువులోకి చేరే నాలా కుచించుకుపోవడం దీనికి ప్రధాన కారణమవ్వగా, ఎగువ ప్రాంతాల్లో నిర్మాణాలు పెరిగిపోవడం మరో కారణం. కాగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించేందుకు గాను ప్రభుత్వం ఇప్పుడు నాలాను 6 మీటర్ల వెడల్పు, 270 మీటర్ల పొడవుతో బర్లకుంట నుంచి ఖాజాగూడ చెరువు వరకు నాలా రీమోడలింగ్ పనులకు ఆమోదం తెలిపింది. ఈ పనులకు గాను జీహెచ్ఎంసీ రూ. 3 కోట్లను మంజూరు చేయడంతో పాటు పనులను ప్రాజెక్ట్ అధికారులకు అప్పగించింది. వారు గత సంవత్సరం డిసెంబర్ నెలలో నిర్మాణ పనులను ప్రారంభించారు. కాగా నాలా రీమోడలింగ్ పనుల కోసం రోడ్డును పూర్తిగా తవ్వడంతో అటుగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కనీసం ద్విచక్రవాహనం సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పిల్లల స్కూలు బస్సులు రాకపోవడం, సొంత వాహనాల్లో సైతం తీసుకెళ్లే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఐటీ ఉద్యోగులు ఉండడం, అర్ధరాత్రుల్లో విధుల నుంచి వచ్చే మహిళ ఉద్యోగులకు క్యాబ్‌లు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనాల రాకపోకలు సాగేలా ప్రత్యామ్నయ రోడ్డును ఏర్పాటు చేయడమో లేదా అక్కడే వాహనాలా రాకపోకలు కొనసాగేలా ఏర్పాటు చేయడంతో పాటు నాలా పనులలో వేగాన్ని పెంచి సమస్యను పరిష్కరించాల్సిందిగా కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు.



ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



నాలా రీమోడలింగ్ పనుల కోసం రోడ్డును తవ్విన దృశ్యం

ఇబ్బందులు పడుతున్నాం..



నాలా రీమోడలింగ్ పనులతో రోడ్డును పూర్తిగా తవ్వేయడంతో గచ్చిబౌలి వెళ్లాలంటే 3 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ముఖ్యంగా పిల్లల స్కూల్ బస్సులు రాకపోవడంతో ఉదయం, సాయంత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వీలైతే వాహనాలు రాకపోకలు సాధ్యం అయ్యేలా రోడ్డును పునరుద్ధరించడంతో పాటు నాలా పనులలో వేగాన్ని పెంచి త్వరగా అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

-యమున, న్యూ పీజేఆర్‌నగర్

పైపులైన్ ఉండడంతో జాప్యం



బర్లకుంట నుంచి ఖాజాగూడ వరకు విస్తరించి ఉన్న నాలా రీమోడలింగ్ పనులను ఇచ్చిన సమయం కంటే ముందుగానే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నాలా పనులలో భాగంగా తవ్విన ప్రదేశాల్లో తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. వాటిని తొలగించేందుకు ఇది వరకే వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించాం. పైపులైన్ల తొలగింపు పనుల కారణంగానే నాలా పనులలో జాప్యం జరుగుతుంది. వేసవి లోపు నాలా పనులను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

-పరమేశ్, ప్రాజెక్ట్ ఏఈ

హడ్కో నిధులతో పైప్‌లైన్ పనులు ప్రారంభం



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నవతారెడ్డి

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్‌లో హడ్కో నిధుల ద్వారా చేపడుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డితో కలిసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురక్షహిల్స్ లోని రిజర్వాయర్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ రిజర్వాయర్ వాడుకలోకి వస్తే చందానగర్ డివిజన్ పరిధిలోని మెజారిటీ ప్రాంతంలో తాగునీటి సమస్యలకు చెక్ పడనుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, సునీతారెడ్డి, అరుణ, దామోదర్‌రెడ్డి, ముఖర్జీ, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, పోచయ్య, ఆశా, సులోచన, మల్లేష్‌యాదవ్, ప్రసాద్, జగదీష్, ప్రతాప్, రమేష్, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ సైదులుకు ఘనసన్మానం



సన్మానిస్తున్న జనచైతన్య ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహ

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది మాదాపూర్ పీఎస్‌లో డీఐగా బాధ్యతలు స్వీకరించనున్న సైదులును గోపీనగర్ జనచైతన్య ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బి.నర్సింహ, సభ్యులు ప్రవీణ్, ముసలయ్య, సత్యనారాయణ, వెంకటేష్, ఏసు, సుగుణరావు, దాసు, చంద్రశేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కోరేగావ్ ఘటన హేయమైన చర్య

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర బీమా కోరేగావ్‌లో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా టీ మాస్ ఫోరం శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో చందానగర్ గాంధీ విగ్రహం వద్ద గురువారం మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీ మాస్ జిల్లా నాయకుడు సి.శోభన్ మాట్లాడుతూ కోరేగావ్ ఘటన హేయమైనదని, అల్లర్లను నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను పార్టీలకతీతంగా అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ నాయకులు సాంబశివ, కొంగరి కృష్ణ, బాబు మోహన్ మల్లేష్, శంకర్, శ్రీనివాస్, నాగరాజు, సంతోష్, హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీ మాస్ ఫోరం నాయకుడు శోభన్

బాలకార్మికుల నిర్మూలనపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మురళీగౌడ్, వరలక్ష్మి

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): మియాపూర్ న్యూ కాలనీలోని వికలాంగుల సంక్షేమ భవనంలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలకార్మిక నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల పరిరక్షణ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షురాలు వరలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ బాలల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిత రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ మురళిగౌడ్ మాట్లాడుతూ బాలకార్మిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించేందుకు సంఘాలు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబలైజర్ దాస్ ఇక్కి, కమ్యూనిటీ వలంటీర్ రమణమూర్తి స్థానికులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 4: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్‌లోని మజీద్‌బండా కళాజ్యోతి సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారుల నిర్మాణం, నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ లాంటి కనీస వసతులను కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో అధికారులు రాజీపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సర్కిల్–20 డీఈ రాజ్ కుమార్, నాయకులు వీరేశంగౌడ్, లింగం గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి

ntnews.com nthyd.com



రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి టీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు మొవ్వా సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ మేకా రమేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంగాధర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న అసోసియేషన్ సభ్యులు

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ ఆర్‌బీఆర్ అపార్ట్‌మెంట్స్‌లో గురువారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్‌లోని మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కస్తూరీ, నరసమాంబ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో ఆక్రమణల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): ప్రశాంత్‌నగర్‌లోని మియాపూర్ సర్వే నెంబర్ 100లో అక్రమంగా వెలసిన నిర్మాణాలను శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్పందించింది. వీఆర్‌వో గోపాల్ నేతృత్వంలో సిబ్బంది సదరు నిర్మాణాలను పాక్షికంగా కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

పీజేఆర్ స్టేడియంలో ముగ్గుల పోటీలు

చందానగర్, జనవరి 4(నమస్తే తెలంగాణ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'నమస్తే తెలంగాణ' శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడమైనది. హోప్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 9వ తేదీ మంగళవారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను రూ.5000, 3000, 2000 విలువైన బహుమతులతో పాటు పలువురికి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సాహిక మహిళలు నంబర్ 9949701036, 8142535336 లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోగలరు.

వైకల్యాన్ని అధిగమించి..

- జాతీయ స్థాయి విజేతగా నిలిచిన గౌతమ్ సూర్య
- స్విమ్మింగ్‌లో పతకాల మోత మోగిస్తున్న కొండాపూర్ కుర్రాడు
- లోపాలను జయిస్తూ ముందుకు సాగుతున్న వైనం
- ఒలంపిక్స్ లక్ష్యంగా ముందుకు



నేషనల్ డెఫ్ ఈతల పోటీలో విజేతగా నిలిచి మెడల్‌ను అందుకుంటున్న గౌతమ్ సూర్య

కొండాపూర్, జనవరి 4 : వైకల్యం వెక్కిరించినా... కృషి, పట్టుదలతో ముందుకు సాగుతున్నాడా కుర్రాడు... పుట్టుకతోనే మాట రాదు, చెవులు వినపడవు... అయినా సరే తనకున్న వైకల్యాన్ని అధిగమించి మిగతా పిల్లల కంటే మిన్నగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంటున్నాడు. ఈతల పోటీలో రాణిస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నాడు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో నివాసం ఉంటున్న గౌతమ్ సూర్య. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో డెఫ్ విభాగ ఈతల పోటీల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నాలుగేళ్ల వయస్సు నుంచే ఈత కొట్టడం ప్రారంభించిన సూర్య నేడు అనేక పోటీల్లో పాల్గొని పతకాల పంట పండిస్తున్నాడు. ప్రభుత్వం తనకు సహకరిస్తే మున్ముందు మరిన్ని విజయాలను సాధించేందుకు సిద్ధంగా ఉన్నా అంటున్నాడు గౌతమ్ సూర్య.

జాతీయ స్థాయిలో ప్రతిభ...

పట్టుదలతో స్విమింగ్‌లో సాధన చేస్తున్న గౌతమ్ సూర్యను పతకాలు వరిస్తున్నాయి. ఇటీవలే జార్ఖండ్‌లో నిర్వహించిన 12వ నేషనల్ డెఫ్ ఈత పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన గౌతమ్ 2 గోల్డ్, 2 సిల్వర్, 1 బ్రాంజ్ మెడల్‌లను రాష్ట్రానికి అందించాడు. 2013లో ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా జాతీయ డెఫ్ ఈత పోటీలలో 1 సిల్వర్, 3 బ్రాంచ్ మెడల్స్‌ను సాధించాడు. 2017 ఏప్రిల్‌లో చెన్నైలో నిర్వహించిన నేషనల్ సౌత్ జోన్ గేమ్స్‌లో బ్రాంజ్ మెడల్‌ను సాధించి సత్తా చాటాడు. రాష్ట్ర స్థాయిలో ఎన్నో పోటీలలో పాల్గొన్న గౌతమ్ దాదాపు 100కు పైగా మెడల్స్‌ని సాధించాడు. గత 11 సంవత్సరాలుగా గౌతమ్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నాడు. కాగా మొదట సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ పూల్‌లో శిక్షణ తీసుకున్న గౌతమ్ గత మూడు సంవత్సరాల నుంచి గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్, కోచ్ ఆయూష్ యాదవ్‌ల శిక్షణలో మరింత రాటు దేలుతున్నాడు.

ఒలంపిక్స్ లక్ష్యంగా...

నాలుగేళ్ల వయస్సు నుంచి స్విమ్మింగ్‌పై ఇష్టంతో శిక్షణ తీసుకుంటున్నాను. నాకున్న వైకల్యాన్ని అధిగమిస్తూ ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి ఈత పోటీల్లో రాణిస్తున్నాను. ప్రభుత్వం అండగా నిలిస్తే ఒలంపిక్స్‌లో మెడల్ సాధించి దేశ ఖ్యాతిని పెంపొందించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. నా తల్లిదండ్రుల తోడ్పాటు కోచ్‌ల అండదండలతో విజయాలను సాధించగల్గుతున్నాను.

-గౌతమ్ సూర్య, స్విమ్మర్

ప్రభుత్వం సహకరించాలి



కారు మెకానిక్‌గా పనులు సాగిస్తూ కుటుంబ పోషణతో పాటు గౌతమ్ సూర్యకు స్విమ్మింగ్‌లో శిక్షణను ఇప్పిస్తున్నాను. ప్రభుత్వం ఆర్థికంగా సహకరించి గౌతమ్‌కు మెరుగైన శిక్షణను అందిస్తే మరిన్ని విజయాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఒలంపిక్స్‌లో భారతదేశానికి ప్రాతినిథ్యం వహించాలన్న కోరికతో ఉన్న గౌతమ్ కచ్చితంగా మెడల్ సాధిస్తాడు.

-శ్రీనివాస్ రావు, పావని సుధ
గౌతమ్ సూర్య తల్లిదండ్రులు

గచ్చిబౌలి సీఐగా గంగాధర్



శేరిలింగంపల్లి, జనవరి 4 : గచ్చిబౌలి, రాయదుర్గం పోలీస్‌స్టేషన్ల నూతన ఎస్‌హెచ్‌వోలు గురువారం బాధ్యతలు చేపట్టారు. బుధవారం సైబరాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్యా పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయం విదితమే. ఇందులో బాగంగా గచ్చిబౌలి పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. గంగాధర్ బాధ్యతలను చేపట్టారు. రాయదుర్గం ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఆయన కొద్ది నెలలుగా అదనంగా గచ్చిబౌలి ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన బదిలీపై గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరారు.

రాయదుర్గం సీఐగా రాంబాబు



రాయదుర్గం పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. రాంబాబు బాధ్యతలు తీసుకున్నారు. మాదాపూర్ సీసీఎస్‌లో విధులు నిర్వర్తించి అక్కడి నుంచి బదిలీ అయ్యారు. ప్రస్తుతం రాయదుర్గం ఇన్‌స్పెక్టర్‌గా గురువారం విధుల్లో చేరారు.

గచ్చిబౌలి అదనపు ఇన్‌స్పెక్టర్‌గా రామయ్య



గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో అదనపు ఇన్‌స్పెక్టర్‌గా గురువారం రామయ్య బాధ్యతలు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రామయ్య ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. తాను పనిచేస్తున్న పోలీస్ స్టేషన్‌లో అదనపు ఇన్‌స్పెక్టర్‌గా తాజాగా బాధ్యతలు చేపట్టారు.

వెరిజాన్ కంపెనీపై కేసు నమోదు

మాదాపూర్, జనవరి 4: ఐటీ ఉద్యోగస్తులను బలవంతంగా రాజీనామా చేయించిన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ మైండ్‌స్పేస్‌లోని వెరిజాన్ డాటా సర్వీసెస్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా బలవంతంగా రాజీనామా పత్రాలపై సంతకాలను చేయించి విధుల నుంచి కంపెనీ తొలగించింది. అందులో పనిచేస్తున్న సిబ్బంది కంపెనీపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 2017 డిసెంబర్ 12, 13 తేదీలలో దాదాపు 200 మంది ఉద్యోగులతో బలవంతంగా రాజీనామా పత్రాలపై సంతకాలు చేయించి విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శేరిలింగంపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

శేరిలింగంపల్లి, జనవరి 4: శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో స్థానిక కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి రూ.88లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్‌లోనే ఆదర్శవంత నియోజకవర్గంగా శేరిలింగంపల్లిని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు టీఆర్ఎస్ హయాంలో శేరిలింగంపల్లిలో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబా, టీఆర్ఎస్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, రాజు యాదవ్, అధికారులు ఇన్‌చార్జి డీఈ సంగప్ప, ఏఈ కనకయ్య, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, వార్డు కమిటీ సభ్యులు నరేష్, అంజమ్మ, సౌజన్య, ఇందిరా, మీనా తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

జోరుగా మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు


పూర్తి కావచ్చిన మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పైకప్పు

- గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నవైనం
- టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందుబాటులోకి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

రాజేంద్రనగర్, జనవరి 4 : క్రీడా కారులు.. విద్యార్థులు.. యువకుల కోసం నిర్మిస్తున్న కాటేదాన్‌లోని మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2008లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి తొలి నగరబాటలో ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఏడాది దాటిన పనులు ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఈ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తి చేయలేక పోయారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.9.5 కోట్ల నిధులను మంజూరు చేయడంతో నిర్మాణ పనులు నేడు చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రేటర్ మహానగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్నట్లే రాజేంద్రనగర్ సర్కిల్లో కూడా ఎంతో విశాలమైన స్థలం (5 ఎకరాలు) విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, షెటిల్ కోర్టు, వాకింగ్ ట్రాక్, వాలిబాల్ కోర్టు తదితర క్రీడలు నిర్వహించేందుకు అనుకూలంగా ఈ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి చాంద్రాయణగుట్ట, ఎల్‌బీనగర్ వెళ్లేమార్గంలోని కాటేదాన్‌లో బాబుల్‌రెడ్డినగర్ సమీపంలో నిర్మిస్తున్నారు. దీంతో ఎంతో మంది క్రీడా కారులు, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బాలురు, బాలికలకు ప్రత్యేకంగా ... కాటేదాన్‌లో నిర్మిస్తున్న కాంప్లెక్స్‌లో బాలురు, బాలికలకు వేర్వేరుగా స్పోర్ట్స్ కోర్టులు, గదులు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా వీఐపీలకు సైతం ప్రత్యేక గదులతో పాటు క్రీడలను వీక్షించేందుకు వచ్చే ప్రేక్షకులకు సైతం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఈ మినీ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే స్థానిక క్రీడా కారులే కాకుండా పరిసరా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, యువకులు వచ్చే అవకాశముంది. విశాలమైన ప్రాంగణం, వాహనాల పార్కింగ్, మంచినీటి వసతి తదితర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరలోనే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

పదేళ్లైనా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు



కాటేదాన్‌లో మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పునాదులు వేసిన గత కాంగ్రెస్ ప్ర భుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నా కాంప్లెక్స్‌ను పూర్తి చేయలేదు. గత ప్రభుత్వం చిత్తశుద్ధికి ఈ స్పోర్ట్స్ కాంప్లెక్సే నిదర్శనం. పలుమార్లు నిధులను మంజూరు చేయాలని కోరినా నయాపైస నిధులను ఇవ్వలేదు. టీఆర్ఎస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత కాంప్లెక్స్ నిర్మా ణానికి నిధులు మంజూరు చేయాలని కోరడంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.9.5 కోట్ల నిధులను మంజూరు చేశారు. దీంతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

–టి.ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్యే

త్వరలోనే అందుబాటులోకి వస్తుంది



ఎన్నో ఏళ్లుగా ఎప్పుడు పూర్తవుతుందని ఎదరు చూస్తున్న కాటేదాన్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ కాంప్లెక్స్ పదేళ్లు గడిచినా పూర్తి కా లేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో ఎట్ట కేలకు కాంపెక్స్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. క్రీడా కారులు, స్థానిక ప్రజలందరి తరపున టీఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

–తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్


చివరి దశలో ఉన్న నిర్మాణ పనులు

'ప్రభుత్వం ఊహించని అభివృద్ధి చేస్తోంది'


పద్మశాలీపురంలో జరుగుతున్న భూలక్ష్మమ్మ ఆలయ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్, జనవరి 4: గతలో ఎన్నడులేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని టీఎన్‌జీఓస్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణాకి అధికారులతో కలిసి ప్రణాళికలను రూపొందించారు. రోడ్డు నిర్మాణం చేసే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు సరైన రోడ్డులేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకోసం ఈ ఆలయానికి రాకపోకలు సాగించేందుకు రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ఆలయాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టగా మిగిలిన సమస్యలను కూడా దశలవారిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. అదే విధంగా మధుభన్ కాలనీలో భూ లక్ష్మమ్మ ఆలయం వద్ద జరిగే అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఆలయం వద్ద జరిగే అభివృద్ధి పనులు నాణ్యతగా చేయటంతో పాటు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. ఈ పనులు పూర్తైతే ఆలయాలకు కొత్త శోభ సంతరించుకొంటుందన్నారు. అదే విధంగా జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానికులు సైతం అను నిత్యం పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి.బుచ్చిరెడ్డి, టి.సుధాకర్ రెడ్డి, మైపాల్, ఎల్.వెంకట్, శివకుమార్, గోపి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, బాల్‌రాజ్, ఎ.మహేందర్, ప్రతాప్‌రెడ్డి, భూషణ్, చింతల విజయలక్ష్మి, శరణమ్మ పాల్గొన్నారు.

వేలిముద్రలు రాని పింఛన్‌దారులు
బయో మెట్రిక్ అనుసంధానం చేసుకోవాలి: ఎంపీడీఓ


తొండుపల్లి గ్రామంలో వేలిముద్రలు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీకాంత్ రెడ్డి, తదితరులు

శంషాబాద్ రూరల్, జనవరి 4 : ఆసరా పింఛన్లు వేలిముద్ర రాని వారు బయోమెట్రిక్ అనుసంధానం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని తొండుపల్లి గ్రామంలో అసరా పింఛన్ దారుల్లో కొంత మంది వృద్ధుల వేలిముద్రలు అనుసంధానం కాకపోవడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డి గ్రామంలో పర్యటించి వేలిముద్రలు అనుసంధానం కాని వృద్ధులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పింఛన్లు తీసుకునే వృద్ధులు కొంత మందికి వేలిముద్రలు సరిపోకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా పింఛన్లు ఇచ్చేవారు. అలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం కోసం వేలిముద్రలు అనుసంధానం కాని వృద్ధులు ఆధార్ సెంటర్‌కు వెళ్లి మరోసారి వారి వేలిముద్రలను అనుసంధానం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాంగురంగంగౌడ్, రామకృష్ణరెడ్డి తదితరులు ఉన్నారు.

రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్



మండల వ్యవసాయ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం.జగన్మోహన్

రాజేంద్రనగర్, జనవరి 4: రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి అందించేలా మండల వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరముందని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం.జగన్మోహన్ అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులను అగ్రానమిస్టులుగా తయారు చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడుతూ రైతులు తమ స్వానుభవంతో వ్యవసాయం చేస్తున్నారని, దానికి సంకేతికత జోడించడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులను అగ్రానమిస్టులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ అధికారులంతా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని రైతులకు మేలైన సూచనలు, సలహాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్‌రావు మాట్లాడుతూ వివిధ పంటలలో ఉత్పాదకత పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పరిసరా రాష్ట్రాల్లో సాగవుతున్న పంటల వివరాలను ఎప్పటికప్పుడూ తెలుసుకొని ఆయా రాష్ట్రాల్లో మార్కెట్ పరిస్థితులను అంచనా వేస్తుండాలని సూచించారు. దీని వల్ల రైతులకు మంచిధర ఎక్కడ లభిస్తుందన్న అంశాలు తెలుస్తాయన్నారు. అలాగే భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా వ్యవసాయం చేయడంపై రైతులకు తగిన సూచనలు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల మధ్య అనుసంధానం ఏర్పడుతుందని అన్నారు. ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో 38 అంశాలపై 34 మంది శాస్త్రవేత్తలు ఉపాన్యాసాలు చేయనున్నారు. 75 శాతం ప్రాక్టికల్ శిక్షణ, 25 శాతం ఉపన్యాసాలు చేయనున్నారు. 75 శాతం ప్రాక్టికల్ శిక్షణ, 25 శాతం గది బోధన ఉండేట్లు ఈ శిక్షణ కార్యక్రమాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ సంచాలకులు డాక్టర్ డి.రాజిరెడ్డి, ఈఈ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్

ntnews.com nthyd.com

విచ్చలవిడిగా కలుషిత తాగు నీళ్ల దందా

- ఫిల్టర్ వాటర్ బాటిళ్లు, ప్యాకెట్ల అమ్మకాలు
- అనుమతులు లేకుండానే కొనసాగుతున్న వ్యాపారాలు
- అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



మణికొండలో నీళ్లను తరలిస్తున్న దృశ్యం

మణికొండ, జనవరి4(నమస్తే తెలంగాణ): మార్కెట్‌లో విచ్చలవిడిగా లభించే వాటర్ బాటిళ్లు, ప్యాకెట్ల నీళ్లు కలుషితంగా ఉంటున్నాయి. మామూలుగా లభించే తాగునీటి కన్నా వాటర్ బాటిళ్ల నీళ్లు తాగడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. వాటర్ బాటిళ్లను కొనుగోళు చేసిన పలువురు కిరాణా, సూపర్‌మార్కెట్ వ్యాపారులు డ్రమ్ముల్లో నీరు నిల్వ చేసి రోజులతరబడి ఉంచుతున్నారు. అంతేగా వాటిని కడిగిందే లేదు సంవత్సరాల తరబడి మినిరల్ వాటర్ బాటిళ్లను డ్రమ్ములలో పోసి నిల్వచేయడం అందులో చెత్తచెదారం జమవుతున్నది. దీంతో వినియోగదారులకు జాలితో వడ పోసి ఇస్తున్నారు. ఆనీరు ఎన్నిరోజులదో కూడా అంతు పట్టకుండా ఉంది. ఈ దందా మణికొండ, నార్సింగి. రాజేంద్రనగర్, హైదర్షాకోట్ పరిధిలో కిరాణాషాపులల్లో విచ్చలవిడిగా కొనసాగుతుంది. అయినా పట్టించుకునే నాథుడు లేడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు నల్లానీటినే డ్రమ్ములల్లో పోసి ఒక్కోబాటిల్ రూ.20నుంచి 25 రూపాలకు అమ్ముతున్నట్లు ప్రజలు తెలిపారు. అంతేగాకుండా వాటర్ ప్యాకెట్లు సైతం విషపూరితంగా మారుతున్నాయి. ఒకటి, రెండు వాటర్ ప్యాకెట్ కంపెనీలకు మినహా మిగతా కంపెనీల వారు వాటర్ ప్యాకెట్లపై తయారీ తేదీలను ముద్రించకుండా మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ఇలా ప్యాకింగ్ తేదీ లేకపోవడంతో వాటర్‌ప్యాకెట్,బాటిళ్లు ఎప్పుడు తయారు అయిందో తయారు చేసిన కంపెనీ దారుడికే తెలియని పరిస్థితి నెలకొంది. రాజేంద్రనగర్ మండంలో ఇలాం టి నీళ్ల తయారి కేంద్రాలు అడుగడుగునా ఏర్పాటైయ్యాయి. దీంతో వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల కారణంగా ప్రజల ఆరోగ్యాలు రోజుకో తీరుగా మారుతున్నాయి.

అనుమతులు లేకుండానే వ్యాపారం..

మినరల్ వాటర్ బాటిళ్లు, ప్యాకెట్లు ఎలాంటి నిబంధనలకు నోచుకోవడం లేదు.ఇలాంటి నీళ్లు తాగితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గ్రామాల్లో ఉండే చిన్నా చితక కిరాణా దుకాణాల్లో నెలల తరబడి వాటర్ బాటిళ్లు, ప్యాకెట్స్ నిల్వ ఉంటాయి. వాటితో మరింత ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. అది కాకుండా హోటల్‌లో లభించే వాటర్ ప్యాకెట్లు వారు పెట్టిన ఫ్రిజ్‌లో ఇతర రకాల వస్తువులను పెట్టడంతో ఫంగస్ వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయంటున్నారు. వీటిపై ఐఎస్ఐ ముద్ర లేకపోవడం గమనార్హం. అధికారులు పట్టించుకోకుండా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పర్యవేక్షణ లోపం.. విచ్చలవిడిగా నీటివ్యాపారాలు జరుగుతున్నా అవి నిబంధనలకు లోబడి ఉన్నాయా? లేక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా? అనే విషయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మేల్కొని వాటర్‌ఫిల్టర్ల నిర్వాహణ తీరుపై చొరవచూపి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

విధిలేక కొనుగోలు చేస్తున్నాం

మినరల్ వాటర్ క్యాన్‌లను మాత్రమే అమ్మాలి. కాని కిరాణా, సూపర్‌మార్కెట్లలో డ్రమ్ముల్లో పోసి సొమ్ము చేసుకుంటున్నారు.రాజేంద్రనగర్ పరిధిలో ఈ దందా అధికంగా జరుగుతున్నది. అయినా పట్టించుకున్న నాథుడు లేడు. వాటర్ క్యాన్‌ల్లలోని నీటిని క్యాన్‌ల్లలోనే ఉంచి అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలి. కిరాణా దుఖానాదారులు ప్రజల ఆరోగ్యాలతో చలగాట మా డు తున్నారు. నీటి నిల్వ డ్రమ్ముల్లో చెత్త ఉంటోంది. అయినా విధిలేక కొనుగోలు చేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–సంగప్ప , స్థానికుడు

నీటి సరాఫరను పెంచేందుకు చర్యలు తీసుకోండి

- జలమండలి ఎండీని కోరిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


జలమండలి ఎండీ దానకిషోర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎంపీపీ మల్లేష్ స్థానిక నాయకులు

మణికొండ, జనవరి4(నమస్తే తెలంగాణ): మణికొండ గ్రామానికి నీటి సరాఫరాను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం జలమండలి ఎండీ దానకిషోర్‌తో రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్ సమావేశమైయ్యారు. మణికొండ గ్రామపంచాయతీ పరిధిలోని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సరాఫరా జరకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారంటూ ఇటీవల స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి గురువారం ఎండీ దానకిషోర్‌తో సమావేశమై నీటి సమస్యపై చర్చించారు. ఖానాపూర్ రిజర్వ్యయర్ నుంచి వచ్చే జలాలు మణికొండగ్రామ పరిధిలోని కాలనీలకు సరిపోవడం లేదన్నారు.ప్రత్యామ్నాయంగా షేక్‌పేట రిజర్వ్యయర్ నుంచి గ్రామంలో నీటిని సరాఫరా ఏర్పాట్లపై చొరవచూపాలని కోరారు. మణికొండ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 40 కాలనీ వరకు ఉన్నాయని ఇక్కడ క్రమేణా జనాభా పెరుగుతుండటంతో నీటి వినియోగం అధికమైయిందని ఎండీ దానకిషోర్‌కు ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా బల్క్ నీటి కనెక్షన్ల విషయమై గతంలో పంచవటికాలనీవాసులు స్వేయర్‌మీటరుకు రూ. 164 చెల్లించేందుకు సుముఖత వ్యక్తంచేస్తూ దరఖాస్తు చేసుకున్నారని వీరికి నీటికనెక్షన్లను ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎంపీటీసీ సభ్యుడు కె.రామకృష్ణారెడ్డి తెలిపారు. 50శాతం డబ్బులు చెల్లిస్తే కనెక్షన్లు ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తామని ఎండీ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి.మల్లేష్,సర్పంచ్ కె.నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాఘవరెడ్డి,కాలనీల ప్రతినిధులు సీతారాం, భీంరెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు పట్టాలు ఇప్పించాలని వినతి

మణికొండ,జనవరి4(నమస్తే తెలంగాణ): ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటు జీవిస్తున్న భూములకు పట్టాలను ఇప్పించాలంటూ గురువారం రెవెన్యూ అధికారులకు ఖానాపూర్ గ్రామ దళితులు వినతిపత్రం అందజేశారు. గండిపేట మండలం ఖానాపూర్ గ్రామ సర్వేనెంబరు 65లోని గత శతాబ్దకాలంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 40 కుటుంబాల దళితుల భూములకు ప్రభుత్వం పట్టాలను ఇవ్వాలంటూ సంఘం అధ్యక్షుడు పెద్దపులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింహగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. దళితుల సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవిస్తానని ఆ సందర్భంగా ఆర్‌ఐ తెలిపారు.


వినతిపత్రం అందజేస్తున్న ఖానాపూర్ గ్రామ దళితులు

ఎమ్మార్పీఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్, జనవరి 4: ఈనెల 6,7వ తేదీల్లో తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి ఎన్.నర్సింహ, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎ.రవికుమార్‌లు తెలిపారు. గురువారం రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే శిక్షణ తరగతులకు బారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, జాన్సీ, ఉమారెడ్డి, వీర్లపల్లి నవీన్, గోపాల్, రఘుముదిరాజ్, నర్సింగ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కోరిన ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్

మణికొండ, నమస్తే తెలంగాణ : గండిపేట మండలానికి జూనియర్ కళాశాలను మంజూరుచేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరికి మండల పరిషత్ అధ్యక్షుడు తలారి మల్లేష్ ముదిరాజ్ వినతిపత్రం అందజేశారు. నార్సింగిలోని అక్షయపాత్ర పౌండేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనంతో పాటు చిరుధాన్యాలతో పౌష్టికాహారం అందించే కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరైన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిని ఎంపీపీ మల్లేష్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పధ్నాలుగు గ్రామాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు పదవతరగతి తరువాత పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రధానంగా విద్యార్థినీలు చదువు మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితులు గ్రామాలల్లో ఏర్పడుతున్నాయంటూ తెలిపారు. గతేడాది క్రితమే మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేశారని తెలిసిందని అయితే నేటికి రూపకల్పనదాల్చకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారంటూ ఎంపీపీ మల్లేష్ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. గండిపేట మండలానికి జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం తక్షణమే చొరవచూపాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఇందుకు స్పందించిన డిప్యూటీ సీఎం కడియం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలకు జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నామన్నారు. గండిపేట మండలానికి కూడా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారని ఎంపీపీ మల్లేష్ వెల్లడించారు.

రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ వి.ఉమేందర్ బదిలీ



రాజేంద్రనగర్, జనవరి 4 : రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.ఉమేందర్ సైబారాబాద్ పీడీ.సెల్‌కు బదిలీ కాగా సైబారాబాద్ పీసీఆర్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సురేశ్ రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. గురువారం సైబారాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్యా పలువురు ఇన్‌స్పెక్టర్లను బదీలి చేస్తూ ఉత్తర్వులు జరీ చేశారు. రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్‌గా వి.ఉమేందర్ మూడేళ్లపాటు విధులు నిర్వహించాడు. రాజేంద్రనగర్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో తోటి సిబ్బంది సహకారంతో తనదైన ముద్ర వేసుకొన్నారు. ఆయన హ యాంలోనే రాజేంద్రనగర్ నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం కావడంతో పాటు పోలీస్‌స్టేషన్ పక్కనే హరిత హారంలో వందల చెట్లు, పూల మొక్కలను నాటి ఆహ్లాద వాతావరణానికి కృషి చేశాడు. ఇక పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేశాడు.